

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

27-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 27 పేజీలు: 10+4 వెల: 6.50



ఇడి విచారణకు కేజ్రీవాల్ మళ్లీ డుమ్మా 5లో

ప్రముఖ గజల్ గాయకుడు పంకజ్ ఉదాస్ కన్నుమూత




# 'వికసిత భారత్' కేంద్రం లక్ష్యం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** దేశంలోని అతిపెద్ద టెక్స్‌టైల్స్ 2024 ఈవెంట్‌ను ఢిల్లీలోని భారత మండపం వేదికగా ప్రధాని నరేంద్రమోడీ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 100 దేశాలనుంచి మూడు వేలమందికిపైగా ఎగ్జిబిటర్లు, కొనుగోలుదారులు, 40వేలమంది వాణిజ్యసందర్శకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ టెక్స్‌టైల్స్ రంగం భవిష్యత్తులో దేశ అభివృద్ధికి కీలకంగా మారనుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్లు పూర్తవుతుంది. అప్పటికి భారత్ అభివృద్ధిలో టెక్స్ టైల్స్ రంగం కీలకపాత్ర పోషించనుంది. ఈ లక్ష్యాన్ని చేరుకునేం దుకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిం చేందుకు సిద్ధంగా ఉంది. 2014 భారత్ టెక్స్‌టైల్స్ మార్కెట్ విలువ రూ.7 లక్షల కోట్లకంటే తక్కువగా ఉంది. ప్రస్తుతం అది రూ.12 లక్షల కోట్లకు చేరుకుంది. మరి కొన్నేళ్లలో దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలని కేంద్రం సంకల్పించింది అని మోడీపేర్కొన్నారు. వికసిత్‌భారత్‌కు పేదలు,రైతులు, యువత, మహిళలు ముఖ్యస్తంభాలని, వీరితో భారత్ టెక్స్ టైల్స్ రంగం ముడిపడి ఉందన్నారు. అందువల్ల ఈ కార్య క్రమం మనందరికి ఎంతో ముఖ్యమైందన్నారు. తాను ఎలాంటి సమాజాన్ని చూడాలనుకుంటున్నానో ప్రధాని వెల్లడించారు. ప్రభుత్వం జోక్యం తక్కువగా ఉన్న సమాజాన్ని సృష్టించడమే తన లక్ష్యమని తెలిపారు. ఇది ప్రజల శ్రేయస్సుకు ఉత్ప్రేరకంగాపనిచేస్తుందన్నారు. అందుకు పదేళ్లుగా పోరాడుతు న్నానని, రానున్న అయిదేళ్లలో ఈజోక్యాన్ని పూర్తిగా తగ్గిస్తానని హామీ ఇచ్చారు.


# సురభిని మించిన 'జగన్నా'టకం

- రాష్ట్రాన్ని రాక్షల పాలననుంచి విడిపిద్దాం
- వైఎస్సార్సీ పాలనలో నేనుకూడా బాధితుడినే
- ఎర్రన్నాయుడు ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ
- 'రా.. కదాలిరా' బహిరంగసభలో చంద్రబాబు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ నేతృత్వంలోని వైఎస్సార్సీ రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించేందుకు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సిఎం జగన్ ఆడుతున్న నాటకం సురభి నాటకాన్ని మించిపోయిందని ఆయన ఆక్షేపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన రా..కదలిరా.. సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జగన్ పైనా, వైఎస్సార్సీ పాలనపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు సంధించారు. జగన్ అరాచక పాలనకు స్వస్తి చెబుతూ వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎర్రన్నాయుడిని ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా, బిసిల నేతగా చంద్రబాబు అభివర్ణించారు. వైఎస్సార్సీ పాలనలో అందరితోపాటు తానుకూడా బాధితుడినేనని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో కింజరాపు అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావుల అరెస్టులను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. రాష్ట్ర విభజన కంటే జగన్ విధ్వంసక పాలనలో రాష్ట్రం మరింత నష్టపోయిందని విమర్శించారు.
త్వరలో రాజకీయ తుఫాన్ రాబోతోందని, జగన్ పని అయిపోయిందని, మార్పు మొదలైందని చెబుతూ 2024లో గెలుపు టిడిపి-జనసేన కూటమిదేనని ధీమా వ్యక్తంచేశారు. సంక్షేమం పేరుతో జగన్ పదిరూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచేస్తున్నాడని ఆరోపించారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 35 యేళ్లు వెనక్కి వెళ్లిపోయిందని విమర్శించారు. మళ్లీ తగుదునమ్మా అంటూ కోడి కత్తి కమలాసన్ జగన్ కొత్త నాటకానికి తెర తీశాడని ఎద్దేవా చేశారు. జగన్‌ని కలియుగ భస్మాసురుడిగా చంద్రబాబు ఈ సందర్భంగా అభివర్ణించారు. జగన్ ఆడుతున్న నాటకం ముందు సురభి నాటకం కూడా పనికి రాదని అపహాస్యం చేశారు. జగన్ పాలనలో తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు, మూడు సార్లు ఆర్టీసీ ఛార్జ్జీలు పెరిగాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో


>>2



సోమవారం శ్రీకాకుళంలో జరిగిన 'రా.. కదలి రా' సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు. సభకు హాజరైన జనం





సోమవారం కుప్పం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం వైఎస్ జగన్, హాజరైన జనం

# ప్రజలకూ బాబు వెన్నుపోటు

- వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అమలు
- కుప్పం బహిరంగసభలో సిఎం జగన్
- కృష్ణాజలాలకు పూజచేసి విడుదల చేసిన సిఎం

**కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల్ని తాను గుండెల్లో పెట్టుకుని మంచి చేస్తున్నానని, కులమతాలు, ప్రాంతాలు, పార్టీలు చూడక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కుప్పం నియోజకవర్గం రాజుపేటలో కృష్ణాజలాలకు పూజలుచేసి నీటిని విడుదల చేశారు. అలాగే పాలారు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లిలో జరిగిన బహిరంగసభలో సిఎం జగన్ ప్రజలనుద్దేశించి ప్రస ంగించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపై నిప్పులు చెరిగారు. పేదలకు మంచి చేయని చంద్రబాబు రాష్ట్రానికి సిఎంగా, శాసనభ్యుడిగా అర్హుడా?అని ప్రశ్నించారు. వంచన, మోసం, కుట్ర, వెను ్నపోటు చంద్రబాబు మార్క్ రాజకీయాలు అని విమర్శించారు. ప్రజలకు మేలు చేసి ఉంటే చంద్రబాబుకు పొత్తులు ఎందుకని ప్రశ్నిస్తే సమాధానం ఉండదన్నారు. 75 ఏళ్ల వయసులో నలుగురితో పొత్తుతో ఎన్నికల్లో దిగారని 14 ఏళ్లు సిఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు ఫలానా మంచి చేశానని చెప్పగలరా?అని ప్రశ్ ్నంచారు. దత్తపుత్రుడితో తలుపులు బిగించి


>>2


## పత్తిపాడు జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### నలుగురు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రత్తిపాడు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పాదాలమ్మ గుడి వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఒడిశా నుంచి బాపట్ల జిల్లా ఉల్లికురవ మండలం నక్కబొక్కలపాడు వెళ్తున్న రెండు లారీలలో ఒక లారీకి టైర్ పంచర్ అయ్యింది. దీంతో రెండు లారీలను డ్రైవర్లు రోడ్డు ప్రక్కన ఆపి టైర్‌ను మారుస్తుండగా విశాఖపట్నం నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న ఎపిఎస్ ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు వారిపై నుంచి దూసుకుపోవడంతో ముగ్గురు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మృతులు పేర్లు దాసరి కిషోర్, దాసరి ప్రసాద్, నాగయ్య, గుర్తించారు. అలాగే పాదాలమ్మ తల్లి గుడి వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న విడిది లోవరాజును ఢీకొట్టింది. దీంతో లోవరాజు కూడా అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మొత్తం నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలు సైతం నుజ్జు నుజ్జు అయ్యాయి. దీంతో రెక్కాడితే గాని డొక్కాడని ఆ నలుగురు జీవితాలు తెల్లవారక ముందే వారి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.





సోమవారం కొత్తూరులో జరిగిన బహిరంగ సభలో అభివాదం చేస్తున్న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల. హాజరైన జనసందోహం

# పేదలకు ప్రతినెల 5 వేలు

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇస్తామని పార్టీ అధ్యక్షుడు ఖర్గే హామీ
- సభలో జగన్, చంద్రబాబుపై నిప్పులు చెరిగిన షర్మిల
- సభకు కాంగ్రెస్‌తోపాటు వామపక్ష నేతలు హాజరు

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడి అకౌంట్‌లో నెలకు 5వేలు వేస్తామని ఈ విధంగా సంవత్సరానికి 60వేలు వేసి ఆయా పేద కుటుంబాలను ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ తరుపున ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించారు. ఈ ప్రకటనకు సభలోని జనాల నుంచి మంచి స్పందన లభించింది. వేదికపై నున్న నాయకులు చేతులు ఊపుతూ ప్రజలకు అభివాదం చేయగా ప్రజల నుంచికూడా మంచి స్పందన లభించింది. అనంతపురంలోని కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభకు భారీ ఎత్తున జనం విచ్చేశారు. కాంగ్రెస్‌తోపాటు సిపిఐ, సిపిఎం పార్టీల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. సభలో కాంగ్రెస్ జెండాలతోపాటు సిపిఐ, సిపిఎం జెండాలుకూడా రెపరెపలాడాయి. బహిరంగసభ జరిగిన ప్రాంగణంలో అనంతపురంలోని వివిధ కూడళ్లలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధినేత వైఎస్.షర్మిల ప్లెక్సీలు ఎక్కడ చూసినా కనిపించాయి. ఈ సభ


>>2


# టిడిపిలోకి పార్థసారధి

- ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైఎస్సార్సీకి బిగ్‌షాక్
- మరికొందరు కూడా టిడిపిలో చేరిక



సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరిన పెనమలూరు ఎంఎల్ఏ పార్థసారధి

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సారీకి రాజీనామా చేసిన మాజీమంత్రి కొలుసు పార్ధసారధి సోమవారం అధికారికంగా తెలుగు దేశంలో చేరారు. విజయవాడలో టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు.ఇప్పటికే టిడిపి కొలుసు పార్ధసారధికి నూజివీడు నియోజకవర్గ బాధ్యతలను అప్పగించింది.అధికారిగా ఆ నియోజకవర్గ అభ్యర్ధిగా ప్రకటించింది.ఆయన మాత్రం నేడు టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విజన్ భావితరాలకు ఎంతో అవసరమన్నారు."బీసీ,ఎస్సీ,ఎస్టీలకు వైకాంగ్రెస్ పార్టీలో ఏ మాత్రం ప్రాధాన్యత లేదు.బలహీన వర్గాలకు వైకాంగ్రెస్ పార్టీలో అన్ని అవమానాలే అన్నారు. ఎవరి పెత్తనంపైనో ఆధారపడాల్సి వస్తే, ఆత్మాభిమానం మాత్రం చంపుకోలేమన్నారు.నూజివీడులో అందరితో కలిసి వెళ్తూ తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తానన్నారు, పార్ధసారధితో


>>2



రేపో మాపో వసంత కృష్ణ ప్రసాద్! 2లో


# 'అమృత్‌భారత్'తో 553 స్టేషన్ల ఆధునీకరణ

### -ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** నవీన భారతావని కన్న కలలు సాకారంచేసేందుకు పగలనక రాత్రనక కృషి జరుగుతోందని ప్రధానిమోడీ అన్నారు. సోమవారం సుమారు రెండువేలకుపైగా రైల్వే మౌలిక వనరులప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల మొత్తం విలువ 41వేల కోట్లు రూపాయలని మోడీ పేర్కొన్నారు. మూడో విడత తమ ప్రభుత్వం జూన్‌నుంచి ప్రారంభం అవుతుందని, అందుకు తగినట్లుగానే మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులతోముందుకు వస్తామన్నారు. అమృత్ భారత్ రైల్వేస్టేషన్లతో స్థానిక సంస్కృతి, చేతివృత్తులకు కూడా ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. రైల్వేలకు ఆర్థికనష్టం అనేది సర్వసాధారణంగా గతంలోభావించారని, ఇపుడు ఈ జాతీయ రవాణా వ్యవస్థ పరివర్తనం దిశగా ముందుకుపోతున్నదని మోడీ పేర్కొన్నారు. భారతీయ యువత కలలను సాకారంచేయడమే తన ప్రధాన పరిష్కార లక్ష్యమన్నారు. గతంలో ప్రభుత్వ నిధులు లూటచేసారని, తన హయాంలో ప్రభుత్వ ప్రతిపైసా కూడా రైల్వే సేవల ఆధునీకరణ, అభివృద్ధికే వినియోగించామన్నారు. మొత్తం 27 రాష్ట్రాల్లోని 300 జిల్లాల్లో 554 రైల్వేస్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నామని, ఉత్తరప్రదేశ్‌లోని గోమ్‌తీ నగర్ రైల్వే స్టేషన్ ఇప్పటికే ప్రారంభించామన్నారు. అలాగే రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్‌బ్రిడ్జిలు భారతీయ రైల్వేల్లో 1500కుపైగా నిర్మించామని మోడీ చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం జూన్‌నుంచి మళ్లీ పాలనపగ్గాలుచేపడుతుందని, రైల్వేల్లో జరిగిన వేగవంతమైన అభివృద్ధిని మళ్లీ దేశప్రజలంతా చూస్తారని మోడీ అన్నారు. గడచిన పదేళ్లలో నవీనభారతావని నిర్మాణం జరిగిందని, వికసిత్‌భారత్‌తో యువత కలలు అన్నీ సాకారం చేసే విధంగా కృషిచేస్తానని ఇది మోడీ ఇస్తున్న హామీ అన్నారు. అమృత్‌భారత్ స్టేషన్ స్కీం కింద దేశంలోని 553 స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ఈప్రాజెక్టులవల్ల ప్రజలకు సులభ తర జీవనశైలి ఏర్పడుతుందని మోడీ స్పష్టంచేసారు.

# కడప రెడ్ల పెత్తనమేంటి?

### -మంత్రి ధర్మాన



**శ్రీకా కుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రి ధర్మాన ప్రసాద రావు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో డైరెక్ట్‌గా కాకపోయినా ఇన్ డైరెక్ట్‌గా సెటైర్లు వేస్తున్న ఆయన ఈసారి ఏకంగా కడప రెడ్ల మీద విమర్శలు, ఆరోపణలు సంధించారు. శ్రీకాకుళం జిల్లాలో భూములు కొంటామంటూ కడప రెడ్లు అంటున్నారని, ఎవడు రమ్మన్నాడని ప్రశ్నించారు. అంతేకాకుండా.. శ్రీకాకుళం జిల్లా అంటే మీ అబ్బ సొత్తా అని కూడా నిలదీశారు.. ఇక్కడ భూములు కొనడం ద్వారా జిల్లా ప్రజలపై అజమాయిషీ చేద్దామని అనుకుంటున్నారని, కడప రెడ్ల తీరు జిల్లా ప్రజలను అవమా నించేదిగా ఉందని వ్యాఖ్యానించారు. వాళ్లెవరో కూడా తనకు తెలియ


>>2




సోమవారం తిరుమలలో జరిగిన టిటిడి పాలకమండలి సమావేశం దృశ్యం

## శ్రీవారి ఆలయ నిర్మాణానికి టిటిడి సలహాలు

- రూ. 3.72 కోట్లతో 5 భాషల్లో భగవద్గీత
- జమ్ము ఆలయంలో ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఎలు పెంపు
- టిటిడి పాలక మండలి కీలక నిర్ణయాలు

# కొలంబోలో తిరుమలేశుడు

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేయడంలో భాగంగా, శ్రీలంక దేశంలోని కొలంబో సమీ పంలో దేవదేవుడి ఆలయ నిర్మాణానికి టిటిడి సూచనలు సలహాలు ఇవ్వాలని నిర్ణయించింది. అక్కడ ఆలయ నిర్మాణానికి కొలంబోలోని మయూరపతి భద్రకాళి అమ్మన్ ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు సుందరలింగం పుట్టాలం జిల్లాలో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించేందుకు సుముఖత చూపారన్నారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలు మాత్రమే తిరుమల తిరుపతి దేవ స్థానం అధికారులు ఇస్తారన్నారు. అలాగే శ్రీలంకలో త్వరలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహించేందుకు నిర్ణయించారు. బాలబాలికల్లో ధార్మిక,నైతిక విలువలు పెంపొందించడంలో భాగంగా సులభశైలిలో రూపొందించిన భగవద్గీతను తెలుగు,తమిళం, కన్నడ,హిందీ,ఆంగ్ల భాషల్లో 98లక్షలు కాపీలు ముద్రించేందుకు 3.72కోట్లు రూపాయలు మంజూరుకు ఆమోదించారు.
జమ్ములో తిరుమల తిరుపతిదేవస్థానం నిర్మించిన శ్రీవారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రస్తుతం మంజూరుచేస్తున్న ఇంటి అద్దె అలవెన్స్‌ను (హెచ్‌ఆర్‌ఎ)కొంత పెంచేందుకు ఆమోదం.తిరుమలలో ఎస్వీ నిత్యాన్నప్రసాద విభాగంలో భక్తుల రద్దీకి అనుగుణంగా సేవలందించేందుకు అవసరమైన సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకోసం అనుమతికోరుతూ ప్రభుత్వానికి ప్రతిపా


>>2



రిక్రూట్‌మెంట్‌ను త్వరగా చేపట్టాలని సోమవారం కోల్‌కతాలో ఆందోళన చేస్తున్న టీచర్లు

# సురభిని మించిన 'జగన్నా'టకం

>> ప్రచారం కోసం జగన్ 20 కోట్లు వెచ్చించి మూడు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. మంత్రి ధర్మాన ప్రసాదరావును, స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ను ఇసుక దొంగలుగా అభివర్ణించారు. మద్యం రేట్లు పెంచేసి జగన్ ప్రజల రక్తం తాగుతున్నాడని ఆరోపించారు. ఎక్కడ పడితే అక్కడ ప్యాలెస్‌లు కట్టుకుంటున్న జగన్ ఏరకంగా పేదవాడవుతాడని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశ్నించారు. పూర్వాశ్రమంలో రుషులుండే రుషి కొండలో ఐదు వందల కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడని ఆరోపించారు. రోడ్డెక్కి సైకిలెక్కడంతో పాటు గ్లాసు పట్టుకోవాలని ఆయన ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి వచ్చాక యువతకు బంగారు భవిష్యత్తు చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. జగన్ పాలనలో తెలంగాణ-ఎపిల తలసరి ఆదాయంలో 44శాతం మేరకు వ్యత్యాసం ఏర్పడిందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రాలో సుజల స్రవంతికి జగన్ ప్రభుత్వం ఖర్చు పెట్టింది కేవలం కోటి రూపాయలేనని విమర్శిస్తూ మంత్రి ధర్మానకు, స్పీకర్ తమ్మినేనికి సిగ్గుందా అని ప్రశ్నించారు. గతానికి భిన్నంగా ప్రజలు ఆమోదించిన వారికే టిక్కెట్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజుని కొండల్ని మింగేసే అనకొండ గాను, పాతపట్నం ఎమ్మెల్యే శాంతిని నియోజకవర్గానికి పట్టిన అశాంతిగాను, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను జగన్‌కు భజన దాసుగాను చంద్రబాబు అభివర్ణించారు.

## ఎపిలో కొత్తగా 34 అమృత భారత్ రైల్వే స్టేషన్లు

### రూ.843.54కోట్లుతో ఆధునీకరణ, వర్చువల్‌గా ప్రధాని మోడీ శంకుస్థాపన

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రూ.843.54కోట్లుతో కొత్తగా 34 భారత్ రైల్వే స్టేషన్లను కేంద్రం నిర్మిస్తోంది. వీటికి ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసారు.అమృత్ భారత్ స్టేషన్ల పునరాభివృద్ధి. భాగంగా ఏపీలో 34 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుంది.ఇదే సందర్భంగా తెలంగాణ 15 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది.వర్చువల్ విధానంలో వీటికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపన చేసారు.దేశ వ్యాప్తంగా ప్రధాని మోడీ దేశ వ్యాప్తంగా నేడు 500లపైగా అమృత్ భారత్ స్టేషన్లు వర్చువల్ విధానంలో ప్రధాని శంకుస్థాపన చేసారు.1500 రైల్వే ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లకు ప్రధాని శంకుస్థాపన చేసారు. తొలి దశలో అనకాపల్లి,ఏలూరు, కాకినాడతో పాటు సింగరాయకొండ, తాడేపల్లిగూడెం, తెనాలి,తుని రైల్వే స్టేషన్లను అమృత్‌భారత్ స్టేషన్లుగా తీర్చిదిద్దాలని కేంద్రం నిర్ణయించింది. అనంతపురం, అనపర్తి. ఆదోని, బాపట్ల.చీరాల,చిత్తలూరు,కంభం,ధర్మవరం,డోన్, యలమంచిలి, గిద్దలూరు,గుత్తి,గుడివాడ, గుణదల,గుంటూరు,కడప, మాచర్ల,మచిలీపట్టణం, అమృత్‌భారత్ స్టేషన్లుగా ఎంపిక చేసారు.మంగళగిరి, మంత్రాలయం,మార్కాపురం, నడికుడి,నంద్యాల, నర్సరావుపేట, పాకాల, రాజమండ్రి, రాజంపేట, రాయనపాడు,సామర్లకోట, సత్తెనపల్లి, శ్రీకాళహస్తి, తాడిపత్రి, వినుకొండ రైల్వేస్టేషన్లుగా ఎంపిక చేసారు.

# ప్రజలకూ బాబు వెన్నుపోటు

>> పా ర్టీలు మాట్లాడుతారని విమర్శించారు. అసలు కాపులను చంద్రబాబు చేసిన మేలేంటి, వంగవీటి రంగాను హత్య చేయించింది మీరే కదా అని అడిగితే మాట్లాడరని పేర్కొన్నారు. రంగరంగుల మేనిఫెస్టోతో వచ్చి చంద్రబాబు మరలా ప్రజలకు వెన్నుపోటు పొడుస్తారని అవసరమైతే కిలో బంగారం, బెంజ్‌కారు ఇస్తానని కూడా హామీలు ఇస్తారన్నారు.

**మరలా గెలిస్తే పేదల భవిష్యత్తు బాగు చేస్తా**

వచ్చే ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రి కాగానే పేదల భవిష్యత్తు బాగు చేస్తానని అందుకు అవకాశం కల్పించాలని దేవుణ్ని, ప్రజల్ని కోరుతున్నట్లు సిఎం జగన్ పేర్కొన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా నవరత్నాలు సంక్షేమ పథకాలు నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకే జమ చేశామన్నారు. ప్రతి పేద కుటుంబం బ్యాంకుకు వెళ్లి తమ వద్దే బ్యాంక్ స్టేట్‌మెంట్ అడిగితే గతంలో చంద్రబాబు వారి ఖాతాల్లో ఒక్కరూపాయి కూడా వేయలేదన్న విషయం తెలుస్తుందన్నారు. ఎవరివి మనసున్న పాలన,పేదల ప్రభుత్వం అనేది ప్రజలు ఆలోచించాలని కోరారు. పారదర్శకంగా అర్హులకు పథకాలు అందుతున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు ఫలానా మంచి చేశా అని చెప్పగలరా అని ప్రశ్నించారు. 14 ఏళ్ల సిఎంగా ఉన్నచంద్రబాబు హంద్రీ-నీవా కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు ఎందుకుపూర్తి చేయలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టు పనులను భారీ వాటా ఇచ్చే వారికి ఇచ్చి తన జేబుల్లోకి నిధులు నింపుకున్నారన్నారు. హంద్రీ-నీవా జలాల కోసం కుప్పం, పలమనేరు ప్రజలు కలలుగన్నారని వారి పట్ల చిత్తశుద్ధి చూపించి నేడు కృష్ణాజలాలు అందిస్తున్నామన్నారు. 2015లో మొదలైన హెచ్ఎన్ఎస్ఎస్ అంచనాలు 565కోట్లకు పెంచిన బాబు బినామీలకు పనులు అప్పగించారన్నారు. 2022 సెప్టెంబర్ 23న కుప్పంలో ఇచ్చిన మాటను తాను నిలబెట్టుకున్నానని ఇది చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజు అన్నారు.దేవుడి దయ, ప్రజలదీవెనలతో కుప్పం ప్రజలకు నీళ్లు అందించడం జరిగిందన్నారు. కుప్పానికే ప్రయోజనం లేని చంద్రబాబుతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఎం నారాయణ స్వామి,మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అంబటి రాంబాబు, రోజా, ఎంపీలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప, జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, డా॥ సిపాయి సుబ్రమణ్యం, తలశిల రఘురాం, ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఆర్టీసీ వైస్‌చైర్మన్ విజయానందరెడ్డి, రెస్కోచైర్మన్ సెంథిల్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్, ఎపిసి చైర్మన్ విద్యాసాగర్, కార్పోరేషన్ చైర్మన్లు వనిత శ్రీను, భవానమ్మ, డిసిసిబి చైర్మన్ రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొలంబోలో తిరుమలేశుడు

>> దనలు పంపాలని తీర్మానించారు. క్రింది స్థాయి పోస్టులను కార్పొరేషన్,ఔట్‌సోర్సింగ్ ద్వారా నియమించుకునేందుకు ఆమోదం. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్,ఎన్నికల కోడ్‌కు ముందు సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, శిద్దా వీరవెంకటసుధీర్‌కుమార్, వై.సీతారామి రెడ్డి, బాలసుబ్రమణియన్, పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం పాల్గొన్నారు. టిటిడిలో వివిధ విభాగాల్లో అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ కేటగిరీల్లో పనిచేస్తున్న కార్పొరేషన్,కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న 9వేల మందికి వేతనాలు పెంచేందుకు పాలకమండలి నిర్ణయించింది. వెంకన్నఆలయం లోపల జయవిజయుల ద్వారపాలకులు ఉన్న తలుపులు అరిగిపోవడంతో 1.69కోట్ల రూపాయలతో నూతన బంగారు తాపడం తలుపులు ఏర్పాటుకు ఆమోదించారు. భక్తులకు శ్రీవారి వివాహకానుకగా పలు నమూనాలలో మంగళసూత్రాలు,లక్ష్మీకాసులు 4గ్రాములు, 5,10 గ్రాములతో ఏడు నమూనాలలో తయారుచేయాలని తీసుకున్న నిర్ణయంతో 4కోట్ల రూపాయలతో నాలుగు ప్రముఖ బంగారు ఆభరణాలు తయారీ సంస్థలకు అనుమతివ్వాలని నిర్ణయించి ఆమోదించారు. తిరుపతి అలిపిరి వద్ద ఉన్న సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమంకోసం భక్తుల సౌకర్యార్థం శ్రీవాణి ట్రస్ట్‌నుండి 4.12కోట్ల రూపాయలు మంజూరుచేసి శాశ్వత యాగశాల నిర్మాణానికి ఆమోదించారు. ఇందుకు 1.38కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు దాత శేఖర్‌రెడ్డి ముందుకు వచ్చారు. తిరుమలలో మరిన్ని ఎక్కువ సంఖ్యలో లడ్డూల తయారీకి శ్రీవారి పోటులో అదనంగా 15మంది పోటు సూపర్‌వైజర్ల పోస్టుల ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని తీర్మానించారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు నూతన బంగారు కవచాలు తయారీ,15లక్షల రూపాయలతో రెండు తండ్లకు బంగారు మలాంవేసిన రాగిరేకులు ఏర్పాటుకు ఆమోదం. టిటిడి ఆస్థాన సిద్దాంతి తంగిరాల వెంకటకృష్ణప్రసాద్ సిద్దాంతి పదవీకాలం మరో మూడు సంవత్సరాలు పొడిగిస్తూ ఆమోదించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:26/02/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 625921
2nd Prize Rs.7000/- 24625
3rd Prize Rs.3500/-
03905 21089 22475 41687 43733
49899 55657 65608 72803 78712
4th Prize Rs.200/-
0420 1638 2360 2718 4081 5683 6751
6764 7771 9879
5th Prize Rs.100/-
1351 2023 2597 3917 4509 5137 8132
8674 8765 9788
6th Prize Rs.50/-
0161 1264 2574 3868 5945 7792 9274
0271 1565 2584 3880 6198 7814 9281
0359 1639 2690 4058 6260 7960 9282
0368 1666 2694 4211 6633 7975 9456
0421 1715 3158 4554 6701 8274 9619
0433 1723 3193 4684 6755 8462 9635
0715 1732 3205 4752 6793 8636 9902
0803 1774 3282 4910 6910 8686 9904
0818 1819 3350 4962 7042 8826 9947
0855 1878 3529 5026 7053 8827 9952
0885 1885 3653 5142 7072 8923
0963 1937 3688 5307 7265 8968
0981 2182 3714 5314 7335 9082
1068 2251 3792 5600 7339 9204
1174 2426 3813 5667 7359 9248

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 939234
2nd Prize Rs.7000/- 54714
3rd Prize Rs.3500/-
12359 14034 14631 16848 16856
26781 36401 36416 74590 89970
4th Prize Rs.200/-
0057 2257 2489 2673 2695 4852 5149
6610 6611 8653
5th Prize Rs.100/-
4369 4816 5234 5339 5770 7054 7336
7397 8298 9170
6th Prize Rs.50/-
0017 1378 2599 4189 5545 7364 8696
0050 1477 2668 4353 5552 7389 8835
0100 1536 2747 4517 6077 7400 9050
0394 1622 2908 4518 6136 7454 9205
0438 1800 3000 4542 6184 7463 9347
0590 1897 3206 4557 6283 7563 9578
0734 1942 3238 4615 6289 7737 9602
0837 2069 3350 4813 6348 7814 9621
0854 2088 3445 5103 6365 7831 9638
0942 2128 4073 5117 6375 7872 9881
1099 2145 4081 5192 6530 7978
1167 2185 4124 5290 6907 8279
1192 2373 4163 5366 7150 8306
1198 2437 4165 5475 7246 8553
1256 2548 4168 5477 7337 8661

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:26/02/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 122463
2nd Prize Rs.7000/- 31766
3rd Prize Rs.3500/-
04542 18095 39796 58451 69405
86136 87049 91395 92578 94661
4th Prize Rs.200/-
0209 3233 3560 3675 4525 4662 6955
7126 7286 9558
5th Prize Rs.100/-
0190 0523 1333 1820 5027 6547 6641
7752 8216 8809
6th Prize Rs.50/-
0130 1601 3482 5368 6143 7058 9240
0300 1932 3705 5423 6145 7080 9344
0402 2041 3753 5514 6163 7345 9416
0598 2211 3900 5573 6214 7668 9490
0735 2311 3984 5591 6303 7704 9572
0778 2352 4017 5736 6425 7755 9691
1025 2518 4090 5821 6488 7937 9770
1050 2796 4190 5859 6562 8025 9810
1166 2860 4356 5884 6565 8369 9813
1181 2862 4548 5935 6632 8465 9937
1271 2932 5091 5985 6642 8550
1330 2978 5119 5997 6685 9045
1345 3030 5124 6113 6691 9117
1358 3270 5167 6131 6747 9118
1535 3408 5318 6140 6915 9153

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 368986
2nd Prize Rs.7000/- 56331
3rd Prize Rs.3500/-
02829 04500 26108 26212 31294
37129 37847 57240 74439 90053
4th Prize Rs.200/-
0296 2372 2598 3159 4841 4939 6114
6626 7793 9936
5th Prize Rs.100/-
0173 1061 1215 2735 2982 6143 6558
8115 8535 9734
6th Prize Rs.50/-
0131 1539 2737 4803 6218 7549 9156
0160 1664 3562 4894 6329 7593 9351
0209 1901 3679 4935 6394 7662 9460
0213 1943 3772 4965 6458 7753 9488
0429 2107 3795 4978 6615 7931 9531
0431 2183 3947 5029 6624 8423 9571
0467 2280 4047 5371 6773 8440 9671
0580 2517 4070 5522 6839 8484 9769
0651 2582 4073 5625 6844 8584 9856
0708 2591 4142 5666 6918 8669 9925
0863 2616 4369 5673 6953 8752
0866 2631 4397 5756 7037 8857
1262 2639 4472 6036 7141 8967
1263 2646 4544 6149 7471 8988
1266 2656 4592 6198 7494 9075

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:26/02/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 854670
2nd Prize Rs.7000/- 15472
3rd Prize Rs.3500/-
07251 07292 12565 20709 58040
64321 65886 71065 80345 81964
4th Prize Rs.200/-
1783 2507 2861 5443 5478 6286 7898
8775 9827 9940
5th Prize Rs.100/-
1638 2450 3157 4744 5092 6681 7045
7256 8024 9188
6th Prize Rs.50/-
0080 0712 2021 4310 5564 7131 8936
0095 0715 2134 4377 5573 7400 9095
0101 0822 2219 4502 5608 7440 9155
0238 0846 2586 4616 5927 7445 9170
0262 0908 2609 4748 6196 7476 9262
0271 1030 2833 4831 6298 7480 9605
0279 1034 2931 4874 6339 7626 9755
0332 1059 2964 4947 6509 7679 9826
0419 1176 2994 5070 6755 7817 9949
0500 1213 3214 5215 6811 8220 9960
0550 1425 3438 5248 6889 8455
0571 1435 3575 5258 6895 8480
0589 1467 3661 5279 6932 8519
0645 1540 4126 5349 6972 8752
0701 1596 4232 5451 6982 8798

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 795272
2nd Prize Rs.7000/- 75092
3rd Prize Rs.3500/-
06103 26119 26990 34292 34611
53248 55659 57575 60942 68561
4th Prize Rs.200/-
2021 2755 3291 4753 6174 7355 7405
8166 8516 8930
5th Prize Rs.100/-
0289 1016 1733 3324 3485 5213 5732
5780 8302 9082
6th Prize Rs.50/-
0069 1556 2905 4668 5644 7750 8817
0114 1653 3088 4685 5737 7755 8879
0234 1761 3279 4754 5793 7841 8989
0340 1855 3310 4778 5885 7933 9014
0342 1909 3506 4822 6014 8123 9024
0562 2006 3542 4835 6236 8126 9128
0567 2137 3613 4875 6427 8224 9417
0660 2234 3769 4876 6500 8252 9494
0697 2285 3788 4937 6643 8435 9591
1008 2457 3887 4939 6752 8438 9706
1329 2490 3899 5176 6976 8605
1350 2611 4243 5348 7034 8639
1353 2619 4308 5364 7372 8674
1395 2728 4374 5442 7374 8690
1457 2803 4648 5595 7678 8693

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:26/02/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 216141
2nd Prize Rs.7000/- 06576
3rd Prize Rs.3500/-
01426 08158 20285 27209 45210
47093 63385 64906 79744 97754
4th Prize Rs.200/-
1432 1753 2357 2919 5497 7170 7526
7600 8037 8901
5th Prize Rs.100/-
0367 0737 2471 2743 5650 5845 5888
6122 7622 9567
6th Prize Rs.50/-
0178 1977 3370 4962 5806 7095 9363
0268 2310 3410 4964 5822 7522 9387
0429 2412 4004 4980 5909 7572 9392
0482 2435 4060 5016 6200 7630 9534
0527 2532 4118 5040 6252 7764 9588
0645 2856 4223 5080 6399 7902 9630
0738 2946 4353 5138 6434 8417 9670
0779 2991 4395 5184 6715 8664 9885
0936 3048 4428 5236 6742 8686 9914
1097 3124 4446 5353 6783 8739 9998
1153 3159 4486 5451 6784 8798
1172 3182 4559 5480 6799 8830
1232 3212 4635 5601 6925 8947
1664 3252 4792 5626 7031 9225
1973 3255 4840 5723 7084 9234

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 527729
2nd Prize Rs.7000/- 83201
3rd Prize Rs.3500/-
05526 15160 18626 40622 55726
66720 73407 73738 76951 80148
4th Prize Rs.200/-
1355 1683 1741 2212 8058 8585 8796
9064 9391 9968
5th Prize Rs.100/-
0864 1444 1479 2159 2163 5001 6301
7734 8947 8964
6th Prize Rs.50/-
0054 1876 2963 4498 5768 6946 8573
0080 2119 3041 4556 5948 6983 8794
0268 2173 3181 4589 6055 6990 9012
0341 2245 3242 4592 6225 7007 9158
0594 2298 3301 4628 6260 7159 9499
0707 2397 3392 4875 6268 7169 9580
0744 2424 3574 4970 6329 7355 9816
1259 2486 3641 4987 6331 7363 9827
1293 2487 3702 5232 6360 7405 9870
1326 2552 3737 5429 6461 7496 9893
1492 2564 3840 5527 6642 7521
1586 2583 3997 5528 6679 7980
1603 2743 4126 5540 6780 8272
1773 2790 4328 5559 6792 8467
1833 2961 4417 5713 6861 8513

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:26/02/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 457218
2nd Prize Rs.7000/- 72920
3rd Prize Rs.3500/-
04880 15998 30005 46871 49159
56545 69781 72841 92187 97693
4th Prize Rs.200/-
0167 0693 1867 2107 3443 3587 4948
7074 8335 9543
5th Prize Rs.100/-
1828 2058 2896 4702 5193 6688 7695
8085 8201 8970
6th Prize Rs.50/-
0021 1319 2783 4924 6322 7305 9129
0031 1578 2947 4930 6562 7362 9196
0094 1605 3026 4939 6574 7381 9338
0199 1636 3040 4981 6578 7592 9469
0270 1637 3122 5046 6647 7787 9498
0389 1783 3168 5176 6682 7967 9614
0492 1912 3334 5190 6808 7986 9801
0557 1979 3388 5320 6831 8279 9939
0678 2110 3645 5453 6861 8412 9949
0826 2220 3791 5505 6895 8432 9994
0849 2334 3971 5557 6965 8478
1002 2513 4181 5649 7014 8621
1214 2524 4239 5745 7121 8632
1288 2603 4268 5912 7176 8909
1312 2629 4874 6200 7269 9047

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 845703
2nd Prize Rs.7000/- 35613
3rd Prize Rs.3500/-
09517 29015 33581 55431 57135
73019 75044 77784 78723 84683
4th Prize Rs.200/-
1587 2417 2484 2524 3459 4607 5154
5723 6282 7788
5th Prize Rs.100/-
1271 1359 4152 4941 6247 6303 6381
6893 8104 8767
6th Prize Rs.50/-
0058 1750 3447 4506 6338 7926 8962
0079 1790 3537 4826 6350 7989 8977
0323 1797 3644 4837 6436 8008 9047
0397 1844 3723 4850 6511 8112 9109
0689 2054 3750 5270 6552 8155 9644
0806 2163 3862 5274 6799 8197 9672
0809 2175 3912 5317 7181 8219 9731
0877 2803 4022 5470 7305 8333 9782
0980 2838 4137 5484 7422 8364 9861
1188 2923 4139 5558 7513 8389 9944
1220 2973 4234 5604 7561 8408
1289 3070 4296 5661 7645 8420
1455 3095 4352 5748 7679 8744
1504 3132 4369 5929 7708 8802
1573 3230 4497 6266 7841 8937

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:26/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 241675
2nd Prize Rs.7000/- 96529
3rd Prize Rs.3500/-
17412 17603 28970 39226 39884
52355 52979 63376 74372 85489
4th Prize Rs.200/-
3125 5409 6005 6074 7328 7811 7939
8420 8900 9265
5th Prize Rs.100/-
0609 0800 1757 2969 4246 5217 6737
7738 9167 9301
6th Prize Rs.50/-
0016 1533 3225 4287 5563 6955 8531
0129 1582 3233 4347 5598 6994 8678
0166 1739 3326 4351 5657 7071 9097
0219 1762 3363 4458 5722 7186 9254
0260 1769 3375 4532 5745 7332 9340
0280 2070 3410 4689 5754 7621 9558
0311 2105 3484 4772 5891 7702 9637
0428 2120 3687 4786 6371 7857 9664
0439 2213 3723 4961 6479 8132 9807
0604 2576 3770 5011 6488 8210 9886
0617 2650 3782 5127 6580 8217
0695 2718 3848 5156 6601 8270
0895 2830 4019 5488 6606 8379
1429 2879 4029 5536 6781 8434
1432 3093 4132 5544 6929 8474

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 527671
2nd Prize Rs.7000/- 73208
3rd Prize Rs.3500/-
16326 27501 38319 49584 51449
62549 73703 84261 95104 95372
4th Prize Rs.200/-
1111 1454 4644 4660 4786 4895 4898
8731 9634 9841
5th Prize Rs.100/-
0119 0229 1608 1745 5802 6991 7781
7988 9274 9341
6th Prize Rs.50/-
0005 1717 3120 4593 5670 6730 7916
0037 1744 3129 4619 5672 6759 8483
0138 1968 3441 4629 5682 6796 8503
0277 2173 3507 4651 5685 6977 8660
0286 2191 3711 4732 5687 7125 8669
0324 2203 3734 4760 5778 7207 8911
0562 2226 4000 4764 5916 7352 8924
0617 2327 4173 4963 5963 7390 9501
0697 2362 4256 4980 6335 7448 9751
0757 2414 4333 4990 6351 7686 9879
0852 2728 4530 5062 6390 7702
1139 2736 4533 5159 6401 7721
1325 2756 4563 5196 6498 7798
1632 2889 4566 5385 6688 7820
1680 2965 4583 5667 6701 7902



నోనియా, బిన్డ్, బేల్దార్‌లను ఎస్టీల జాబితాలోకి తీసుకువాలని సోమవారం పాట్నాలో ఆందోళన చేస్తున్న మహిళలు

# పార్థసారథి

>> పాటు వైకాంగ్రెస్ పార్టీ నేతలు బొప్పన రవికుమార్,ఇటీవలే పార్టీ, పదవికి రాజీనామా చేసిన కమ్మ కార్పోరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని),శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, కొల్లు రవీంద్ర,కొనకొళ్ళ నారాయణ, వర్లకుమార్ రాజా,బోడె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం- జనసేన కూటమి ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో పార్థసారథికి చోటు దక్కింది. ఏలూరు జిల్లా నూజివీడు నుంచి ఆయన పోటీ చేయనున్నారు.

రాష్ట్ర రాజధాని ప్రాంతంలో కీలకమైన విజయవాడ, మచిలీపట్టణం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో పలువురు తెలుగుదేశం నేతలు అయోమయంలో ఉన్నారు.విజయవాడ, మచిలీపట్టణం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 10 మంది అభ్యర్థుల తొలి జాబితాను ఇటీవల ఆపార్టీ నేత చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ పశ్చిమ, అవిని గడ్డలు పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారంటున్నారు. మిగిలిన పెనమలూరు, మైలవరం స్థానాలకు సంబంధించి అభ్యర్థులు ఎవ్వరన్నదనే అంశంపై స్పష్టత లేదు.లభించిన సమాచారం ప్రకారం విజయివాడ వెస్ట్‌ను జనసేన ఆశిస్తోంది. ఇక్కడ గత ఎన్నికల్లో అభ్యర్థిగా నిలిచిన పోతిన మహేష్‌కే టిక్కెట్టు లఃభిస్తుందంటున్నారు. అయితే చంద్రబాబు ఈ స్థానంలో పవన్ కల్యాణ్‌ను నేరుగా పోటీచేయమన్నట్లు సమాచారం. లేని పక్షంలో అవనిగడ్డనుంచి పోటీ చేయాలని పవన్‌కు కొందరు సూచించినట్లు చెబుతున్నారు. జనసేన మాట అలా ఉంచితే తెలుగుదేశం మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్న ఆ సీటు టిడిపికే ఇస్తారని, తానే పోటీ చేస్తారంటున్నారు.లేని పక్షంలో ఏలాంటి త్యాగాలకైనా సిద్దమని చెబుతున్నారు. విజయవాడ పశ్చిమ, అవనిగడ్డ వైకాంగ్రెస్ కంచుకోటలు లాంటివంటున్నారు.ఇక్కడ అభ్యర్థులు ఆషామాషీ స్థాయిలో ఉంటే గెలవరనే భావన ఉంది.అవనిగడ్డలో మండలి బుద్ద ప్రసాద్‌కు సీటు లేదనే చెబుతున్నారు.ఇక పెనమలూరుపై మాజీ ఎంఎల్‌ఏ బోడే ప్రసాద్ ఆశలు పెట్టుకున్నారు. అయితే ఇక్కడ నుంచి మైలవరం శాసనసభ్యుడు కృష్ణ ప్రసాద్ పోటీ చేసే అవకాశాలున్నాయంటున్నారు. సిట్టింగ్ ఎంఎల్ఏ,బీసీ వర్గానికి చెందిన కొలుసు పార్ధసారధి,టీడీపీలో చేరి నూజి వీడు నుంచి పోటీ చేస్తున్నారు.ఇక్కడ నుంచి పోటీ చేస్తే జనసేనతో పొత్తున్నందున రెండు అగ్రవర్ణ సామాజిక కోట్లు టిడిపికే పడతాయనే ఆశతో ఆ పార్టీ ఉంది.1

# రెడ్ల పెత్తనమేంటి?

>> దని అంటూనే ఇలాంటి చర్యలను తాను ఉపేక్షించబోనని చెబుతూ పార్టీ అని కూడా చూడనని హెచ్చరించారు. కాగా ధర్మాన చేసిన వ్యాఖ్యలు స్థానికంగానే కాకుండా ఉత్తరాంధ్రా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

ఎవరిని ఉద్దేశించి ఆయన ఈ విధమైన కామెంట్స్ చేసి ఉంటారనేది చర్చనీయాంశమైంది.

# రేపో మాపో వసంత కృష్ణ ప్రసాద్ టిడిపిలోకి!

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మరో రెండు రోజుల్లో టిడిపిలో చేరబోతున్నారు.తాను రాజకీయ కుటుంబం నుంచి వచ్చానన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమేనన్నారు. తరువాత ప్రత్యర్ధి పార్టీ విధానాలను విమర్శించాలని,వ్యక్తిగతం కాదని,అందరితో మంచి సంబంధాలుండాలని నమ్ముతానన్నారు. వైఎస్సార్సీలో ఆ వాతావరణం లేదన్నారు.సంక్షేమ పథకాలు అందరికి బర్త్‌డే కేక్‌లు మాదిరిగా ప్రభుత్వం అందిస్తోందన్నారు.అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లుకు మాత్రం బిల్లులు ఇవ్వడం లేదన్నారు. సిఎం జగన్ విధానాలపై మరిన్ని విమర్శలు ఆయన చేసారు.తాను చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో రెండు రోజుల్లోపు చేరుతానన్నారు. వైకాంగ్రెస్ పార్టీలో ఉండలేకే టిడిపిలో చేరుతున్నానని తెలిపారు. విపక్షనేతలను తిట్టేవారికి వైకాంగ్రెస్ పార్టీలో టిక్కెట్లు ఇస్తారని దుయ్యబట్టారు. టిడిపిలో చేరిన తరువాత చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావుతో తనకు వ్యక్తిగత విబేధాలు లేవన్నారు.

# జనసేనలో చేరిన కొత్తపల్లి సుబ్బారాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు సోమవారం జనసేన పార్టీలో చేరారు.హైదారాబాద్‌లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను నేరుగా కలుసుకున్నారు.ఆయనకు జెఎస్పీ కండువా కప్పి పార్టీలోకి పవన్ ఆహ్వానించారు.పవన్‌కు సుబ్బారాయుడు పుష్పగుచ్ఛం అందజేసారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కృషి చేయాలని కోరారు.కొత్తపల్లి చేరికతో పశ్చిమగోదావరి జిల్లాలో జనసేపకు కొత్త ఉత్సాహం వస్తుందని ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని పవన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీతో గతంలో అత్యంత సన్నిహిత సంబంధాలు కొత్తపల్లి సుబ్బారాయుడు నేరపారు. ఉమ్మడి ఎపికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన విద్యుత్తు శాఖా మంత్రిగా పనిచేసారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో కీలకంగా వ్యవహరించారు. పార్టీ కాంగ్రెస్‌లో వీలనం కావడంతో ఆ పార్టీలో కొనసాగారు. ఉపఎన్నికల్లో ఎమ్మెల్యే అయ్యారు.



శనివారం హైదరాబాద్‌లో పవన్ సమక్షంలో జనసేనలో చేరిన కొత్తపల్లి సుబ్బారాయుడు

2014 నాటికి తిరిగి టిడిపిలో చేరారు.కాపు కార్పోరేషన్ చైర్మన్ చేసారు.అనంతర పరిణామాలో తిరిగి వైకాంగ్రెస్‌లో చేరారు.జిల్లా పునర్విభజన సమయంలో ఆయన పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభియోగంపై వైకాంగ్రెస్‌ను సస్పెండ్ అయ్యారు. ఇప్పుడు జనసేనలో చేరారు.

# పేదలకు ప్రతినెల 5 వేలు

>> ద్వారా కాంగ్రెస్ క్యాడర్‌లో ఉత్సాహం కనిపించింది. సభలో మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి ప్రత్యేకంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రసంగానికి తెలుగులో అనువాదం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అనంతపురం నుంచి ఎన్నికల సంగ్రామం పూరించేందుకు సోమవారం వామపక్ష పార్టీలతో కలిసి కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ జన సమీకరణ చేశారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రతి పేదవానికి నెలకు రూ.5వేలు అకౌంట్‌లో వేస్తామని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్ష అభ్యర్థులను గెలిపించి ప్రధాని మోడీకి బుద్ధి చెప్పాలని ఎఐసిసి అధినేత మల్లిఖార్జున ఖర్గే, పిసిసి అద్యక్షురాలు షర్మిల ప్రకటించడం విశేషం. సభలో ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.5వేలు ఇస్తామని ప్రకటించడంతో ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కలిసి వైఎస్.షర్మిల కూడా చప్పట్లతో ఆనందాన్ని పంచుకున్నారు. సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్.షర్మిల కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి రామచంద్రరావు, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌తోపాటు కాంగ్రెస్ నేతలు ఎన్.రఘువీరారెడ్డి, పల్లం రాజు, జెడి శీలం, కనుమూరి బాపిరాజు, డా.శైలజానాథ్, రుద్రం రాజు, జంగా గౌతమ్ తదితర నేతలు, కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వరాలు ప్రకటించడం విశేషం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, తదితర ముఖ్య నేతలు కూడా ఈ సభకు హాజరయ్యారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, పెనుకొండ కాంగ్రెస్ నేత కెటి.శ్రీధర్, అనంతపురం జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు. అనంతపురం కాంగ్రెస్ సభలో కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి ఎన్నికల్లో ముందుకు పోతున్నట్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపైన, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి పైన ప్రతిపక్ష పార్టీలైన చంద్రబాబుపై సభలో కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే తన ప్రసంగంలో.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వైఎస్ షర్మిల తన ప్రసంగంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న సిఎం జగన్ ప్రభుత్వ తీరును గత ఐదేళ్లలో జగన్ అనుసరించిన విధానాలను తప్పు పడుతూనే మరోవైపు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తీరును కూడా బిజెపితో దోస్తి కొనసాగించడంపై నిప్పులు కురిపించారు. ఓ వైపు జగన్‌ను, మరోవైపు చంద్రబాబునాయుడును సభలో వైఎస్.షర్మిల ఏకి పారేశారు. వైఎస్ షర్మిల ప్రసంగాన్ని సభకు వచ్చిన వారు ఆసక్తిగా ఆలకించారు. శర్మిల ప్రసంగం విమర్శనాత్మకంగా టిడిపి తీరును, అటు వైసీపీ తీరును దుయ్యబడుతూ పలు అంశాలపై మాట్లాడినప్పుడు ప్రజలు ఆసక్తిగా విన్నారు. అయితే ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన మాత్రం కనించలేదని చెప్పవచ్చు.

## వారం - వర్జ్యం

తేది :27-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
తదియ తె.1.54, హస్త పూర్తి
వ.మ.1.58-3.46, దు.ఉ.8.58-9.45
21) రా.11.03-11.50, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.15
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఋణం ఇవ్వడం, తీసుకోవడం రెండూ కలిసి రావు. కొనుగోలు అమ్మకాలు సాగిస్తారు.

**వృషభం:** కష్టసాధ్యమైన పనులను కూడా సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు.

**మిథునం:** చర్చలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలకు అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం:** వాయిదా పడుతూ వస్తున్న కార్యక్రమాలు సానుకూలపడే సూచనలున్నాయి

**సింహం:** ఉన్నత స్థాయి వర్గం వారు కూడా మీ సలహాలను, సూచనలను పాటిస్తారు.

**కన్య:** నిజాయితీగా వ్యవహరిస్తారు. గృహ సంబంధమైన విషయముల పట్ల దృష్టిని సారిస్తారు.

**తుల:** మీ అభిప్రాయాలలో రాజీ ధోరణి ఏర్పడుతుంది. క్షణం తీరిక లేకుండా గడుపుతారు.

**వృశ్చికం:** చిన్నపాటి వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. శ్రమ అధికంగా ఉంటుంది.

**ధనుస్సు:** స్థిరాస్తి వ్యవహారాలలో కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు. ప్రయాణాలు.

**మకరం:** ఆర్థికాభివృద్ధిని సాధించడానికి నూతన మార్గాలను అన్వేషిస్తారు. ధనలాభ సూచన.

**కుంభం:** సులభంగా కావలసిన పనులకు కూడా ప్రయాస పడవలసి వస్తుంది. విందు, వినోదాలు.

**మీనం:** రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. దేవాలయాలను సందర్శిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టిటిడి నుండి రమణదీక్షితులు ఔట్

**టిటిడిపై నిందారోపణలతో గౌరవ ప్రధాన అర్చకుడిగా తొలగింపు**



**తిరుమల,ఫిబ్రవరి 26(ప్రభాతవార్త)ప్రతినిధి:** కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ,తిరుమల తిరుపతిదేవస్థానమ్ పాలనా నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన తిరుమల ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు, గౌరవ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఏవి రమణదీక్షితులును ఉద్యోగం నుండి తొలగిస్తూ టిటిడి నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం తిరుమలలో జరిగిన ధర్మకర్తలమండలి సమావేశంలో ఆయనను తొలగించాలని తీర్మానం చేసినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. టిటిడిలో వైఖానస ఆగమం ప్రకారం సాక్షాత్తు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిత్యకైంకర్యాల్లో, సేవల్లో ఆగమోక్తంగా సుమారుగా నాలుగుదశాబ్దాల పాటు విధులు నిర్వహించిన ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు ఇటీవల ఏకంగా టిటిడి అధికారులు, పాలకమండలి,జీయ్యంగార్లు,ఆలయ అర్చకులతో పాటు అహోబిల మఠంపై నిందారోపణలు చేశారు. గతంలోనూ ఈయన ఆలయం లోపల తవ్వకాలు, మరమ్మతులు అనధికారికంగా చేపట్టారని, స్వామివారికి నిత్య కైంకర్యాలు సక్రమంగా నిర్వహించడంలేదని, సమయానికి నైవేద్యం పెట్టడం లేదనే బలమైన ఆరోపణలు మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించి వెల్లడించారు. అంతేకాక స్వామివారి ఆలయ హుండీలో కానుకలు వేయవద్దని కూడా భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఏకంగా మూడు సంవత్సరాలుగా ఆలయంలో విధులు నిర్వహణకు దూరంగా ఉంటున్నారని ఇటీవల ఆలయ ప్రధాన అర్చకులు కూడా వెల్లడించారు. ఈ నేపధ్యంలో రమణ దీక్షితుల బాధ్యతారాహిత్యాన్ని, నిందారోపణలను తీవ్రంగా పరిగణించిన టిటిడి బోర్డు ఎట్టకేలకు సోమవారం ఉద్యోగం నుండి తొలగించింది. ఐదు సంవత్సరాల క్రిందట 2019వ సంవత్సరంలో టిటిడిలో పనిచేస్తున్న అర్చకులు ప్రభుత్వ నిబంధనల మేరకు 60ఏళ్లకు పదవీవిరమణ చేయాలని గత ప్రభుత్వంలోని టిటిడి పాలక మండలి తీర్మానించి నిర్ణయం తీసుకుంది. అప్పట్లో ఈ కోవలో ఆలయ ప్రధాన అర్చకుడుగా ఉన్న రమణదీక్షితులుతోబాటు మరికొందరు అర్చకులు కూడా విధుల నుండి బయటకు వచ్చారు. దీనిపై అప్పట్లో ప్రతిపక్షనేతగా ఉన్న, ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని కలసిన రమణదీక్షితులు పలు అంశాలపై చర్చించారు. ఏకంగా హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో మీడియాప్రతినిధుల సమావేశంలో టిటిడిపై నిందారోపణలు చేసిన విషయం కూడా విదితమే. ఇటీవల కొంతకాలంగా ఆయన టిటిడి అధికారులు, పాలకమండలి, జియ్యంగార్లు వ్యవహారంపై వీడియో ఆరోపణలు చేయడం తీవ్రంగా పరిగణించిన టిటిడి ఎట్టకేలకు ఆయనను విధుల నుండి తొలగించింది. మరీ ఆయన ఇకపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? స్వామివారి సేవలకు దూరంగా ఉంటారా!!అనేది వెల్లడికావలసి ఉంది.


## నియంతపాలనలో నోరువిప్పటం నేరమా?

**టిటిడి ఆలయ గౌరవ ప్రధాన అర్చకుడు**

**రమణ దీక్షితులపై వేటు దారుణం: లోకేష్**

**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** నియంత పాలనలో నోరువిప్పటం నేరమా?, తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వైకాపా నాయకులు చేస్తున్న అకృత్యాలను బయటపెట్టిన ఆలయ గౌరవ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులపై వేటు వేయడం దారుణమని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. కొండపై వైకాపా నేతలు, కొంతమంది అధికారులు కలిసి చేస్తున్న దారుణాల గురించి ఆ కలియుగ దైవమే రమణదీక్షితులు నోటి నుంచి భక్తులకు తెలిసేలా చేశారన్నారు. చేసిన తప్పులు, పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సింది పోయి రమణదీక్షితులపై కేసు పెట్టటం, అరెస్టు చేయాలని చూడటం, జగన్ అహంకారానికి నిదర్శనమని అన్నారు. దేవుడి జోలికి వెళ్లినవారు ఎవ్వరూ బాగుపడినట్టు చరిత్రలో లేదన్నారు. దైవంతో ఆటలాడొద్దు అని లోకేష్ వ్యాఖ్యానించారు.

## తిరుమల సమాచారం



### మార్చి 1నుంచి తిరుపతిలో కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

### 8న మహాశివరాత్రి పర్వదినం

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్‌కు అనుబంధంగా ఉన్న ప్రసిద్ధ శైవాలయం తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో మార్చి 1వతేదీ నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి.

మార్చి 8వతేదీ శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం వేడుకలు అంగరంగ వైభవంగా జరగనుంది. కపిలేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల పాటు మార్చి 10వతేదీ వరకు ఉదయం,రాత్రి వాహనసేవలు,భజన కార్యక్రమాలు జరుగుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో మార్చి 1వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంస వాహనం, 2వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, 3న ఉదయం భూతవాహనం, రాత్రి సింహవాహనం, 4న ఉదయం మకర వాహనం, రాత్రి శేషవాహనం, 5న ఉదయం తిరుచ్చి ఉత్సవం,రాత్రి అధికార నందివాహనం, 6వతేదీ ఉదయం వ్యాఘ్రవాహనం, రాత్రి జగవాహనం, మార్చి 7వతేదీ ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి అశ్వవాహనం, 8న ఉదయం రథోత్సవం(భోగితేరు), రాత్రి నందివాహనం, 9వతేదీ ఉదయం పురుషామృగవాహనం, సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవం, రాత్రి తిరుచ్చివాహనం, 10వతేదీ ఉదయం త్రిశూల స్నానం, సాయంత్రం ధ్వజావరోహణం,రాత్రి రావణాసుర వాహనంతో ముగుస్తాయి.

## సంపర్క్‌క్రాంతికి పూర్తి స్థాయి విద్యుత్ రైలింజన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు మార్చి 02 నుంచి పూర్తిస్థాయిలో విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్-హజరత్ నిజాముద్దీన్-యశ్వంతపూరుల మధ్య వారానికి ఐదు రోజులపాటు తిరిగే నెంబర్ 12649/50 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు ప్రస్తుతం యశ్వంతపూర్-హుబ్లీ, కాచిగూడ-హజరత్ నిజాముద్దీన్‌ల మధ్య మాత్రమే విద్యుత్ రైలింజన్‌లతో నడుపుతుండగా, హుబ్లీ, గుంతకల్లు, ద్రోణాచలం, కర్నూలు, గద్వాల, మహబూబ్‌నగర్, కాచిగూడల మధ్య డీజిల్ ఇంజన్‌తో నడుపుతున్నామని, ఈ మార్గంలో పూర్తిస్థాయిలో విద్యుద్దీకరణ అందుబాటులోకి రావడంతో ఈ రైలు సర్వీసులను ఈ చివరి నుంచి ఆ చివరి వరకు (ఎండ్ టు ఎండ్) పూర్తి స్థాయిలో విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వివరించాయి.

## మద్యపాన నిషేధం చేయలేని వైఎస్సార్సీ ప్రభుత్వం

**తిరుపతిలో ప్రజాస్వామ్యపాలన సాగడం లేదు: టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్**



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒకేఒక ఛాన్స్‌అంటూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలన్నీ విస్మరించారని టిడిపి తిరుపతి ఇన్‌ఛార్జిలు సుగుణమ్మ, నరసింహయాదవ్ అన్నారు. ఐదేళ్ళ కాలంలో ప్రజల నడ్డివిరిచేలా విద్యుత్‌ఛార్జీల బాదుడు మోపారని, సామాన్యప్రజలు విద్యుత్‌బిల్లులు చూస్తేనే షాక్ తగిలేలా వైసిపి నేతలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, తిరుపతిలో ఆ ఇద్దరు నేతలు తప్ప మిగిలిన వాళ్ళు ఎవరూ కూడా నోరుతెరిచే అవకాశం లేని పాలన సాగుతోందన్నారు. తండ్రీకొడుకులిద్దరూ తిరుపతిని అభివృద్ధిచేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఏం అభివృద్ధిచేశారో మీడియా సమక్షంలో ప్రజలకు వివరించాలని నిలదీశారు. తిరుపతి నగరంలో మాస్టర్‌ప్లాన్ రోడ్లు ఎవరికోసం వేశారని, దీనివల్ల ఎందరికి ప్రయోజనం అని ప్రశ్నించారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లకు భూములిచ్చిన వాళ్ళకు టిడిఆర్ బాండ్లలో కూడా అక్రమాలు చోటుచేసుకున్నాయని, ప్రతిపనికి కమీషన్‌లు లేనిదే ఆ ఇద్దరు నేతలు అంగీకరించరని, నిద్ర కూడా పోరని ఘాటుగా విమర్శించారు. తిరుపతిలో భూకబ్జాలు పెరిగిపోయాయయని, నగర పాలకసంస్థలో ఆయన చెప్పిందే వేదంగా దారాదత్తం చేసేశారన్నారు.

తిరుపతిలో వైసిపి నేతలు, రాష్ట్రప్రభుత్వం మోసాలపై సోమవారం టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, పరిశీల కుడు చిట్టిబాబు, నేతలు పుష్పావతియాదవ్, ఆర్‌సి మునికృష్ణ, దంపూరిభాస్కర్, శ్రీధర్ వర్మ, వట్టికుంట చిన్నబాబు తదితరులుతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు.

## ఎసిబి శాఖలో అవినీతి అధికారులు నిఘా పెట్టి ఒకేసారి ఐదుగురిపై వేటు

### సమగ్ర విచారణకు ఉన్నతాధికారుల ఆదేశం

**విజయవాడ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఏసీబీ రేంజి కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు డిఎస్పీలు, ఇద్దరు ఇన్సెపెక్టర్లు, ఒక కానిస్టేబుల్‌పై ఉన్నతాధికారులు వేటు వేశారు. అవినీతి అధికారులతో కుమ్మక్కు కావడం, కీలక సమాచారాన్ని లీక్ చేయడం, వారి నుంచి ఆర్థికంగా లబ్ది పొందడం, ఇలా పలు ఆరోపణలు రావడంతో వీరిని అనిశా నుంచి తప్పించి, మాతృయూనిట్లకు సరెండర్ చేశారు. ఈ ఉదంతంపై ఏసీబీ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. అనిశానుంచి తప్పించిన డీఎస్పీలు శరత్, శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్లు కృపానందం,శివకుమార్, కానిస్టేబుల్ సురేష్లు దాదాపు నాలుగేళ్ళుగా ఏసీబీలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. ఫిర్యాదులపై నామమాత్రపు చర్యలు తీసుకుంటూ అవతలి వ్యక్తులతో కుమ్మక్కు అయినట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. అవినీతి అధికారుల నుంచి ఆర్థికంగా ప్రయోజనం పొందుతూ కేసులను నీరుగారుస్తున్నట్లు తెలిసింది. వీటిపై రహస్య విచారణ నిర్వహించగా ప్రాథమిక ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నిష్పక్షపాత విచారణ నిమిత్తం అయిదుగురినీ అనిశా నుంచి వెనక్కు పంపించారు. డీఎస్పీలను డీజీపీ కార్యాలయానికి, సీఐలను వారి రేంజి కార్యాలయానికి, కానిస్టేబుల్ను జిల్లా యూనిట్కు సరెండర్ చేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు.

## స్టేషన్ల పునరభివృద్ధికి శంకుస్థాపన

### గుడివాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి 26.78కోట్లు

**గుడివాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** గుడివాడ రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత స్టేషన్ల శంకుస్థాపన, పునరాభివృద్ధి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా చేసిన 554 అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ వేడుకల ప్రత్యక్ష ప్రసారం రైల్వే అధికారులు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రైల్వే అధికారులు విజయవాడ సీనియర్ డివిజనల్ ఎన్విరాన్మెంటల్ కీపింగ్ మేనేజర్ ఎం.కిషోర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ,బిజెపిజిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు,జిల్లా ప్రధానకార్యదర్శి అంగడాల సతీష్‌లు మాట్లాడుతూదేశవ్యాప్తంగా 554స్టేషన్ల పురాభివృద్ధి, 15వందల రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌ల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలో 22 అండర్ పాస్‌లు, పది రైల్వే స్టేషన్‌లను అమృత్‌స్టేషన్లుగా అభివృద్ధి చెందుతాయన్నారు. గుడివాడ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి రూ.26.78కోట్లనిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రైల్వే స్టేషన్ మాస్టర్ డి.రమేష్‌బాబు, సిసిఐ భగవాన్‌నాయక్, అసిస్టెంట్‌కమిషనర్ కృష్ణారావు, బిజెపి అధ్యక్షుడు ఎర్రపోతు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.100కోట్లతో గీతం 'మూర్తి' పరిశోధనా కేంద్రాలు

### వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** విజ్ఞానశాస్త్ర పరిశోధనలను బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకింగ్‌ను సాధించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రూ.100కోట్ల రూపాయలతో విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో మల్టీ డిసిప్లినరీ యూనిట్ ఆఫ్ రీసెర్చి ఆన్ ట్రాన్స్ లేషనల్ ఇనిషియేటివ్‌స (మూర్తి) పరిశోధనా కేంద్రాలను అభివృద్ధి చేస్తోందని విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ దయానందసిద్ధవట్టం పేర్కొన్నారు. గీతంమూర్తి పరిశోధన కేంద్రంలో సోమ వారం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. భోదనతో పాటు పరిశోధనలలోను విశ్వవిద్యాఆయాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి ప్రణాళికాయుతంగా కృషిచేస్తున్నామని ఆయన తెలిపారు. అత్యున్నత స్థాయి పరిశోదనలను నిర్వహించడానికి వీలుగా వివిధ కేంద్ర పరిశోధన సంస్థలలో కీలకస్థానాలలో పనిచేసిన వారిని డీన్‌లుగా, విశిష్టప్రొఫెసర్‌లుగా అలాగే పరిశోధనలలో గుర్తింపు పొందిన పోస్ట్ డాక్టోరల్ పరిశోధకులను గత ఏడాది నుంచి గీతం ప్రాంగణాలలో నియమిస్తూ వచ్చామని ఆయన వెల్లడించారు. గీతంలో పరిశోధకులుగా (పిహెచ్‌డి) ప్రవేశం పొందే వారిలో ప్రతిభ గలవారిని గుర్తించి మూర్తి ఫెలోషిప్‌ను సహితం అందచేస్తున్నామని తెలిపారు.

**28న గీతం బెంగళూరుప్రాంగణంలో గీతంమూర్తి పరిశోధన కేంద్రం ప్రారంభం:** ఈనెల 28వ తేదీన గీతం బెంగళూరు ప్రాంగణంలో మూర్తి పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు వైస్‌చాన్సలర్ వెల్లడించారు. వివిధ పరిశ్రమలు గీతం ప్రాంగణం చుట్టూ తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నాయని, ఈ నేపథ్యంలో గీతం మూర్తి పరిశోధశన కేంద్రం పరిశ్రమలతో కలిసి వారి అవసరాలకు అనుగుణంగా 13 అంశాలపై పెద్దఎత్తున పరిశోధన ప్రయోగశాలలు నెలకొల్పుతుందని తెలిపారు. వీటిలో డ్రోన్ టెక్నాలజీ ల్యాబ్, సాయిల్ రీసెర్చిల్యాబ్, జిలాయో-స్పేషియల్‌రీసుర్చి ల్యాబ్, స్మార్ట్ ఎగ్రికల్చర్ రీసెర్చిల్యాబ్, నానో సెన్సార్, ఫోటోనిక్స్, బయోసెన్సార్ రీసెర్చి ల్యాబ్‌లు, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికల్ రీసెర్చిల్యాబ్, పరిశోధనలు చేపట్టనున్నట్టు వైస్‌చాన్సలర్ తెలిపారు.

## మహాశివరాత్రికి ముఖ్యమంత్రికి ఆహ్వానం



ముఖ్యమంత్రికి స్వామి అమ్మవార్ల కలంకారి కళాఖండాన్ని అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చి 3నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని స్వామి అమ్మవార్ల ఆశీర్వచనాలు అందుకోవాలని సోమవారం తిరుపతి జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికలను ఆందించారు.ప్రతి ఏడాది మహాశివరాత్రికి రావాలని స్థానిక నాయకులు ముఖ్యమంత్రిని ఆహ్వా నిస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన ముఖ్యమంత్రి ని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ కార్యనిర్వహాణాధికారి వి.యస్ నాగేశ్వరరావు, నర సింహ రాజు(నంద), వేదపండితులు త్రినాథ్, ఆంజనేయుల అవధాని, రాకీలు ముఖ్యమంత్రిని కలసి ఆహ్వాన పత్రికతో పాటు, స్వామి అమ్మవార్ల కలంకారి కళాఖండాన్ని అందించారు.

**ఉత్సవాలు సంప్రదాయాలకు నిలయాలు:సిఎం**

ఉత్సవాలు సంప్రదాయాలకు, ఆచర వ్యవహారాలకు ప్రతికలు, ఆలయాలు ధార్మికతకతకు నిలయాలు కాబట్టి భారీ ఎత్తును జనం మెచ్చే రీతిలో నిర్వహించాలని సిఎం ఆహ్వాన పత్రికను అందించిన వారికి సూచించారు. తిరుపతి జిల్లాలో తిరుపతి తరువాత శ్రీకాళహస్తికి ప్రాధాన్యత ఉంది. ఇక్కడ శివయ్య పండగను 13రోజులు చేస్తారని కాబట్టి జనం మెచ్చేరీతిలో జరపాలన్నారు. గతం కన్నా భిన్నంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు.ఈ సందర్భంగా మీరు నియమించిన ధర్మకర్తల మండలి రెండేళ్ళ హయాంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించి నివేదికను ముఖ్యమంత్రికి అందిం చారు. ఇంకా బాగా అభివృద్ధి చేయాలని సిఎం సూచించారు.

## కాంగ్రెస్‌ను వెంటాడుతున్న మోడీ ప్రభుత్వం

**ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ధ్వజం**

**జగన్, చంద్రబాబులు బిజెపితో దోస్తీపై సమాధానం చెప్పాలన్న షర్మిల**



అనంతపురంలో జరిగినసభలో మాట్లాడుతున్న ఖర్గే, షర్మిల

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో :** ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం కాంగ్రెస్ జపమే చేస్తోంది. కాంగ్రెస్ వల్ల భయం లేకపోతే కాంగ్రెస్‌ను వెంటాడవలసిన అవసరం ఏముందని ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని ప్రభుత్వ కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ హయాంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి కొండంత అండగా నిలబడింది. అందుకే ఇందిరాగాంధీ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ అంటే ఎంతో ఇష్టం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసిన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అపూర్వ పాలన అందించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడని మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. వైఎస్ ఆశయాలాతో కాంగ్రెస్ పార్టీని బలపర్చేందుకు వైఎస్.షర్మిలారెడ్డి బాధ్యతలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉపాధిహామీ పథకాన్ని అమలు చేసి, దేశంలోనే పేదల జీవితాల్లో వెలుగులు తెచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధనికుల కోసం పని చేస్తోందని, బిజెపి పాలనలో ఏమైనా ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్నించారు. రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు ప్రధాని మోదీకి వెన్నుదన్నుగా నిలిచారని, రాష్ట్రాన్ని బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద వానికి ఐదువేలు ఇస్తామని ఈ పథకాన్ని కాంగ్రెస్ నేతలు జనంలోకి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గత పదేళ్ల పరిపాలించిన చంద్రబాబునాయుడు, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిలు రాష్ట్ర హక్కుల కోసం పని చేయలేదని, రాష్ట్రాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని, అటు సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు ప్రత్యేక హోదా విషయంలో స్పందించలేదన్నారు. జగన్ కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో హామీలు ఇచ్చాడని ఎంపిలను గెలిపిస్తే.. కేంద్రం మెడలు వంచుతానన్నారు కానీ ఏ ఒక్కటీ చేయలేదన్నారు. చంద్రబాబు, జగన్‌రెడ్డిలు, బిజెపికి ఎందుకు బానిసలుగా మారారో అన్నది ప్రజలకు సమాధానం చెప్పి తర్వాతనే ప్రజలను ఓట్లుఅడగాలని ఆమెడిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు అర్జునుడిల్లా జనంలోకి వెళ్లాలని, కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని మాజీ మంత్రి రఘువీరెడ్డి సూచించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు తన ప్రసంగంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు, రాష్ట్రంలో బిజెపి పల్లకి మోస్తున్న వైఎస్ జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాల కూటమి, పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తన ప్రసంగంలో భారతదేశంలో బిజెపి తరపున నరేంద్ర మోదీ పెద్ద మోడీ అయితే ఆంధ్రలో జూనియర్ చిన్నమోడీ వైఎస్. జగన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు.

సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్.షర్మిల కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి రామచంద్రరావు, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌తోపాటు కాంగ్రెస్ నేతలు ఎన్.రఘువీరారెడ్డి, పల్లం రాజు, జెడి శీలం, కనుమూరి బాపిరాజు, డా.శైలజానాథ్, రుద్రం రాజు, జంగా గౌతమ్ తదితర నేతలు, కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వరాలు ప్రకటించడం విశేషం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, తులసిరెడ్డి తదితర ముఖ్య నేతలు కూడా ఈ సభకు హాజరయ్యారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, పెనుకొండ కాంగ్రెస్ నేత కెటి.శ్రీధర్, అనంతపురం జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 381 టు 382/టీఒ/2023-24 తేది: 23.02.2024
కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్&ఎస్ డివిజన్, భీమవరం పరిధిలోని 2 పనులకు అంచనా విలువ : రూ.20.00 లక్షలకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు తీసుకొను ఆఖరి తేది: 06.03.2024, మ.3.00గం. వరకు. ఇతర వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 9441148974.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం.
DIPR.No. 13193/CL/Advt/1/1/2022-23 తేది: 26.02.2024

KURNOOL MUNICIPAL CORPORATION
e-Procurement Notice
Tender Notice No. 76-1 to 76-6/General Funds/EE&SE/Knl/23-24, dt. 26.02.2024 (3 days Short Tender) & Tender Notice No. 76-7 to 76-20/General Funds/EE&SE/Knl/23-24, dt. 26.02.2024 (7 days Short Tender)

| Name of the Scheme | General Funds (3 days Short Tender) | General Funds (7 days Short Tender) |
|---|---|---|
| No. of Works | 06 | 14 |
| Bid document download starting date | 27/02/2024 at 5:30 P.M. | 27/02/2024 at 5:30 P.M. |
| Bid document download end date | 02/03/2024 at 4:00 P.M. | 06/03/2024 at 4:00 P.M. |
| Last Date & Time for receipt of Bids | 02/03/2024 at 5:00 P.M. | 06/03/2024 at 5:00 P.M. |
| Commercial Bid Opening Date | 02/03/2024 at 5:30 P.M. | 06/03/2024 at 5:30 P.M. |

Further details and Corrigendum can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in
Sd/- A. BHARGAV TEJA, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For Contact 9849908497, 9849908470.

GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE
EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,
STATION HQ (ECHS CELL), SECUNDERABAD
Ph.: 7382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com

EMPLOYMENT NOTICE

1. ECHS CELL, Headquarters Telangana & Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana & Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 02 | Nellore, Kadapa |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 02 | Guntur, Secunderabad-I |
| Medical Officer | MBBS | 75,000/- | 10 | Anantapur, Chittoor (02), Giddalur, Kadapa, Mahbubnagar, Nellore, Secunderabad-I (02), Vijayawada |
| Dental Officer | BDS | 75,000/- | 06 | Giddalur, Guntur, Kadapa, Mahbubnagar, Secunderabad-I, Secunderabad-II |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 10 | Anantapur, Chittoor, , Eluru, Golconda, Kadapa, Mahabubnagar, Secunderabad-I (02) Secunderabad-II, Vijayawada |
| Pharmacist | B Pharmacy **OR** 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 09 | Anantapur, Eluru, Giddalur, Golconda, Karimnagar, Kurnool, Mahbubnagar, Secunderabad-I, Guntur |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 10 | Chittoor, Eluru, Giddalur, Kurnool, Khammam, Mahbub nagar, Nellore , Secunderabad-1, Secunderabad-II, Kadapa |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 02 | Giddalur, Secunderabad-1 |
| Nursing Assistant | BSc Nursing, GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 08 | Eluru, Guntur (02), Khammam, Mahbubnagar, Nellore, Secunderabad-I, Vijayawada |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 02 | Guntur, Golconda |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 04 | Eluru, Golconda, Secunderabad-I & Secunderabad-II |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 01 | Golconda |
| Female Attendant | Literate | 16,800/- | 11 | Eluru, Golconda, Giddalur, Guntur, Kurnool, Khammam, Karimnagar, Mahbubnagar, Nellore, Secunderabad-I & Secunderabad-II |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 06 | Chittoor, Giddalur, Kadapa, Khammam, Secunderabad-I, Vijayawada |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 07 | Golconda, Kurnool, Nellore, Secunderabad-I, Secunderabad-II, Vijayawada, Khammam |
| Safaiwala | Literate | 16,800/- | 04 | Chittoor, Guntur, Kurnool, Nellore |

PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY

**(2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES**. For additional details, contact on Tele No 07382361574 & email ID : echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen.
**(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO) will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **14 Mar 2024 (1800hours).** Any application received after **14 Mar 2024** will not be accepted. **Online applications will not be accepted.**
**(4) Interview Date, Timing & Venue.** Date & Time of interview will be intimated to all Accepted applicant through email. 5. Candidates meeting the Qualitative Requirements will only be called for interview. Candidates must bring all the original educational certificates, along with work experience, and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.
Note : Candidates Not Submitting Complete / Incorrect Document Will Not Be Called For Interview

వార్త

ఒక్కసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

-గురునానక్

# మాటలతో ధరలు తగ్గవు!

సన్నాయి నొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపుఆజ్ఞలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదే పదే మాటలు చెప్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తంచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతు న్నారే మోననిపిస్తున్నది. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువులధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌ల్లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధరమరో నగరంలో ఉండడం లేదు. ఇలా ఈ ధరలు కొండెక్కడానికి కారకులు ఎవరు? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కూడా కొట్టుమిట్టాడుతున్నారు. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు ధర వస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళలోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా ఆశాకానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడంలేదు. ఎప్పటినుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈవిషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా కొందరు నిబంధనలను అతిక్రమించి అటురైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధరఇప్పించి వినియోగదారులకు సరైన ధర లకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు, రైతుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. రైతుల సమస్య పరిష్కారం వైపు ప్రయత్నాలు చేయడంలేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలు ఎక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిటశాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులు నేతల అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచేత తిరస్కరించబడినవారు, ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపిక పైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు. దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాలనుంచి సరుకులు తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందుకే ధరలెప్పుడు పెరుగుతాయో? ఎప్పుడు తగ్గుతాయో? ఎందుకు అలా జరుగుతున్నదో చెప్పలేని పరిస్థితి. వాస్తవంగా ఈసారి వరిధాన్యం ఇబ్బడిముబ్బ డిగా పండింది. బియ్యం ధరలు తగ్గాలి. కానీ బియ్యం గతంలో ఎన్నడూ లేనంతగా కిలో రూ.70ల వరకు చేరుకున్నది. పద్నాలుగు శాతంనుంచి పద్దెనిమిది శాతంవరకు పెరిగినట్లు అధికారవర్గాలేఅంగీకరిస్తున్నాయి. భారత్ 2018-22మధ్య ప్రపంచంలోనే అతిపెద్దబియ్యం ఎగుమతిదారుగా గుర్తింపు పొందింది. వాతావరణ పరిస్థితులు, దిగుబడులు, దేశంలో ధరలనియంత్రణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని బాస్మతీయేతర, నూకల బియ్యం ఎగుమతులపై కేంద్రం నిషేధంవిధించింది. సరఫరాలు తగ్గడంతో ప్రపంచవ్యాప్తంగా ఒక్కసారిగాబియ్యం ధరలు ఏడుశాతం మేరకు ఎగబాకాయి. అంతర్జాతీయ ధాన్యమండలి లెక్కలప్రకారం థాయిలాండ్‌లో 33శాతం, వియత్నాంలో 44శాతం పెరిగాయి. భారత్ నిషేధం విధించడంవల్ల ప్రపంచ మార్కెట్లోబియ్యం సరఫరాలో దాదాపు కోటిన్నర మెట్రిక్ టన్నుల కొరత ఏర్పడింది. ఆయా దేశాల్లో బియ్యం ధర పెరిగిందంటే అర్థం చేసుకోవచ్చు. కానీ సమృద్ధిగా పంటలదిగుబడి లభించినా భారతావనిలో ఇతర సరుకులతోసహా బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతుబట్టడం లేదు. అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలు జనజీవ నాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. సమస్య లను ఇలానే నిర్లక్ష్యంచేస్తే భవిష్యత్తులో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

# రైతు సమస్యలను ప్రభుత్వాలే పరిష్కరించాలి

**రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు.**



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశానికి వ్యవసాయ రంగానికి విడదీయరాని అనుబంధం ఉంది. ఇప్పటికి దరిదాపు 58 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారంటే భారతదేశంలో వ్యవసాయ రంగమే జీవనాధార రంగంగా కొనసాగుతుందని చెప్పాలి. దశాబ్దాలుగా వ్యవసాయ రంగం భారతదేశ ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది. కానీ దేశంలో 142 కోట్ల జనాభాకి ఆహారం అందిస్తున్న వ్యవసాయ రంగానికి రైతుకిమాత్రం ప్రభుత్వాలు వెన్నుదన్నుగా నిలువలేకపోయాయి. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి బయటపడేయడానికి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ముందుకు రానినేపథ్యంలో రైతులు తమ సమస్యల పరిష్కారంకోసం ఉద్యమబాట పట్టారు. రైతునుభూమి నుండి దూరం చూసే చట్టాలు, భూమిపై హక్కు కోల్పోయే చట్టాలు, వ్యవసాయం కార్పొరేటీకరణ చేసే విధానాలకు వ్యతిరేకంగా తమసమస్యల పరిష్కారంకోసంరైతులు 2020 లో ఉద్యమ బాటపట్టారు. ఆ సందర్భంగా రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మరొకసారి రైతాంగం ఉద్యమబాట పట్టారు. 2020లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడుసాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పెద్దఎత్తున ఉద్యమించారు. దరిదాపు 16 నెలలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 32 రైతు సంఘాలు మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించారు. ఆ ఉద్యమంలో దరిదాపు 750మందికిపైగా రైతులు మరణించినా సాగు చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనకకు తీసుకునే వరకు మొక్కవోని దీక్షతో రైతులు ఉద్యమించి విజయం సాధించారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటానికి దిగివచ్చిన ప్రభుత్వం సాగుచట్టాలను వెనకకు తీసుకోవటమే కాదు సాక్షాత్తు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ కూడా చెప్పారు. వారి డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని చెబుతూ కనీస మద్దతు ధరలకి (ఎంఎస్‌పి)చట్టబద్ధత కల్పించే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి అధికారులు రైతులతో ఒక ఉన్నతస్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేస్తామనే హామీ ఇచ్చారు. 2021లో రైతు ఉద్యమ విరమణ సందర్భంగా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన మరోసారి రైతులు ఉద్యమ బాటపట్టారు. రైతు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సర్వన్ సింగ్ పందేర్ జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నేతృత్వంలోని సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర) కిసాన్ మజ్దూర్ మోర్చాలు ప్రభుత్వం ముందు పది డిమాండ్లను పెడుతూ ఢిల్లీ చలో కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఢిల్లీలోకి ప్రవేశించడానికి వేలాది మంది రైతులు పంజాబ్ హర్యానా సరిహద్దులైన శంభుఖనోరి వద్ద మొహరించి తమ డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్నారు. ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలని, రైతు రుణాలను మాఫీ చేయాలని, 2020 విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుచేయాలని, రైతుకి రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, 2021 ఉద్యమ సందర్భంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని నిరసనలలో మరణించిన రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని, లాఖీంపుర్ ఖేరి ఘటన బాధితులకు న్యాయం చేయాలని, భారత్ డబ్ల్యూటిఓ నుండి వైదొలగాలని, వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను పెంచి దేశీయ రైతులను కాపాడాలని, సంవత్సరానికి ఉపాధి హామీ పనులను 200 రోజులు కల్పిస్తూ రోజుకి 700రూపాయల వేతనం చెల్లించాలనే ప్రధానమైన డిమాండ్లను రైతు ఉద్యమ నేతలు ప్రభుత్వం ముందు ఉంచారు. రైతుల డిమాండ్లపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా పియూష్ గోయల్ నిత్యానంద రాయ్ మంత్రుల



బృందానికి రైతు సంఘాలకు మధ్య నాలుగు దఫాలుగా చర్చలు జరిగినా ఒక అంగీకారానికి రాలేకపోయినారు. ఎంఎస్‌పి విషయంలో ఐదుసంవత్సరాలపాటు ప్రభుత్వఏజెన్సీల ద్వారా కనీస మద్దతు ధరకి పంటలు కొనుగోలు చేస్తామని పంటల వైవిధ్యం, వ్యవసాయ వ్యర్థాలు లాంటి అంశాలపై ప్రభుత్వ ప్రతిపాదనలు అంగీకారయోగ్యంగా లేవని రైతు సంఘాలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాయి. రైతు సంఘాలు ప్రభుత్వం ముందు ఉంచినా అనేక డిమాండ్లు సహేతుకమైనవి నిర్మాణాత్మకమైనవి, కనీస మద్దతుధరలు, రైతు రుణమాఫీ, కేసుల ఎత్తివేత్త, ఉద్యమ సందర్భంగా మరణించిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు లాంటి డిమాండులు అసాధ్యమేమికాదు. రైతుల ప్రధాన డిమాండ్ అయిన 23 పంటలకు ఇస్తున్న కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం వలన ఇరవైఒక్క వేల కోట్ల రూపాయల ఆర్థికభారం పడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించే విషయాన్ని ఆర్థికభారం కోణం నుండి కాకుండా రైతులకు రక్షణ కల్పించేకోణంలో చూడాలి. గతంలో కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలమాఫీ చేసిన విధంగానే దేశవ్యాప్తంగా ఉన్న రైతురుణాలను మాఫీ చేయడంతోపాటు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సహాయాన్ని ఆరువేల రూపాయల నుండి పదివేల రూపాయలకు పెంచడం ద్వారా రైతులకు కొంత మేరకు ఆర్థిక వెసులుబాటు కల్పించినట్లు అవుతుంది. ఎం.ఎస్.పి.కి చట్టబద్ధత కల్పించిన తర్వాతపంటల వైవిధ్యం విషయంలో ప్రభుత్వం రైతులను ఒప్పించాలి. పప్పుధాన్యాలు, నూనె గింజలు మొక్కజొన్న పత్తిలాంటి పంటలు పండించడం వలన రైతుల ఆదాయం పెరగటమేకాదు. దేశంఈ ఉత్పత్తుల దిగుమతులపై కూడా ఆధారపడటం తగ్గిపోతుంది. కాబట్టి ఈ పంటలు పండించే విధంగా ప్రభుత్వమే రైతులను ప్రోత్సహించాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో భారత్ డబ్ల్యూటిఓ నుండి బయటకు రావాలి. దిగుమతి సుంకాలను పెంచాలి. విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలిలాంటి డిమాండ్ల విషయంలో రైతులు కూడా ఒక మెట్టు దిగాలి. ఈ హామీల పట్ల ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి. వివిధసందర్భాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నాం, కానీ మేము కొత్తగా ప్రభుత్వం ముందు ఏ డిమాండ్లు పెట్టడం లేదని రైతు సంఘాలు వాదిస్తున్నాయి. రైతు సంఘాల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. రైతు సంఘాలు కూడా దేశవిస్తృత ప్రయోజనాల దృష్ట్యా పట్టువిడుపులతో వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికలకు ముందు మరొకసారి ప్రారంభమైన రైతు ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతుందనే చెప్పాలి. ప్రభుత్వం ఒకవైపు రైతు సంఘాలతో చర్చిస్తూనే మరొకవైపు రైతులను ఢిల్లీలోకి ప్రవేశించకుండా శంభుకనోరీ సరిహద్దుల వద్ద భద్రతా బలగాలు నిలువరిస్తున్నాయి. ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కోవడానికి రైతులు కూడా ట్రాక్టర్లు బుల్డోజర్లు, ఐరన్ షీల్డ్‌లు మాస్కులు పతంగులు రక్షణ కవచాలుగా ఉపయోగిస్తున్నారు. రైతు ఉద్యమంలోకి సంఘ విద్రోహశక్తులు ప్రవేశించాయని పార్టీలు రైతుఉద్యమాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎగదోస్తున్నాయని ప్రభుత్వం భావించకుండా రైతు సహజ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రైతు ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చకముందే పరిష్కార మార్గాలను వెతకాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఆందోళనలో ఇప్పటికే ఒక యువ రైతు మరణించారు. వందలాది మంది రైతులు గాయపడ్డారు. అయినా రైతులు తమ డిమాండ్ల సాధనకు ముందుకే కదులుతున్నారు. ఆరు నెలలైనా ఉద్యమాన్ని కొనసాగించే విధంగా రైతులు సిద్ధపడి వచ్చినట్లుగా కనపడుతుంది. కాబట్టి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. సమగ్రమైన వ్యవసాయ విధానం రూపొందించి ప్రభుత్వం హామీ ఇచ్చినమేరకు రైతుల ఆదాయాలను రెట్టింపు చేసే చర్యలుచేపట్టాలి. రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. ●

ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.



సిసిరో

ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# చేనేత రంగాన్ని అభివృద్ధిపరచాలి


జి. యోగేశ్వరరావు

వ్యవసాయం తర్వాత ఔళి, చేనేతరంగాలు ఆర్థిక వ్యవస్థలో రెండో అతిపెద్ద రంగాలుగా నిలిచాయి. అధిక సంఖ్యలో ప్రజలకు ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి. చేనేతకార్మికులు, అనుబంధ ఉద్యోగ సంఘాల్లో 70శాతం మంది మహిళలే ఉన్నారు. మహిళా సాధికారితలో ఈ రంగం అతి ముఖ్యపాత్ర పోషిస్తోంది. అదేకాకుండా నాలుగో అఖిల భారత జనాభా గణన 2019-20 ప్రకారం సుమారు 31.45 లక్షల కుటుంబాలు చేనేత, సంబంధిత కార్యకలాపాల్లో జీవనోపాధి పొందుతున్నాయి. చాలా కాలంగా చేనేత, చేతి వృత్తుల పరిశ్రమలు, తమ శ్రమను అందించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా నిలుస్తున్నాయి. చేనేత రంగానికి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక స్థానంఉంది. ఈరంగానికి చెందిన కార్మికులను గౌరవించడమే కాకుండా వారి సంక్షేమానికి తగిన కార్యాచరణ అవలంబిస్తోంది. ఈ రంగంలో ప్రస్తుత సవాళ్లను కూడా త్వరితగతిన పరిష్కరించింది. మౌలిక సదుపాయాలను బలోపేతం చేసింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న చేనేత అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ చేనేత పరిశ్రమలో ముఖ్యమైన రాష్ట్రాల్లో ఒకటిగా వర్ధిల్లుతోంది. సహకార శాఖలో 2,00,310 మంది చేనేత కార్మికులు, బయట సహకార శాఖలో 1,58,902 మంది ఉన్నారు. రాష్ట్రంలో సుమారు81వేల పవర్‌లూమ్‌లు సహకార, వెలుపల సహకార శాఖలో పనిచేస్తున్నాయి. కాటన్ 896, సిల్క్ 325, ఊలు 61తో కూడిన 1282 వీవర్స్‌కో ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. ఇవికాకుండా166 టైలర్‌సొసైటీలు, 193 పవర్లూమ్స్, ఇతర సొసైటీలు ఉన్నాయి. చేతనే ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ఒక ఉన్నత సహకార సంఘం'ఆప్కో' సమర్థవంతంగా పనిచేస్తోంది. దేశంలో చేనేతరంగాన్ని కాపాడి, అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ప్రయత్నం. ఈ నేపథ్యంలో కేంద్రం చేనేత కార్మికుల సమగ్ర సంక్షేమ పథకాలతోపాటు నూలు సరఫరా పథకాన్ని కూడా అందిస్తోంది. ఈ పథకాల కింద ముడిపదార్థాలు, మగ్గాలు, ఉపకరణాల కొనుగోలు, దేశీయ సంస్థల పరిరక్షణ, అభివృద్ధిలో భాగంగా జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం మీద తీసుకుంటున్న శ్రద్ధతో సమానంగా చేనేత వస్త్ర, పరిశ్రమ మీదా తీసుకుంటోంది. కేంద్రం అందిస్తున్న అభివృద్ధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సంక్షేమాన్ని, సహకారాన్ని అందించి చేనేత రంగాన్ని పరిరక్షిస్తోంది. ప్రభుత్వసంస్థలు ఎంతచేసినా ఇంతపెద్ద కుటీర పారిశ్రామిక రంగం సరైనస్థాయిలో ప్రజల తోడ్పాటు, కొనుగోళ్లు లేకపోతే సుస్థిరంగా నిలదొక్కుకోవడం అసాధ్యం. ప్రతి భారతీయుడు తానుకొనుగోలుచేసే వస్త్రాలలో కనీసం 15-20 శాతం చేనేతతయారీలు వాడగలిగితే మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం నిరంతరం జీవించగలుగుతుంది. చేనేత మీద ఆధారపడిన లక్షలాది కుటుంబాలు మనుగడ సాధించగలుగుతాయి. గ్రామీణ జీవనోపాధిలో అత్యంత ముఖ్యమైనదిగా చేనేత మంచిస్థానంలో నిలిచింది. భారతీయ చేనేత రంగం తక్కువ మూలధనంతో నిర్వహించగలిగిన అంశం. అద్భుతమని అనుకునేదంతా కళాకారుల చేతుల్లోనే ఉంది. ●

# కార్పొరేట్ టాక్స్‌తో నిరుద్యోగానికి చెక్

మేకిరి దామోదర్

నూతన సాంకేతిక, నయా ఉదార విధానాలు నిరుద్యోగాన్ని పెంచాయి. ఉద్యోగ, ఉపాధులను ఒక సార్వత్రిక హక్కుగా గుర్తించాలి. సంపన్నుల సంపదపై పన్నుతోనే నిరుద్యోగ నిర్మూలనమార్గం. ఏ నిరుద్యోగి యాచకుడుకాదు? ఉద్యోగ, ఉపాధుల కల్పన ప్రభుత్వాల బాధ్యత. మనదేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నానాటికీ తీవ్రరూపం దాల్చడంతో నిరుద్యోగుల జీవితాల్లో, వారి కుటుంబాల్లో కారు చీకట్లు కమ్ముకుంటున్నాయి. దీని మూలంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఈ పరిణామాలు దేశానికి క్షేమం కాదు! విద్యావంతుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతున్నా ఉపాధి, ఉద్యోగాలు కల్పించబడనందువల్ల నిరుద్యోగుల రేటు పెరిగిపోతుంది. కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికలవేళ నిరుద్యోగుల ఓట్లు దండుకోవడానికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీలవల విసిరి అధికార పీఠాన్ని అధిరోహించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గత పదేళ్ల పాలనలో ఆ ప్రక్రియలను చిత్తశుద్ధితో చేపట్టకుండా కల్లబొల్లి మాటలతో, అనేక లోపభూయిష్ట విధానాలతో నిర్లక్ష్యం చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడినారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో నిరుద్యోగుల పరిస్థితి ఇంతలా దిగజారడం ఇదేప్రథమం. కరోనా సమయంలో లాక్‌డౌన్ కారణంగా లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధులు కోల్పోయారు. వారిలో అనేక మందికి నేటికీ సరైన అవకాశాలు లభించడంలేదు. 2023-24లో స్థూలదేశీయోత్పత్తి (జీడీపీ) 2019-20లో నమోదైన దానికంటే 18% అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నప్పటికీ, గత ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో వృద్ధిలేదని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' అనే సంస్థ తెలిపింది. నిరుద్యోగుల పరిస్థితి ఇంత దారుణంగా ఉండడానికి మరో కారణం. నయా సరళీకరణ విధానాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వాల పెత్తనం తగ్గడం, పెట్టుబడిదారీ, ప్రైవేటీకరణ పెరగడంతో ఉద్యోగ కల్పనలో వృద్ధిసగానికి సగం తగ్గిపోయింది. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వందమంది చేసేపనిని 50 మందితోనే చేయిస్తున్నారు. తక్కువ మందితో పని చేయించుకొని ఎక్కువ లాభాలు ఆర్జించేందుకే ప్రైవేటు, కార్పొరేట్ పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారు. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యం వారికి ఉండదు. నయా ఉదార వాద విధానాలు అమల్లోకి తెచ్చిన ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేటీకరణకు పూనుకున్నాయి. లాభాల బాట నడిపే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మడంలో మునిగిపోయాయి. ఈ నిరుద్యోగ సమస్య నిర్మూలించబడాలంటే ఉపాధి కల్పనను ఓ హక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. దేశంలోని నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించిన




ప్పటికీ అందుకయ్యే ఖర్చుజిడిపి 3శాతం మించదు. ఉపాధి పెరిగితే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫలితంగా వస్తు ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల ఉద్యోగుల కల్పన పెరుగుతుంది. ప్రజలకు ఉపాధి కల్పించాలంటే పార్లమెంటులో చట్టాన్ని చేయవలసి ఉంటుంది. ఇందుకు పాలకులు సంసిద్ధపడతారా అనేది ప్రశ్న? ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండటం అతడు లేదా ఆమె తప్పు కాదు. ముమ్మాటికీ ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థది ఆ తప్పు. ఆవ్యక్తికి ఉపాధి కల్పించడం ఆ వ్యవస్థకు చేతకాదని నిర్ధారణ అవుతుంది. మరి అటువంటప్పుడు ఉపాధి కల్పన విషయంలో ముందుకు తేవలసిన డిమాండ్ ఎలా ఉండాలి. సమీప కాలంలో నిరుద్యోగ సమస్య నుండి కొంత ఊరట కలిగించేదిగా, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే కల్పించగలిగేదిగా ఆ డిమాండ్ ఉండాలి. అంటే ఉపాధి హక్కు ఒక సార్వత్రికమైన హక్కుగాఉండాలి. దానికి రాజ్యాంగపరమైన గారంటీ ఉండాలి. రాజకీయ హక్కులు, పౌరహక్కులు ఏ విధంగా అంటే ఉపాధి హక్కులుగా గ్యారంటీ చేయబడ్డాయో అదే విధంగా ఉపాధిహక్కు కూడా గ్యారంటీ చేయబడాలి. ఉపాధి హక్కును గ్యారంటీ చేసి కనీస ప్రాథమిక ఆదాయాన్ని అమలు చేయడానికి జిడిపిలో 3 శాతం కన్నా ఎక్కువ ఖర్చుకాదు. ఒక నిరుద్యోగికి కనీస వేతనం నెలకు 20 వేల చొప్పున చెల్లించాలనుకుంటే ప్రస్తుతం నిరుద్యోగ రేటు10% ఉంటుందని లెక్కవేస్తే దేశంలో ఉన్న నాలుగు కోట్ల మంది నిరుద్యోగులకు ఏడాదికి రూ.9.6 లక్షల కోట్లు అవసరమవుతుంది. ఇదిమన జిడిపిలో 3.2 శాతం. దేశంలో శ్రామిక వర్గం సంఖ్య పెరుగుదల రేటుకన్నా కూడా ఉపాధి అవకాశాల కల్పన రేటు తక్కువగా ఉంది. ఆర్థిక వ్యవస్థపై నియంత్రణలను తొలగించడంతో ఉపాధిహరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకొని ఉపాధి అవకాశాలను కుదించడం దీనికి కారణం. దీని వలన ఉత్పాదకత వేగంగాపెరిగింది కానీ ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. మరొకవైపు రైతాంగానికి వ్యవసాయంలో ఇస్తూ వస్తున్న మద్దతును, సబ్సిడీలను, రుణాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంటుంది. దీని ఫలితంగా పెద్దసంఖ్యలో చిన్న రైతులు వ్యవసాయాన్ని మానుకొని పట్టణాలకు వలసలు పోవడం మొదలుపెట్టారు. అది పట్టణాల్లో నిరుద్యోగం మరింత పెరగడానికి దోహదం చేసింది. ఇలాంటివేళ రాజకీయ పార్టీలుసైతం అయిష్టంగా ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని ఒప్పుకోక తప్పడం లేదు. అది వెంటనే సాధ్యం కాదని చెబుతూ ప్రతి ఒక్కరికి కనీసం ప్రాథమిక ఆదాయం కల్పించాలన్న ప్రతిపాదనను ఓట్లు దండుకోవడానికి ముందుకు తెస్తున్నాయి. అది ఒక ఎన్నికల హామీగా ఉండడం చేత కొత్తగా వచ్చే ప్రభుత్వం దాన్ని రద్దుచేసే అవకాశం ఉంటుంది. కనీస ఆదాయం అనేది ప్రభుత్వాలు దయతో ఇచ్చే బిక్షకాదు? నిజానికి ఏ నిరుద్యోగి యాచకుడు కాదు. వారికి ఉద్యోగాలు కావాలి లేదా ఉపాధి కల్పించబడాలి. వాటిని కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడంలో విఫలమవుతున్నప్పుడు ఈ దేశంలో ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం గడిపేహక్కు ఉన్నందున, ఒక హక్కుగా కనీస ప్రాథమిక ఆదాయాన్ని వాళ్లు పొందగలగాలి. ఉపాధిహక్కు ఒక సార్వత్రికమైన హక్కుగా ఉండాలని, దానికోసం దేశంలోని సంప న్నులుగా ఉన్న ఒక్కశాతం సూపర్ రిచ్ మీద ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వడం మానుకొని సంపదపన్నువిధిస్తే సరిపోతుంది. ఏది ఏమైనా ప్రభుత్వాలు ఆ యువతరానికి ఉద్యోగఉపాధిఅవకాశాలు కల్పించి 'యువశక్తి' నిర్వీర్యం కాకుండా చూడాలి. ●

# ప్రజావాక్కు



## మంత్రి పదవులు బిసిలకు కేటాయించాలి

తెలంగాణరాష్ట్రం నూతనంగా ఏర్పడినప్పటినుండి ఇప్పటివరకు కీలకమైన పదవులు బిసిలకు కేటాయించలేరు. ఏ పార్టీ అధికారంలోకివచ్చినా బిసిలకు తగిననాయ్యం చేయలేకపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కువజనాభా కలిగిన సామాజికవర్గం బిసి సామాజికవర్గం కానీ 2014 నుండి ఇప్పటివరకు కీలకమైన పదవిలో బిసిలు లేరు. ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇప్పటివరకు రాలేదు. కాబట్టి ఇంకో ఉప ముఖ్యమంత్రి పదవిని ఏర్పాటు చేసి బిసిలకు ఇవ్వాలి. కీలకమైన హోంశాఖని కూడా బిసిలకు కేటాయించాలి. అధికారమిచ్చే సామాజిక వర్గంబిసి కానీ పదవికి మాత్రం అర్హత లేకుండాపోయింది. రాబోయే మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా ఒక ఉప ముఖ్యమంత్రి పదవి, హోంశాఖ పదవులుబిసిలకే కేటాయించాలి. అతిపెద్దసామాజిక వర్గం, బిసి సామాజిక వర్గం కాబట్టి రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మంత్రివర్గ విస్తరణ చేసి బిసి సామాజిక వర్గానికి న్యాయం చేయాలి. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి బిసిలను ఓటర్లుగానే చూస్తున్నారు. కానీ అధికారం ఇవ్వడం లేదు.

-ముచ్కుర్ సుమన్ గౌడ్, కరీంనగర్

## అన్నీ ఉచితంగా ఇవ్వొద్దు

ప్రతి వస్తువు ఉచితంగా ఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకి ఇవ్వాలి. అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉచిత పథకాలు రద్దుచేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి వాటి దగ్గర ఎవరూ పసినారితనం చేయరు. డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-వి.వివేక్, విశాఖపట్నం

## ఆధార్ అవస్థలు తీర్చాలి

తెలంగాణలో ఏ ఆధార్ సెంటర్‌లో చూసినా కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది. అరగంట సమయం కూడా పట్టని పనికి రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. ప్రతి పనికి ఆధార్అవసరం కావడంతో నిత్యం సెంటర్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఆన్‌లైన్‌లో సొంతంగా చేసుకునే అవగాహన కల్పించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

## జీవోలు సవరించాలి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా పరిపాలనపై అభిప్రాయాలు ప్రజలకు ఉంటాయి. పాదయాత్రతో ప్రజలకు చేరవై ఒక అవకాశం పేరుతో, అత్యధిక మెజార్టీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్థానాన్ని అధిరోహించిన జగన్మోహన్ చాలా కాలంగా ఎవరితోనూ మాట్లాడడం లేదు. వారి కిందిస్థాయి వ్యక్తులు మాత్రమే మాట్లాడుతూ ఉన్నారు. బొత్స సత్యనారాయణ మాటలు ఎవరికీఅర్థంకాదు. సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్యోగులకు, జగన్మోహన్ రెడ్డికి పెద్ద అగాధాన్ని సృష్టించేవారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఉద్యోగులకు కొన్ని వరాలు ఇవ్వండి. వారి కోరికలు గొంతెమ్మ కోరికలు కానే కాదని మరువకండి, పిఆర్సీ బకాయిలుఇవ్వండి. ఇంటి అద్దె ఎవరైనా పెంచుతారు కానీ తగ్గించరు. హెచ్‌ఆర్ఏ తగ్గించడం, ప్రకటించిన ఐఆర్ కంటే తక్కువగా పిఆర్సీ ప్రకటించడం పిఆర్సీ నివేదికనే బయట పెట్టకపోవడం. చాలా విడ్డూరంగా అనిపిస్తుంది. చాలా బాధాకరంగా కూడా ఉంది.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## అఖిల భారత విద్యాహక్కు

అఖిల భారత విద్యాహక్కు వేదిక విజయం సాధించింది. ఎలాగా అంటారా పోయినా ప్రభుత్వం కేజీ టూ పీజీ ఫ్రీ ఎడ్యుకేషన్ అని అన్నా ఇప్పటి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ సిస్టం అన్న మన ఊరు మన బడి అన్న ఇవన్నీ అఖిల భారత విద్యాహక్కు వేదిక పోరాట ఫలితమే. దాని పునాదులు తెలంగాణ రాష్ట్రంలో బలంగా ఉన్నాయి. మరి ఎంత బలంగా అంటే అసలు అఖిల భారత విద్యాహక్కు వేదిక ఏర్పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం సాక్షిగా ఫామ్ అయ్యేంత తెలంగాణలోను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను సంఘాలు విస్తృతస్థాయి పోరాటాల ఫలితంగా చాలా పాలిసీలు మార్చుకోవలసి వస్తుంది. ఇవ్వాలా స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి చేత ప్రతి తండాకు ప్రతి గూడెంకి ప్రభుత్వ నినాదంగా మారింది.

-అవినాష్ భారత్, జనగామ

## గురుకుల గురువుల పిల్లలకు ఉచిత విద్య

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. గురుకులాలో ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులను కూడా భర్తీ చేయడం జరిగింది. వారి పిల్లలు గురుకులలో చదువుకోవడానికి ప్రతి ఉద్యోగికి వారికుటుంబం నుండి ఒకరికి ఉచిత విద్యాసౌకర్యం గురుకులాలలో కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఐఎన్ఎల్డీనేత హత్యలో స్థానిక నేతల హస్తం!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ఐఎన్ఎల్డీ నాయకుడు నాఫేసింగ్ రాథీ కాల్చి హత్యచేయడం వెనుక పాతకక్షలే ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఒక బిజెపి నేత ఆత్మహత్యకు కారకుడయ్యాడన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఇపుడు రాథీ కుటుంబం కూడా బిజెపి నాయకుని బంధువులే రాథీహత్యకు కుట్రపన్నారని ఆరోపిస్తున్నారు. గత ఏడాది జనవరిలో బహదూర్‌ఘర్ బిజెపి నాయకుడు జగదీష్‌రాథి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హర్యానా మాజీ మంత్రి మంగేరామ్ నాంబర్దార్ కుమారుడుగా జగదీష్‌కు మంచి పేరుంది. ఆయన విషం సేవించి చనిపోయే ముందు ఒక ఆడియోనోట్ కూడా విడుదల చేసాడని ఆడియోక్లిప్‌లో అనేకమందిని ప్రస్తావిస్తూ వారిలో రాథీపేరును కూడా చెప్పాడని తేలింది.

2019లో తమ షాపును వారు కబ్జాచేసారని, తమకుచెందిన ఇంటిని కూడా స్వాధీనం చేసుకున్నారని రాథీ మరికొందరిపై కేసులు నమోదు చేసారు. అయితే కోర్టు వారికి ముందస్తు బెయిల్ మంజూరుచేసింది. ఈకేసులో జగదీష్‌రాది కుమారుడు గౌరవ్, సోదరుడు సతీష్‌లపేర్లు కూడా ఉన్నాయి. బిజెపినేత నరేంద్రకౌశిక్ బహూదర్‌ఘర్ మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్ సరోజ్‌రాథి ముగ్గురు బంధువులు కూడా నిందితుల్లో ఉన్నారు. హత్య, నేరపూరిత కుట్ర వంటి సెక్షన్ల నమోదుచేసారు. అలాగే ఆయుధచట్టంకూడా ప్రయోగించి వారిపై కేసు రిజిస్టరు చేసారు.

ఈసందర్భంగా రాథికుమారుడు జితేంద్ర మాట్లాడుతూ తమకు ప్రాణహాని ఉందన్న హెచ్చరికలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. తానుసైతం నిఘాలోనే ఉన్నాయని, జిమ్‌కు వెళ్లడం కూడా మానుకున్నానని, నాసోదరులు కూడా ఉన్నారని, అనేకసార్లు తన తండ్రిపై హత్యాయత్నంచేస్తే రక్షించుకున్నామని అయితే హంతకులకు ఛాన్స్ వచ్చి బుల్లెట్లతో కాల్చిచంపారని ఆవేశంగా చెప్పాడు. తనకు సెక్యూరిటీని పెంచాలని రాథి ఎస్‌పి, ముఖ్యమంత్రి ఖట్టర్‌నుకూడా కలిసారని, లిఖితపూర్వక దరఖాస్తులు డిజిపి, సిఐడి, ప్రిన్సిపల్ సెక్రటరీ, హోం మంత్రిత్వశాఖకు పంపించారని అయితే వారు తిరస్కరిస్తూ వచ్చారన్నారు.

తండ్రి హత్యలో స్థానిక బిజెపి నాయకుల హస్తం కూడా ఉందని, అంతేకాకుండా వారు అధునా తన ఆయుధాలు వాడారని ఇందుకుగాను హంత కులకు నిధులు అందాయన్నారు. బహదూర్ ఘర్‌లోని ఆయన ఇంటికి ఎస్‌యువిలో వస్తుండగా రైల్వే క్రాసింగ్ వద్ద ఆగిన సమయం చూసుకుని హంతకులు మరోకారులో వచ్చి బుల్లెట్లవర్షంకురిపించారు. దీనితో రాథీతోపాటు ఆయన అనుచరుడు ఒకరు చనిపోగా మిగిలిన అందరూ తీవ్ర గాయాలపాలయ్యారు.



## ప్రముఖ గజల్ గాయకుడు పంకజ్ ఉదాస్ కన్నుమూత

**ముంబై, ఫిబ్రవరి 26:** బాలీవుడ్‌లో గజల్, ప్లే బ్యాక్ సింగర్‌గా విశిష్ట గుర్తింపు తెచ్చుకున్న పంకజ్ ఉదాస్ సోమవారం కన్ను మూశారు. 72 ఏళ్ల వయసున్న ఆయన చాలా కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు ఒక నోట్‌ను విడుదల చేశారు. పంకజ్ ఉదాస్ కూతురు నయాబ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "దీర్ఘకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న పద్మశ్రీ పంకజ్ ఉదాస్ ఫిబ్రవరి 26న కన్ను మూశారు. చాలా భారమైన హృదయంతో ఈ విషయాన్ని మీకు తెలియజెస్తున్నాం. ఇట్లు ఉదాస్ ఫ్యామిలీ' అని ప్రకటనలో పేర్కొన్నారు. కాగా పంకజ్ ఉదాస్ తన గాత్రంతో తన కంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. బాగా పాపులారిటీ సంపాదించిన పాటల్లో 'చిట్టి అయిహై', 'చండీ జైసా రంగ్ తేరా', 'తోడి తోడి పియా కరో','ఎక్ త రఫ్ ఉస్కా ఘర్', 'ఆజ్ జింకే కరీబ్ హోతే హై' వంటి సాంగ్స్ ఉన్నాయి. పంకజ్ ఉదాస్ మరణవార్త విని అభిమానులు, పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ ప్లేబ్లాక్ సింగర్ సోనూ నిగమ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సంతాపం తెలియ జేశారు. 'నా బాల్యంలో అత్యంత ముఖ్యమైన భాగం ఈ రోజు కోల్పోయాను. పంకజ్ ఉదాస్ గారిని కోల్పోతున్నాను. మీరు లేరని తెలిసి నా హృదయం విలపిస్తోంది. ఓం శాంతి' అంటూ రాసుకొచ్చారు.

## ఇడి విచారణకు కేజ్రీవాల్ మరోసారి డుమ్మా

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ (ఇడి) వి చారణకు ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోసారి డుమ్మా కొట్టారు. కేజ్రీవాల్ ఈడీ విచారణకు గైర్హాజర్ అవడం ఇది వరుసగా ఏడవసారి కావడం గమనార్హం. కాగా కేజ్రీవాల్ గైర్హాజరీపై ఆప్ నేతలు తమదైన శైలిలో ఘాటుగా స్పందించారు. ఈడీ పదే పదే తమ నేతకు సమన్లు జారీచేసే బదులు ఈ విషయమై సుప్రీం కోర్టులో జరుగుతున్న విచారణ గురించి తెలుసుకోవడం మంచిదని, దీనిపై న్యాయస్థానం నుంచి తుది నిర్ణయం వెలువడే వరకు వేచి చూడడం సరైనదని చెప్పారు. వచ్చే మార్చి నెల 16వ తేదీన సుప్రీం కోర్టులో దీ నిపై విచారణ జరగనున్నందున అప్పటి వరకు ఇడి ఎలాంటి సమన్లు జారీ చేయక పోవడం మంచిదని వారు వెల్లడించారు. గత ఏడాది నవంబర్ రెండవ తేదీన మొదటిసారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, ఈ ఏడాది జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవరి 13వ తేదీన నాలుగవసారి, దీని తరువాత జనవరి 31వ తేదీన ఐదవసారి, ఫిబ్రవరి 14వ తేదీన ఐదవసారి, ఫిబ్రవ రి 22వ తేదీన ఏడవసారి ఇడి అధికారులు కేజ్రివాల్‌కు తాఖీదులు జారీ చేయడం తెలిసిందే. అయితే ఏ విచారణకు ఆయన హాజరు కాలేదు. ఈడీ తనకు నోటీసులు జారీ చేయడం అక్రమమని ఆయన కొట్టివేశారు.

## బుర్కినాఫాసోలో చర్చిపై ఉగ్రవాదుల దాడి

### 15 మంది మృత్యువాత

**ఊగడౌగౌ (బుర్కినాఫాసో), ఫిబ్రవరి 26:** పశ్చిమ ఆఫ్రికా దేశమైన బుర్కినా ఫాసోలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఓ కేథలిక్ చర్చిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో సుమారు 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రార్థనలకోసం చర్చికి వచ్చారు. ఆ సమయంలో చర్చిని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

## తొలి వేద గడియారం సిద్ధం

### త్వరలో అందుబాటులోకి..



**భోపాల్,ఫిబ్రవరి 26:** ప్రపంచంలోనే మొట్ట మొదటి వేద గడియారం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో రూపొందింది. దీనిని మార్చ్ ఒకటిన ప్రధాని నరేంద్ర మోడీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ సంయుక్తంగా కాళిదాస్ అకాడమీలో ప్రారంభించనున్నారు. వేద గడియారానికి సంబంధించిన ఇన్‌స్టలేషన్, టెస్టింగ్ వర్క్ పూర్తయింది. భారత ప్రామాణిక సమయాన్ని ఈ వేద గడియారంలో చూడవచ్చు. ఈ గడియారంలో ఒక గంట 48 నిమిషాలు.. ఈ గడియారం వేద సమయంతోపాటు వివిధ ముహుర్తాలను కూడా చూపిస్తుంది. ఉజ్జయినిలో క్రేన్ సాయంతో దాదాపు 80 అడుగుల ఎత్తులో వాచ్ టవర్‌పై దీనిని అమర్చారు. దీనిని ప్రధాన నరేంద్ర మోడీ మార్చి ఒకటిన ప్రారంభించనున్నారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి డిజిటల్ వాచ్ కానుంది. ఇది భారతీయ ప్రామాణిక సమయం, గ్రీన్‌విచ్ మీన్‌టైమ్ మాత్రమే కాకుండా పంచాగంతో పాటు ముహుర్తాల గురించిన సమాచారాన్ని అందిస్తుంది. సుర్యోదయం, సూర్యాస్తమయాలే కాకుండా సూర్య, చంద్ర గ్రహణాల గురించి కూడా తెలియజేస్తుంది. కాగా వేద క్లాక్ రీడింగ్ కోసం మొబైల్ యాప్ రూపొందించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిని స్మార్ట్‌ఫోన్ కంప్యూట్, టెలివిజన్ తదితర పరికరాలను వినియోగించే అవకాశం త్వరలో అందుబాటులోకి రానుంది. ఈ వేద గడియారాన్ని వ్యవస్థాపించేందుకు ఉజ్జయినిలోని జివాజీ అబ్జర్వేటరీ సమీపంలో 85 అడుగుల ఎత్తైన టవర్‌ను నిర్మించారు.

## గాజా, వెస్ట్‌బ్యాంకులో హింస తీవ్రం

### పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా



**జెరూసలేం, ఫిబ్రవరి 26:** పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా చేశారు. గాజాతోపాటు వెస్ట్‌బ్యాంకులో హింస తీవ్రతరమవుతోన్న నేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడు మొహమూద్ అబ్బాస్‌కు రాజీనామా లేఖ అందజేశారు. 'గాజా స్ట్రిప్‌పై దురాక్రమణకు సంబంధించి చోటుచేసుకుంటున్నపరిణామాలు, వెస్ట్‌బ్యాంక్, జెరూసలేంలలో హింసాత్మక ఘటనలు తీవ్రతరమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నా. రాజీనామాను అధ్యక్షుడికి అందజేశాను' అని పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే పేర్కొన్నారు. హమాస్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరు ముగిసినతర్వాత .. ఇక్కడ రాజకీయ ఏర్పాట్ల గురించి పాలస్తీని యన్లలో ఒక ఏకాభిప్రాయం ఏర్పడటానికి వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అయితే, రాజీనామా ఆమోదంపై అధ్యక్షుడి నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. పాలస్తీనా ఇన్వెస్టిమెంట్ ఫండ్ చైర్మన్‌గా ఉన్న మొహమ్మద్ ముస్తఫాను నూతన ప్రధానిగా నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది.

యుద్ధం ముగిసిన తర్వాత గాజా ప్రాంతాన్ని పాలించే రాజకీయ వ్యవస్థ నిర్మాణంపై ఇప్పటికే ప్రయత్నాలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందు కోసం పాలస్తీనా అథారిటీని పునర్వ్యవస్థాకరించాలని అమెరికా భావిస్తోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే అంశంపై పాలస్తీనా అధ్యక్షుడిపై అగ్రరాజ్యం నుంచి తీవ్ర ఒత్తిడి ఉందనే వాదన ఉంది. పాలస్తీనా అథారిటీలో సంస్కరణలు చేపట్టాలంటే అనేక అడ్డంకులు ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ప్రధాని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## షాజహాన్ షేక్‌ను అరెస్ట్ చేయండి

### కలకత్తా హైకోర్టు ఆదేశాలు



**కోల్‌కతా, ఫిబ్రవరి 26:** పశ్చిబెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళపై గూండాలు లైంగికవేధింపులు పాల్పడ్డారని, వారి భూములను ఆక్రమించారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో కలకత్తా హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన తృణమూల్ కాంగ్రెస్ నేత షాజహాన్ షేక్‌ను అరెస్ట్ చేయకూడదని తాము ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. అతడిని అరెస్టు చేసి తీరాల్సిందేనని పోలీసులను ఆదేశించింది. సందేశ్‌ఖాలీ వ్యవహారంపై టిఎంసి ఎంపి అభిషేక్ బెనర్జి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో పోలీసులు చేతులను కోర్టు కట్టేసింది. అందుకే షాజహాన్‌ను అరెస్టు చేయలేకపోతున్నాం అని అన్నారు. సోమవారం ఈకేసు కలకత్తా హైకోర్టులో విచారణకు రాగా అభిషేక్ వ్యాఖ్యలను అమికస్ క్యూరీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అరెస్టు నిలుపుదలచేశారా? లేదా అన్నదానిపై స్పష్టతనివ్వాలని కోరారు.

దీనికి ధర్మాసనం స్పందిస్తూ మేం అరెస్టుపై ఎలాంటి స్టే విధించ లేదు. ఎఫ్ఐఆర్ నమోదైంది. అతడు నిందితుడిగా ఉన్నాడు. అలాంటప్పుడు అతడిని అరెస్టు చేయాల్సిందే అని స్పష్టం చేసింది. సందేశ్‌ఖాలీ వ్యవహారాన్ని హైకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో షాజహాన్ షేక్, ఇడి, సిబిఐ, రాష్ట్ర హోం సెక్రటరీని పార్టీలుగా ఇంప్లీడ్ చేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. దీనిపై పబ్లిక్ నోటీస్ ఇవ్వాలని రిజిస్ట్రీని ఆదేశించింది. అతడిపై న్యాయపరమైన చర్యలు చేపట్టినట్లు ఆ నోటీసుల్లో పేర్కొనాలంది. అనంతరం తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

## భారత్‌లో పేదరికం 5 శాతమే: నీతిఆయోగ్ వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్‌లో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. 2022,23 మధ్య కాలంలో చేపట్టిన గృహ వినియోగ వ్యయ సర్వేను ఉటంకిస్తూ ఈ విషయాన్ని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల ఆదాయం పెరిగిందని నీతి ఆయోగ్ చేపట్టిన సర్వే తెలిపింది. 2011,12 నుంచి పోల్చి చూస్తే పట్టణాల్లో నెలవారీ సగటుఖర్చు 33.5శాతం పెరిగి రూ.3,510గా ఉందని, గ్రామాల్లో నెలవారీ ఖర్చు 40.42 శాతం పెరిగి రూ.2,008గా ఉందని స్పష్టం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆహారం కోసం తమ ఆదాయంలో 50 శాతం కంటే తక్కువ ఖర్చు చేస్తున్నట్లు సర్వే తెలిపింది. 2004,05లో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చేసే ఖర్చుల్లో 91 శాతం వ్యత్యాసం ఉండేదని, ఇప్పుడది 71 శాతానికి తగ్గిపోయిందని నివేదిక వెల్లడించింది. ఇది అసమానతల తగ్గింపును సూచిస్తుందని సర్వే పేర్కొంది. ప్రజల్లో ప్రాసెస్డ్ ఫుడ్, పానీయాలు, పండ్లు, పాల వినియోగం విపరీతంగా పెరిగింది. ఇది సమతుల్య ఆహార వినియోగానికి సూచన అని సుబ్రహ్మణ్యం చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆరోగ్య సంరక్షణ, ఉచిత విద్య వంటి ప్రయోజనాలను సర్వేలో చేర్చలేదని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

## వాయనాడులో సిపిఐ రాజా సతీమణి అన్నీరాజా పోటీ



**తిరువనంతపురం, ఫిబ్రవరి 26:** భారత కమ్యూనిస్టుపార్టీ ఈసారి సార్వత్రిక ఎన్ని కల్లో కేరళలోని వాయనాడు లోక్‌సభ స్థానంనుంచి సిపిఐ అభ్యర్థిగా అన్నీ రాజాను పోటీకి దించుతోంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బినయ్ విశ్వం ఈమేరకు పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. తిరువనంతపురంలో పార్టీ కార్య నిర్వా హక కమిటీ సమావేశం పూర్తయిన తర్వాత వివరాలను వెల్లడించారు. కేరళ లోని ఎల్డీఎఫ్‌లో సిపిఐ సిపిఎం మిత్రపక్షంగా కొనసాగుతున్న సంగతి తెలి సిందే. మొత్తం 20 లోక్‌సభ స్థానాల్లో సిపిఐ నాలుగుస్థానాల్లో పోటీచేస్తోంది. తిరువనంతపురం పరంగా కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ 2009 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిపిఐ సీనియర్ పార్టీ నాయకుడు పన్నియన్ రవీంద్రన్‌ను ఈస్థానంలో పోటీకి దించుతోంది. ఇక త్రిస్సూరులో బిజెపి సెలబ్రిటీ నేత సురేష్‌గోపి పోటీచేస్తారని తెలుస్తోంది. ఈస్థానంలో సిపిఐ అభ్య ర్థిగా మాజీమంత్రి విఎస్ సునీల్‌కుమార్ పోటీచేస్తారు. నాలుగో నియోజకవర్గం మావెలిక్కరలో సిపిఐ అభ్యర్థిగా సిఎ అరుణ్ కుమార్ పోటీలో ఉంటారని రాష్ట్ర కార్యదర్శి వెల్లడించారు. కన్నూరులోని ఇరిట్టి నివాసి అయిన ప్రముఖ మహిళా నాయకురాలు అన్నీరాజా వామపక్ష భావాలున్న క్రిస్టియన్ కుటుంబంనుంచి వచ్చారు. ప్రస్తుతం జాతీయ మహిళాసమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుత సిపిఐ ప్రధాన కార్యదర్శి డిరాజాకు సతీమణి కావడంవిశేషం. అంతే కాకుండా జాతీయ మండలిసభ్యురాలు. సిపిఐ ఎఐఎస్ఎఫ్ సభ్యురాలిగా ఆమె వామపక్ష రాజకీయాల్లో ప్రవేశించారు. గత ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ఇదే నియోజకవర్గంనుంచి 4.31 లక్షల ఓట్లతో గెలిచారు. సిపిఐ అభ్యర్థి పిపి సునీర్‌పై గెలిచారు. ఇటీవలే సీపిఐ రాహుల్‌కు వ్యతిరేకంగా వాయనాడులో పోటీ చేయాలని నిర్ణయించింది.



## జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో పూజలు

### జిల్లా కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

**లక్నో, ఫిబ్రవరి 26:** ఉత్తరప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు కేసులో వారణాసి జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును సోమవారం అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఈ ప్రార్థనా మందిరం సెల్లార్లో పూజలు చేసుకునేందుకు హిందువులను అనుమతించేలా జిల్లా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

ఉత్తరప్రదేశ్‌లో వారణాసిలో గల కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలో ఉన్న జ్ఞానవాపి ప్రార్థనా మందిరం విషయంలో యాజమాన్య హక్కుల కోసం కొన్నేళ్లుగా వివాదంజరుగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే మసీదు ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తులను ఆరాధించడానికి అనుమతివ్వాలంటూ కొంతమంది మహిళలు ఇటీవల కోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. దీనిపై గతంలో విచారణ జరిపిన వారణాసి కోర్టు, మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఉత్తర్వులిచ్చింది. అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, సీల్ చేసిన వాజూఖానా మినహా, మసీదు ప్రాంగణమంతా కార్బన్ డేటింగ్, ఇతర పద్ధతులతో భారత పురావస్తు విభాగం (ఎఎస్ఐ) సర్వే చేసిన విషయం విదితమే.

ఈ సర్వేలో కీలక విషయాలు బయటపడినట్లు హిందువుల తరపు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ ఇటీవల తెలిపారు. మసీదు కింద హిందూ ఆలయానికి సంబంధించిన అవశేషాలున్నట్లు నివేదిక పేర్కొందన్నారు. ఈ నేపథ్యంలో ప్రార్థనా మందిరంలో సీల్ చేసిన బేస్‌మెంట్‌లో పూజలు చేసుకునేందుకు కొద్దివారాల క్రితం వారణాసి కోర్టు అనుమతినిచ్చింది. కాశీ విశ్వనాథ ఆలయానికి చెందిన అర్చకులతో పూజలు చేయించాలని కోర్టు సూచించినట్లు హిందూ మహిళల తరపు న్యాయవాది విష్ణు వెల్లడించారు.

## అమెరికాలో భారత సంతతి వ్యక్తికి ప్రతిష్టాత్మక అవార్డు!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 26:** భారత సంతతికి చెందిన రీసెర్చర్ కంప్యూటర్ ఇంజనీర్‌ను అమెరికా ప్రతిష్టాత్మక వరించింది. టెక్సాస్‌లో అత్యున్నత అకడమిక అవార్డుగా పేరొందిన ఎడిత్ అండ్ పీటర్ ఓ డన్నెల్ అవార్డును ప్రొఫెసర్ అశోక్ వీరరాఘవన్‌కు అందచేశారు. ఈ అవార్డును ద టెక్సాస్ అకాడమీ ఆఫ్ మెడిసిన్, ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ యేటా అత్యుత్తమ పరిశోధనలు చేసిన వారికి ప్రతి యేటా అందిస్తుంది. అశోక్ వీర రాఘవన్ హూస్టన్‌లోని రైస్ యూనివర్సిటీకిచెందిన జార్జ్ ఆర్ బ్రౌన్‌స్కూల్‌లో ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇమేజింగ్ టెక్నాలజీలో చేసిన పరిశోధనలకు గాను వీరరాఘవన్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా వీర రాఘవన్ మాట్లాడుతూ అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉంది. ప్రస్తుత ఇమేజింగ్ టెక్నాలజీలో చాలా సమస్యలున్నాయి. కాంతి ప్రసరించకుండా అడ్డంకులున్నచోట మనకు కావాల్సిన వాటిని చూడలేకపోతున్నాం. దీనిని అధిగమించేందుకు మేం చేసిన పరిశోధనలు చాలా వరకు పరిష్కారాన్ని కనుగొన్నాయి. ఉదాహరణకు కారు నడుపుతుంటే పొగమంచు వల్ల కాంతి పడకపోవడంతో ఎక్కువ దూరం రోడ్డును చూడలేకపోతున్నాం. విజిబిలిటీకి సంబంధించి ఇలాంటి సమస్యలు ఇక ముందు ఉండకపోవచ్చు అని తెలిపారు. అశోక్ వీరరాఘవన్ తన బాల్యాన్ని తమిళనాడులోని చెన్నైలో గడిపారు.

## సింహాలకు అక్బర్, సీత పేర్లు

### అధికారిపై వేటు

**అగర్తల, ఫిబ్రవరి 26:** పశ్చిమ బెంగాల్‌లోని శిలిగుడి సఫారీ పార్కులో అక్బర్, సీత పేర్లు కలిగిన మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచడం ఇటీవల తీవ్ర వివాదానికి దారితీసిన విషయం విదితమే. వాటికి ఆ పేర్లు పెట్టడంపై కోల్‌కత్తా హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కాస్తా దుమారం రేపడంతో త్రిపుర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. రాష్ట్ర అటవీ వ్యవహారాల ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రబిన్ లాల్ అగర్వాల్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. జంతువుల మార్పిడి కార్యక్రమం కింద బెంగాల్ అధికారులు ఫిబ్రవరి 12న త్రిపురలోని సిపాహీజలా జూపార్క్ నుంచి రెండు సింహాలను శిలిగుడి సఫారీ పార్కుకు తీసుకొచ్చారు. 'అక్బర్', 'సీత' పేర్లు కలిగిన ఆ మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచారు. దీనిపై విశ్వహిందూ పరిషత్ కోల్‌కత్తా హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర అటవీశాఖ అధికారులే వాటికి ఆ పేర్లు పెట్టారని, అవి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించింది. వెంటనే ఆడ సింహం పేరు మార్చాలని డిమాండ్ చేసింది. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం, సింహాలకు ఆ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. అనవసర వివాదాలు ఎందుకు సృష్టిస్తారని ప్రశ్నించింది. వెంటనే వాటికి వారే పేర్లు పెట్టారని ఆదేశించింది.

దీనిపై బెంగాల్ ప్రభుత్వం స్పందిస్తూ త్రిపుర నుంచి తీసుకొచ్చేటప్పటికే వాటికి ఆ పేర్లు ఉన్నాయని, వాటిని మారుస్తామని కోర్టుకు తెలిపింది. ఈ వ్యవహారం వివాదాస్పదమవడంతో త్రిపుర ప్రభుత్వం చర్యలకు దిగింది. రాష్ట్ర వైల్డ్‌లైఫ్ చీఫ్‌గా ఉన్న అగర్వాల్‌ను వివరణ కోరగా, తాను ఆ పేర్లు పెట్టలేదని చెప్పారు. అనంతరం దర్యాప్తు చేపట్టగా, బెంగాల్‌కు అప్పగించే సమయంలో డిస్పాచ్ రిజిస్టర్‌లో ఆయనే ఆ సింహాల పేర్లను అక్బర్, సీతగా నమోదు చేసినట్లు తెలిసింది. దీంతో అగర్వాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

## జయలలిత అక్రమాస్తుల కేసులో రూ. 100 కోట్ల జరిమానా

### బంగారు నగలు, ఆస్తుల విక్రయం ద్వారా చెల్లింపు

**చెన్నై, ఫిబ్రవరి 26:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన 28 కిలోల బంగారు ఆభరణాలు వేలం వేసేందుకు రంగం సిద్ధమైంది. అక్రమాస్తుల కేసులో జయలలితకు బెంగళూరు ప్రత్యేక కోర్టు 2014లో నాలుగేళ్ల జైలుశిక్షతో పాటు రూ.100 కోట్ల జరిమానా విధించింది. జయలలిత మరణించి ఆరేళ్ల అయినా ఆమెకు విధించిన జరిమానా కట్టేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఈ నేపథ్యంలో ఆమె ఆస్తులు విక్రయించి జరిమానా చెల్లించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆమె ఇంట్లోంచి అవినీతి నిరోధకశాఖ స్వాధీనం చేసుకున్న 28 కిలోల బంగారు నగలు, 800 కిలోల వెండి, వజ్రాల నగలు కోర్టుకు అప్పగించారు. వీటిని వేలం వేసి వచ్చిన సొమ్ము నుంచి జరిమానా చెల్లించాలని నిర్ణయించారు. ఇందు కోసం ఆ నగలను వచ్చే నెల ఆరేడు తేదీల్లో తమిళనాడు తీసుకొచ్చి హోంశాఖ కార్యదర్శికి అప్పగిస్తారు. వీటివిలువ దాదాపు రూ.40 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మిగతా రూ.60 కోట్లను స్థిరాస్తులను వేలం వేయడం ద్వారా సమకూర్చనున్నారు. దీంతోపాటు కేసు ఖర్చు రూ.5 కోట్లను కూడా ఆస్తుల వేలం ద్వారా కర్ణాటక ప్రభుత్వానికి చెల్లించనున్నారు.

## అగ్నిపథ్‌తో యువతకు అన్యాయం

### రాష్ట్రపతి ఖర్గే లేఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** సైనిక దళాల్లో నియామకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జుఖర్గే విమర్శలు గుప్పించారు. ఈ పథకంతో దేశ యువతకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు ఆయన సోమవారం లేఖ రాశారు.

సాయుధ దళాల్లో శాశ్వత ఉపాధి కోరుకునే యువతకు అగ్నిపథ్‌తో అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. వారికి న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేఖలో కోరారు. సాయుధ బలగాల్లో శాశ్వత నియామ కాలను నిలిపివేయడంతో దాదాపు 2 లక్షల మంది యువత భవిష్యత్తులో అనిశ్చితి నెలకొందన్నారు. ఇది అనేక ఆత్మహత్యలకు దారితీసిందని ఖర్గే ఆరోపించారు. యువత సమస్యలు ఎదుర్కొంటుంటే చూస్తూ ఊరుకోలేమన్నారు. వారికి న్యాయం చేయాలని రాష్ట్రపతి ముర్మును కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే.. అగ్నిపథ్ విధానం రద్దు చేస్తామని ఖర్గే పేర్కొన్నారు. దాని స్థానంలో పాత నియామక పద్ధతిని పునరుద్ధరిస్తామన్నారు.

# స్పందన కార్యక్రమాన్ని నిర్వహించింది జిల్లా ఎస్పీ



అత్తిలి – ఫిబ్రవరి 26( ప్రభాత వార్త ):ప్రజల పిర్యాదు పరిష్కార వేదిక స్పందన కార్యక్రమము ను తణుకు పట్టణము లో పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పి అజిత వేజెండ్ల జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కి పదకొండు మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను తెలియజేయగా ఎస్పీ వెంటనే సంబంధిత అధికారులకు సమస్యలపై పరిష్కరించి ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. . జిల్లా ఎస్పీ తో పాటుగా జిల్లా అదనపు ఎస్పీ వి.భీమ రావు ,తాడేపల్లి గూడెం డిఎస్పీ మూర్తి, దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పీ నున్న మురళి కృష్ణ పాల్గొన్నారు. స్పందన కార్యక్రమానంతరం పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అజిత తణుకు రూరల్ పోలీస్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. స్టేషన్ నైసర్గిక స్వరూపాన్ని రేఖా చిత్రం ద్వారా గమనించినారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తణుకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలలో ప్రజలతో తరచుగా అవగాహన సదస్సులు నిర్వహించాలని, గ్రామాలలో ఎలక్షన్ నిర్వాహన కొరకు ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలను గురించి సంబంధిత అధికారులతో తరచుగా సమావేశాలు నిర్వహిస్తూ పోలింగ్ కేంద్రాలను తనిఖీలు నిర్వహించాలని కోరారు. గతంలో ఎలక్షన్ సందర్భంగా నమోదు కాబడిన కేసులలో ముద్దాయిలను బైండవర్లు చేయించాలని, కోర్టులో పెండింగ్లో ఉన్న ఎన్బి డబుల్యులను ముందుగా అమలు చేయాలని, సెక్టర్ పోలీస్ అధికారులతో తరచుగా పోలీస్ స్టేషన్ అధికారి సమావేశాలు నిర్వహిస్తూ గ్రామాలలో ఉన్న సమస్యలను ముందుగా తెలుసుకోవాలని ఆదేశించారు. ఏదైనా సమస్య చిన్నగా ఉన్నప్పుడే పరిష్కరిస్తే అది ప్రజాశాంతికి భంగం కలగకుండా నిరోధించగలుగుతామని రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు నిర్భయంగా భయపక్షపాతాలు లేకుండా ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకునే లాగా ప్రజలకు పోలీసు వారు భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ అజిత కోరారు.



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## కోదండరామ స్వామివారి వార్షికోత్సవం

అత్తిలి – ఫిబ్రవరి 26( ప్రభాత వార్త ):తణుకు మండలం మండపాక గ్రామంలో కోదండ రామస్వామి వారి వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. .ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం విశేష సహస్రనామార్చన పూజ కార్యక్రమాలు జరిగాయి .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు .



## సొంత భవనంలోకి తహసీల్దార్ కార్యాలయం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల రెవెన్యూ కార్యాలయం ద్వారా తహసీల్దార్, కార్యాలయం సిబ్బంది ప్రజలకు మంచి సేవలందిస్తారని జంగారెడ్డిగూడెం ఆర్డీవో కే.అద్దయ్య అన్నారు. సోమవారం జంగారెడ్డిగూడెం నూతన భవనంలోకి తహసీల్దార్ కార్యాలయాన్ని మార్పు చేశారు. తొలుత కార్యాలయాన్ని ఆర్డీవో అద్దయ్య, తహసీల్దార్ స్లీవ జోజి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అద్దయ్య మాట్లాడుతూ 22 ఏళ్ళ అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి నిర్మించిన సొంత భవనంలోకి రావడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. తహసీల్దార్ స్లీవ జోజి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కృషితో అసంపూర్తిగా ఉన్న ఆర్డీవో కార్యాలయ భవనాన్ని పూర్తి చేయించి, ఆ కార్యాలయానికి సొంత భవనానికి అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎల్డీవో ఎం.రాజు, ఎంపీడీవో కేవీ.ప్రసాద్,



అగ్రికల్చరల్ ఆఫీసర్ పోశారావు తదితరులు పాల్గొన్నారు. పలువురు తహసీల్దార్ స్లీవ జోజికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక మద్ది దేవాలయం, గోకుల తిరుమల పారిజాత గిరి దేవస్థానాలకు చెందిన అర్చక సిబ్బంది పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మద్ది కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు పర్యవేక్షించారు.

# నేడు ఏలూరులో బిజెపి బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనం

## -హాజరుకానున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి, బిజెపి సీనియర్ నేత రాజ్ నాథ్ సింగ్



ప్రభాతవార్త–ఏలూరు : ఈ నెల 27వ తేదీన ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న భారతీయ జనతా పార్టీ గోదావరి జోనల్ బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనంకు ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరు కానున్నారు. సార్వత్రిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో ఏలూరులో నిర్వహిస్తున్న బిజెపి సభను విజయవంతం చేయడానికి నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ఇండోర్ స్టేడియంలో సభ ఏర్పాట్లను రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, గోదావరి జోనల్ ఇంచార్జ్ సాగి కాశీ విశ్వనాథరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబికా కృష్ణ, జిల్లా ఇంచార్జ్ నరేంద్ర ప్రకాష్, జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ తదితరులు పరిశీలించారు. అనంతరం గారపాటి సీతారామాంజనేయ చౌదరి మీడియాతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు బిజెపి కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు గోదావరి జోన్ లోని కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, ఏలూరు నరసాపురం పార్లమెంట్ పరిధిలో గల బూత్ స్థాయి కార్యకర్తలతో ఈ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని, రాబోయే ఎన్నికలకు సన్నద్ధం చేయడమే లక్ష్యంగా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు పదివేల మందికి పైగా బూత్ స్థాయి కార్యకర్తలు హాజరుకానున్నారు. కేంద్ర రక్షణ మంత్రి పర్యటనకు ఎటువంటి అవాంతరాలు లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.





## తెదేపా జనసేనల మహాసభకు తరలిరండి
## - మెంటే పార్థసారథి.

భీమవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జనసేనపార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ లు ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తాడేపల్లిగూడెంలో నిర్వహించే ఎన్నికల శంఖారవ మహాసభకు భీమవరం నియోజవర్గం నుండి తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు మద్దతుదారులు స్థానిక ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొనాలని టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి పిలుపునిచ్చారు.జిల్లా టిడిపి కార్యాలయంలో భీమవరం పట్టణ టిడిపి ముఖ్య నాయకుల సమావేశం పట్టణ కమిటీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు అధ్యక్షతన నిర్వహించారు.మహాసభ పరిశీలకులుగా టిడిపి టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గోట్టుముక్కల రఘురామరాజు ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ చరిత్రత్మక ప్రజాస్వామ్య విప్లవం కోసం తెలుగుదేశంపార్టీ జనసేనపార్టీల నాయకులు కార్యకర్తలు ప్రధానికంతో ఒకే వేదికపై ఇద్దరు జనప్రియ నేతలు రాష్ట్రాన్ని కాపాడడం కోసం జతకట్టారని త్వరలో జరగనున్న ఎన్నికల శంఖారావం పూరించడం కోసమే తాడేపల్లిగూడెంలో భారీ బహిరంగసభను నిర్వహించనున్నామని ఈసభకు తెదేపా జనసేన నాయకులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.భీమవరం నియోజకవర్గ పరిశీలకుడు రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ



ఇప్పటివరకు నిర్వహించిన సమావేశాలు ఒక ఎత్తని చంద్రబాబు పవన్ మహాసభ ప్రత్యేకత సంతరించుకున్నందువల్ల భారీ సంఖ్యలో ప్రజానీకం హాజరయ్యాలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని తెలిపారు. ఈసమావేశంలో టిడిపి అంగన్వాడి డ్వాక్రా ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు టిడిపి నాయకులు మాదాసు కనకదుర్గ మెంటే గోపి ఎండి నౌషాద్ మైలాబత్తుల ఐజాక్ బాబు గంటా త్రిమూర్తులు చల్లబోయిన సుబ్బారావు పాల శ్రీరామదాసు భూపతిరాజు బుజ్జిరాజు పంతం సతీష్ కొండ్రు శ్రీనివాస్ పడమట సోమేశ్వరరావు మాంతి గణపతి కొరిపల్ల శ్రీనివాస్ చౌదరి ములుగుర్తి ప్రకాష్ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ కమిటీల నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు వార్డ్ అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరిన కొత్తపల్లి

## - హైదరాబాదులో పవన్ వద్ద... - సుదీర్ఘవిరామం తర్వాత....
## - కొత్తపల్లి సేవలు పార్టీకి బలం అన్న పవన్

ప్రభాతవార్త..నరసాపురం : మాజీ మంత్రి మాజీ ఎంపీ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం ప్రజారాజ్యం వైయస్సార్ పార్టీలకు జిల్లా పదవులను పోషించి నరసాపురం నియోజకవర్గంలో తీర ప్రాంతానికి తిరుగులేని నాయకుడిగా పేరుపొందిన కొత్తపల్లి సుబ్బారాయుడు సోమవారం జనసేన పార్టీలో చేరారు. హైదరాబాద్ వెళ్లి ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన సభ్యత్వాన్ని పొందారు. ఆయన పుష్పగుత్యం ఇచ్చి సాదరంగా కలిశారు. పార్టీ కండువా కప్పి పవన్ కొత్తపల్లి ని ఆహ్వానించారు. పార్టీకి మరింత బలాన్ని ఇస్తుందని ఆయన రాక జిల్లాలో జనసేన పటిష్టతకు కీలకం కాగలదని పవన్ అన్నారు. సోమవారం మంచి రోజు కావడంతో కొత్తపల్లి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఇంతవరకు ఆయన అనేక పదవులు పోషించారు. నరసాపురం లోనే కాకుండా గోదావరి జిల్లాలో కొత్తపల్లి గొప్ప జనాకర్షగా నేతగా ఎదిగారు . రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన శ్రేణులను ఎప్పటికప్పుడు పలకరిస్తూ తనదైన శైలిలో ముందుకు వెళుతూనే ఉన్నారు. ఎన్నికల దగ్గర పడడంతో రాజకీయ పార్టీలో చేరడానికి గత కొద్ది నెలలుగా కసరత్తు చేస్తున్నారు. అది ఫలించడంతో జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకున్నారు. ఇక ఎమ్మెల్యే టికెట్ ఎంత వరకు వస్తుంది అనేది రాబోయే రాజకీయ భవిష్యత్తును బట్టి ఆధారపడి ఉంటుంది. నరసాపురం ఎమ్మెల్యే టికెట్ కు తెలుగుదేశం జనసేన పార్టీలో ఏ నియోజకవర్గంలోనూ లేనటువంటి డిమాండ్ ఉంది. మంత్రిగా ఉండగా తెలుగుదేశం పార్టీలో సుబ్బారాయుడే గోదావరి జిల్లాలో పలువురు కి టికెట్ ఇప్పించిన సందర్భాలు లేకపోలేదు. అలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు నరసాపురం టైట్ అవడం విశేషం.






# తణుకు వైస్సార్ కాంగ్రెస్ సమావేశం

అత్తిలి – ఫిబ్రవరి 26( ప్రభాత వార్త ): తణుకు పురపాలక సంఘం ఆడిటోరియంలో జరిగిన తణుకు టౌన్, రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి



వెంకట నాగేశ్వరరావు తో కలిసి నరసాపురం వైఎస్సార్సీపీ పార్లమెంట్ ఇంచార్జి గూడూరి ఉమాబాల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. .ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ. ఈరోజు ఎక్కడకు వెళ్లి అడిగినా అభివృద్ధిని ప్రజలే చూపిస్తారని, సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో ప్రజల చెంతకే పాలనను జగనన్న తీసుకెళ్తున్నారన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని



కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ మంగేన సూర్య, తణుకు ఎంపీపీ రుద్ర ధనరాజ్, వైస్సార్సీపీ తణుకు ప్రెసిడెంట్ బోడపాటి వీర్రాజు, తణుకు నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కోట్ల సురేష్,



రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ మెడిడ్ జాన్సన్, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి వెంకట సుబ్బారావు, ఉండవల్లి జానకి, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## వివాహిత మహిళా దారుణ హత్య

పోలవరం ప్రభాతవార్త .26 ...ఒక వివాహితను గొంతు కోసి హత్య చేసిన సంఘటన పోలవరం మండలం కొత్త రామయ్య పేటలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మేడూరి దుర్గ (38)ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి హతమార్చారు. రామయ్యపేట గ్రామంలో ఊరంతా మెలుకువగా ఉండగానే సుమారు 8 గంటల ప్రాంతంలో తన ఇంటి వద్ద ఒంటరిగా ఉండడం చూసి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి హత్య చేశాడు. గ్రామానికి ఇల్లు చివరగా ఉండడం, పక్కనే మామిడి తోట ఉండడం హత్య చేసిన వ్యక్తికి అనువుగా ఉండడంతో పరారయ్యాడు. మృతురాల దుర్గను హత్య చేసే సమయంలో తన భర్త కొడుకు దగ్గర్లో ఉన్న రోడ్డుపైన మాట్లాడుకుంటూ ఉన్నారని గ్రామస్తులు చెబుతున్నారు. హత్య చేసిన మరికొద్ది క్షణాల్లోనే మృతురాలు కొడుకు ఇంటికి వచ్చి చూడగా రక్తపు మడుగులో తన తల్లిని చూసి ఏడ్చుకుంటూ గ్రామస్తులను, తన తండ్రిని పిలిచాడని చెబుతున్నారు. అందరూ ఇంటికి వచ్చేసరికి దుర్గ మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో సంఘటనా స్థలానికి వచ్చి ఎంక్వయిరీ చేశారు. చీకటి పడటంతో ఆదివారం ఉదయం డాగ్ స్క్వాడ్ ను తీసుకువచ్చి పరిశీలన చేపట్టారు. ఈ విషయంపై పోలవరం ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ మేడూరి దుర్గ వ్యవసాయ కూలీలను పనిలోకి తీసుకువెళ్లడానికి మేటుగా పనిచేస్తుందన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మెడకోచి హత్య చేశారని తెలిపారు. దుర్గ భర్త మేడూరి ముత్యాలరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. మృతురాలు పోస్టుమార్టం అనంతరం తన బంధువులకు అప్పగించినట్లు చెప్పారు. ఈ కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తామని తొందర్లోనే నిందితుడిని పట్టుకుంటామని పోలవరం డిఎస్పి ఎం కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.



**పాస్‌పోర్ట్ పోయినది**

పోడూరు మండలం,తూర్పుపాలెం గ్రామం నివాసి అయిన బాలం నాగాంజనేయులు ,తండ్రి సూర్యచంద్రరావు అను నేను పోడూరు మండలం వెళ్లుతుండగా నా పాస్‌పోర్టు సంబందించి, ఏమర్జన్సి సర్టిఫికెట్ జిరాక్స్ సెంటర్ వద్ద పడిపోయినది. నా ఏమర్జన్సి సర్టి ఫికెట్ నెంబరు.X0616316 పాయినది. దయచేసి ఏవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

బాలం నాగాంనేయులు
తండ్రి : సూర్యచంద్రరావు
తూర్పుపాలెం ,పోడూరు మండలం, ప॥ గో॥జిల్లా
సెల్ - 88979 15578

# ఎట్టకేలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు

చాట్రాయి,ఫిబ్రవరి26, ప్రభాతవార్త : వెనుకబడిన చాట్రాయి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లగా ప్రజలు విజ్ఞాపనలు చేసినప్పటికీ పాలకులు పట్టించుకోలేదు. ఎట్టకేలకు వచ్చే ఏడాది నుండి అడ్మిషన్లు తీసుకునే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తప్పనిసరి అని ఎన్నో ఏళ్ల నుండి పాలకులు చెబుతున్నప్పటికీ వారి హామీ మాత్రం నెరవేరలేదు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో గత కొంతకాలంగా జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం కసరత్తు జరుగుతోంది. అయితే మండల కేంద్రమైన చాట్రాయి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసేందుకు గత ఏడాది ప్రయత్నాలు చేసినప్పటికీ అనివర్య కారణాలవల్ల చెన్నంపేట హైస్కూల్లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం విద్యాశాఖ ఉన్నతాధికారులు పలుమార్లు చిన్నంపేట హై స్కూల్ ను సందర్శించి సాధ్యసాద్యాలను పరిశీలించింది. అయితే చిన్నంపేట హై స్కూల్ అన్ని విధాలుగా జూనియర్ కళాశాల ఏర్పాటుకు ఆమోదయోగ్యమని ఉన్నతాధికారులు నిర్ణయించడంతో నేడు ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారి చెప్పారు. చిన్నంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ ను అప్ గ్రేడ్ చేస్తూ హై స్కూల్ ప్లస్ గా ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ హై స్కూల్లో రాబోయే విద్యా సంవత్సరం2024-25 నుండి అడ్మిషన్లు ప్రారంభమవుతాయని కో ఎద్యుకేషన్ ద్వారా కళాశాల ప్రారంభమవుతుంది అని చెప్పారు. ఈ కళాశాలలో ఎంపీసీ 40 సీట్లు, బైపీసీ 40 సీట్లు, సీఈసీ 40 సీట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. రాబోయే జూన్ నెల నుండి కళాశాల ప్రారంభమవుతుందని విద్యార్థిని విద్యార్థులు ముందుగానే తమ సీట్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోండి
## - ఎంఈఓ బ్రహ్మచారి

చాట్రాయి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త : ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారి చెప్పారు. ప్రభుత్వం ప్రవేటు పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకునేందుకు గాను 25 శాతం సీట్లు కేటాయించిందని అందులో ఎస్సీ ఎస్టీ మైనారిటీ పిల్లలతో పాటు ఓసీ అనాథలు, హెచ్ఐవి బాధితులు పిల్లలకు సీట్లు కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 23 నుండి మార్చి 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామ సచివాలయలో గాని సిఎస్సి సెంటర్లో గానీ విద్యార్థుల ఆధార్ కార్డు తీసుకువెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని అని చెప్పారు. ఎంపిక కాబడిన విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం ఉన్నదని కావున అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని ఏమైనా సందేహాలు ఉంటే తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.





# 2.50 లక్షలతో ఆర్ అండ్ బి ప్రధాన రహదారి

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం, భువనపల్లి నుండి అడవికోలను వెళ్లే %=ఒదీ% ప్రధాన రహదారి 2.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న %దీ% రోడ్డు మరియు సీసీ రహదారి పనులు ఎనికేపల్లి గ్రామంలో ప్రారంభోత్సవం చేసిన ఉంగుటూరు శాసనసభ్యులు సోదరులు శ్రీ పుప్పాల చినబాబు మరియు పుప్పాల కన్యబాబు ఈ కార్యక్రమంలో ఎనికె పల్లి గ్రామ సర్పంచ్ పుప్పాల మెహర్ కుమార్. నిడమర్రు మండల అధ్యక్షులు దొండపాటి అదికొక్కు జడ్పీటీసీ కోడే కాశి అడవికొలను రైతు భరోసా అధ్యక్షుడు పొపోలు సుబ్బారావు నిమ్మల రమేష్, నవుడు అల్లారావు వెజే వెంకటేశ్వరరావు వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా మొదలైన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు

పెనుమంట్ర, ఫిబ్రవరి-25, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నెల 28 వ తేదీన బుధవారం ఆలయ ధ్వజస్తంభం మరియు స్వామివారికి నూతన శిలా విగ్రహములు ప్రతిష్ఠించబడుననని ఆలయ కమిటీ ఆదివారం తెలిపింది. విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా ఆదివారం నుండి హోమాలు అభిషేకాలు పూజలు ఘనంగా కొనసాగుతున్నాయి. గోవింద నామస్మరణలు స్వామివారి సేవలో తరిస్తున్నారు. శనివారం స్వామి వారి విగ్రహాలు గ్రామం అంతా ఊరేగించగా, ఆదివారం నుండి అధివాసాలు పూజలు మొదలు పెట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఊరి ఆడపడుచులు హాజరు అవుతారని తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ఠకు పెద్ద ఎత్తున భక్తులు హాజరు ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెనుమంట్ర, ఫిబ్రవరి-26, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం మార్టేరు 33/11 సబ్ స్టేషన్ పరిధిలో మార్టేరు, నెగ్గిపూడి, వెలగలేరు, సత్యవరం, కొమ్మేటిపాడు గ్రామములకు, ఆలమూరు 33/11%నెబ% సబ్ స్టేషన్ పరిధిలో ఆలమూరు, ఖండమగుటూరు, వెలమూరు, పోడూరు, మరియు వెలగలవారిపాలెం గ్రామములకు పెనుగొండ సబ్ స్టేషన్ పరిధిలో పెనుగొండ లోకల్ 1 మరియు సిద్ధాంతం ఫీడర్ల నేడు ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో చెట్టు తొలగించడం కొరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి సురేష్ కుమార్ తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

# వ్యవసాయ పరిశోధన స్థానం సహ సంచాలకులుగా డా.డి శ్రీనివాస్ నియామకం

పెనుమంట్ర, ఫిబ్రవరి-26, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానం సహ సంచాలకులుగా డా.డి శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలకు వరి సాగు పై దిశా నిర్దేశం చేశారు. వరి ఉత్పాదకత పెంచడంలో మేలైన ఎంపిక, మెరుగైన యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా సాధ్యమవుతుందన్నారు. రైతులకు అవసరమైన రకాల రూపకల్పనలో మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానానికి విశిష్ట స్థానం ఉందన్నారు. దేశ వరి ఉత్పత్తిలో 25 శాతం కలిగి ఉండటం మన పరిశోధన స్థానానికి దక్కిందన్నారు. డాక్టర్ శ్రీనివాస్ గతంలో బాపట్ల, రాజమండ్రిలో పని చేశారు. ఈయన స్వస్థలం రాజమండ్రి అని తెలిపారు.






# కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు

పెనుమంట్ర, ఫిబ్రవరి-26, ప్రభాతవార్త: జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీని మాజీ మంత్రి, ఆచంట శ్యాసన సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు సోమవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాథరాజు ఆచంట నియోజక వర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరించారు.

# ఇరగవరం మండలంలో ఆరిమిల్లి పాదయాత్ర .

అత్తిలి - ఫిబ్రవరి 26( ప్రభాత వార్త ):సకల జనుల చైతన్య యాత్ర రేపటికోసం పాదయాత్ర తణుకు నియోజకవర్గంలో 7వ, రోజు కు చేరింది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఇరగవరం మండలం కె. కుముదవల్లి, తూర్పు విప్పారు, ఇల్లీ%శీ%ద్రవరం, నూరంపూడిలో కొనసాగింది.ఆరిమిల్లి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పట్ల ప్రజలందరూ నిరాశతో ఉన్నారన్నారు.ఇచ్చిన హామీలు అన్ని తుంగలో తొక్కి జగన్ తాడేపల్లి ప్యాలెసుకు పరిమితమైదన్నారు. రానున్న రోజులలో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం వస్తుందన్నారు. 25,-35సంవత్సరాల యువకులు జగన్ అందిస్తున్న మద్యం వల్ల ప్రాణాలు కోల్పోవలసివస్తుందన్నారు.కేవలం మద్యం మీద వచ్చే డబ్బుతోనే ప్రభుత్వం నడుస్తుందన్నారు.రాబోయే 20సంవత్సరాలకు మద్యాన్ని చూపి వేల కోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు.నాణ్యత లేని మద్యం ఇచ్చి, ధరలు పెంచి, సమయపాలనా లేకుండా ఇష్ట రాజ్యంగా పాలన చేస్తున్నారని దుయ్యాబట్టారు. గ్రామాల్లో ప్రజలు తమ పరిస్థితి రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీరు లేక, నిరుద్యోగ సమస్యలతో బాధపడుతున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన లేదన్నారు.



# దాహార్తిని తీర్చేందుకు చేతిపంపు ఏర్పాటు
## -మాజీ ఎమ్మెల్యే రామకోటయ్యకు కృతజ్ఞతలు తెలిపిన జనం

మర్లపాలెం(చాట్రాయి), ఫిబ్రవరి26, ప్రభాతవార్త : చాట్రాయి మండలం మర్లపాలెం గ్రామంలో దాహార్తితో అలమటిస్తున్న ప్రజలకు తాగునీరు అందించేందుకు నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య ముందుకు వచ్చారు. గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని పరిష్కరించాలని గ్రామస్తులు రామకోటయ్యను కోరగా దీనిపై స్పందించినాయన వెంటనే బోరు వేయించి చేతిపంపును ఏర్పాటు చేయించారు. దీనితో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రామకోటయ్యకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ చేతి పంపు వల్ల చాలా వరకు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని అడిగిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే పనిని పూర్తి చేయటం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రామకోటయ్య మాట్లాడుతూ తాను స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగుతున్నానని విజయం సాధిస్తే ప్రతి గ్రామంలో ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలన్నదే తన ధ్యేయమని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు నేటికీ సరైన రహదారులు లేక, మరియు తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వీటన్నింటినీ తాను గమనించినట్లు ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా పొలాలకు వెళ్లే రహదారులు కూడా అధ్వానంగా ఉండటం వల్ల పంట ఇంటికి చేర్చుకునేందుకు రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా అభివృద్ధి పనులు నిర్వహించి నూజివీడు నియోజకవర్గాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతానని దీనిలో ఎటువంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు. కొండపర్వ నుండి చిత్తపూరు, ఆరుగొలనుపేట జనార్దనవరం మీదుగా చాట్రాయి వచ్చే రోడ్డును డబల్ రోడ్డు గా చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటివరకు పరిపాలించిన పాలకులు ప్రజల ఇబ్బందులపై దృష్టి పెట్టకపోవటమే నేటికీ ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నుండి ప్రతి నాయకుడు తన గ్రామంలో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యేకి తెలియ చెప్పాలని ఆయన ముఖ్యమంత్రికి చెప్పి సమస్యలు పరిష్కరిస్తారని నూజివీడు నియోజకవర్గంలో ఆ పరిస్థితి లేదని చెప్పారు. నాయకులతో పని లేకుండా నేరుగా ఎమ్మెల్యే దగ్గరకొచ్చి పని చేసుకునే విధానాన్ని తాను 2009లో తీసుకువచ్చానని ఆ తర్వాత గెలిచిన నాయకులు ఆ విధానానికి స్వస్తి పలికారు అని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తాను నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులపై మేనిఫెస్టో విడుదల చేస్తారని విజయం సాధించాక మేనిఫెస్టోలో ఉన్న పనులు చేయకపోతే నిలదీయవచ్చు అని చెప్పారు.



# దేవ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

పెనుమంట్ర, ఫిబ్రవరి-26, ప్రభాతవార్త: పెనుగొండ మండలం దేవ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలలో కనీస సదుపాయాలు లేక పోవడంతో పలువురు ఇళ్ల నిర్మాణం చేపట్టలేక పోయారు. సోమవారం సిపిఎం పార్టీ దేవ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సభ్యుల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మన్నే వెంకట్రావు మాట్లాడుతూ పంట కాలువ ప్రక్కన 20 మంది లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన కాలనీలో కరెంటు స్తంభాలు తప్ప త్రాగునీరు, రోడ్లు, మురుగు కాలువలు వంటి కనీస సదుపాయాలు ఏర్పాటు చేయలేదని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 20 మంది లబ్ధిదారులకు కేవలం ఐదు కుటుంబాలు మాత్రమే ఇంటి నిర్మాణం చేపట్టారన్నారు. పంచాయతీ పోరంబోకులో 16 మందికి ఏర్పాటు చేసిన మరో కాలనీలో కేవలం ఒక్కరు మాత్రమే ఇంటి నిర్మాణం చేపట్టారన్నారు. అక్కడ కూడా కనీస సదుపాయాలు రోడ్లు నిర్మాణం చేపట్టలేదన్నారు. గ్రామం మధ్యలో ఏర్పాటు చేసిన 80 మంది లబ్ధిదారులకు చెందిన మరో కాలనీలో రోడ్లు గాని, డ్రైన్లు గాని ఈరోజు వరకు ఏర్పాటు చేయక పోవడంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేవ గ్రామంలో అర్హులైన అనేక మందికి ఈ రోజుకు స్థలాలు ఇవ్వలేదన్నారు. లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామ సచివాలయంలో వీఆర్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, డి సునీల్ కుమార్, బొంతు నాగరాజు, చిలుకూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన ప్రపంచ మాతృభాషా దినోత్సవ వేడుకలు

భీమవరం టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : తెలుగు బాష ఔన్నత్య సదస్సులు ముగింపు సభ ఐదు రోజులుగా నిర్వహించిన తెలుగు పద్య పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రసంశాపత్రాల పంపిణీ మరియు తెలుగు పండితులకు, ఉపాధ్యాయులకు సత్కారములు డా? బి.వి. రాజు పార్క్ ప్రాంగణంలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద నిర్వహించారు. తెలుగు పండితులు, రచయిత శ్రీ కలిగొట్ల గోపాలశర్మ అధ్యక్షత వహించి ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల భాషలలో త్రిలింగ పదమునుండి తెలుగు పదం వెలువడిందని అంటారని క్రీస్తుపూర్వం 400 నాటి శాసనాలలో తెలుగు భాష ఉన్నట్టు ఒక అభిప్రాయమని క్రీ?శకం మొదటి అధ్యాయంలో మొదటి శాతవాహన రాజులు సృష్టించిన గాధాసప్తశతి అన్న మహారాష్ట్రీయ ప్రాకృత పద్య సంకలనంలో తెలుగు పదాలు మొట్టమొదట లభించాయని అటువంటి తెలుగు భాష ఔన్నత్యంపై వారోత్సవాలుగా నిర్వహిస్తూ వస్తున్న శ్రీవిజ్ఞానవేదికను అభినందించారు. ఈ ముగింపు వేడుకలను జ్యోతి వెలిగించిన తెలుగు భాష పండితులు దొండాభక్తుని రామనాగేశ్వరరావు తెలుగు భాషలో శతకాలు, చాటువులు, ప్రబంధాలు ఎన్నో ఉంటాయని అవధాన ప్రక్రియ ఒక్క తెలుగు బాషలోనే ఉందని ప్రాథమిక విద్య నుండి తెలుగు పద్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గత 19-02-2024 నుండి 8 ప్రాంతాలలో తెలుగు భాష ఔన్నత్య సదస్సులు నిర్వహించామని జె.ఎల్.బి. మున్సిపల్ గరల్స్ హైస్కూల్, పి.యస్.ఎమ్. గరల్స్ హైస్కూల్ బార్డోలీ హైస్కూల్, సంస్కార్ స్కూల్, విద్యార్థులు పోటీలలో 62 మంది పాల్గొన్నారని వీరికి బహుమతులతో పాటు, ప్రశంశాపత్రాలు అందరికీ అందించామని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు గోపాలశర్మ, రామ నాగేశ్వరరావు, జీడిగుంట సునీతలను ఘనంగా సత్కరించారు. తెలుగు భాషాభివృద్ధి సంఘం సభ్యులు అరసవిల్లి సుబ్రహ్మణ్యం, పి.యస్.ఎమ్ గరల్స్ హైస్కూల్ హెచ్.ఎమ్. ఎమ్. సుధారాణి, అధ్యాపకులు వారణాసి రాధాకృష్ణలు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

కైకలూరు ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కైకలూరు రూరల్ సిఐ కృష్ణ కుమార్ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి, డిఎస్పీ ఇ శ్రీనివాసుల ఆదేశాల మేరకు కైకలూరు రూరల్ సీఐ కృష్ణ కుమార్, రూరల్ ఎస్ఐ టి. రామ కృష్ణ వారి యొక్క సిబ్బంది తో కలిసి సోమవారం అలపాడు గ్రామంలో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీస్ సిబ్బంది ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి గ్రామస్తులతో గ్రామ సభను ఏర్పాటు చేసి ఎన్నికలలో ప్రజలు పాటించవలసిన విధి విధానాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా,నిర్భయంగా భయపక్ష పాతాలు లేకుండా వినియోగించుట కొరకు పోలీస్ వారు అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నారు అని ప్రజలకు భరోసా కల్పించారు. పచ్చని గ్రామాలలో ఏ విధమైన తారతమ్యాలు లేకుండా మీకు నచ్చినటువంటి రాజకీయ పార్టీలకు ఓటు వేసుకునే లాగా ప్రతి ఒక్కరు ఒకరికి ఒకరు సహకరించాలని, ఏ విధమైన సమస్యలను సృష్టించరాదని ప్రజలకు వివరించారు.రాజకీయ పార్టీలపై ఉన్న అభిమానంతో ఎదుటి పార్టీల వారిని దూషించరాదని,ఎన్నికల నేపథ్యంలో ఎదుటివారి యొక్క ఓటును వినియోగించుకునే విషయాలలో ఆటంకాలను సృష్టించరాదని, ఫలానా పార్టీ వారికి ఓటు వేయాలని బెదిరించడం లేదా ప్రలోభాలకు గురి చేయడాం చేయరాదు అని చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయి అని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఎవరైనా ప్రజాశాంతికి భంగం కలిగించినా, దొంగ ఓట్లు వేయడం గాని లేదా ఓటర్ లను ప్రలోభాలకు గురి చేయడం గాని చేసిన యెడల వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఎవ్వరిపైన అయిన ఎన్నికల సమయములో క్రిమినల్ కేసులు నమోదు చేస్తే వారి జీవితకాలం పోలీస్ వారి యొక్క నిఘా వారిపై వుంటుందని అవగాహన కల్పించారు.

# తెలుగు జన విజయ కేతన బహిరంగ సభను విజయవంతం చేస్తాం

కైకలూరు ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త) ఈ నెల 28వ తేదిన జరుగు జనసేన, తెలుగుదేశం పార్టీల భారీ బహిరంగ సభ గురించి కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం జనసేన పార్టీ సమన్వయకర్త బివి రావ్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని జనసేన మరియు తెలుగుదేశం నాయకులతో కలిసి సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సదర్భంగా బివి రావ్ మాట్లాడుతూ జనసేన,తెలుగు దేశం పొత్తు ఏర్పడిన తర్వాత ఉమ్మడిగా ఏర్పాటు చేసిన మొట్ట మొదటి భారీ బహిరంగ సభను తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ సభకు తెలుగు జన విజయ కేతన సభగా నామకరణం చేయడం జరిగిందని,ఈ సభ తో వైసీపీ గుండెల్లో రైళ్ళు పరుగెడతాయని ,దాదాపు 15 లక్షల మందితో ఈ సభ జరుగుతుందని ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా ఈ సభకు తరలివస్తున్నారని చెప్పారు.కైకలూరు నియోజకవర్గం నుంచి దాదాపు 15 వేల మందితో తాడేపల్లిగూడెం తెలుగు జన విజయకేతన సభకు జనసేన, తెలుగుదేశం నాయకులతో నియోజకవర్గ ప్రజలతో తరలి వెళ్తామని, వైసిపి వాళ్ళు స్కూల్స్ కి సెలవులు ఇచ్చి, ఆర్టీసీ బస్సులలో స్కూల్ బస్సులలో వైసీపీ పార్టీ సభలకు బీరు,బిర్యానీ,డబ్బులు ఇచ్చి తీసుకువెళు న్నారని , కానీ జనసేన తెలుగుదేశం సభకు స్వచ్ఛందంగా ప్రజల తరలివస్తున్నారని చెప్పారు. ఈ సమన్వయ సమావేశాన్ని ఉద్దేశించి తెలుగుదేశం,జన సేన నాయకులు వీరమల్లు నరసింహారావు, మమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు, పెన్మత్స త్రినాధరాజు,నాగనబోయిన విజయకుమార్, కొల్లేరు ప్రజాసమతి అధ్యక్షులు మోరు విజయరాజు, బొండాడ రాఘవ, వీరా బత్తిన సుధ , బుసనబోయిన కిషోర్ లు మాట్లాడుతూ తెలుగు జన విజయకేతన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# శ్రీ పాతాళ భోగేశ్వర ఆలయంలో బహిరంగ వేలం

కైకలూరు ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త) :కలిదిండి భోగేశ్వర లంకలో స్వయంభుగా కొలువై ఉన్న శ్రీ పార్వతీ సమేత శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలు మార్చి 6వ తేదీ నుండి10వ తేదీ వరకు నిర్వహించుటకు గాను స్వామివారి దర్శనార్థం విచ్చేయు భక్తుల వాహనములు పార్కింగ్ రుసుము వసూలు మరియు శ్రీ స్వామివారికి సమర్పించు కొబ్బరికాయ లో సగభాగం ప్రోగు చేసుకునే లైసెన్స్ టెండర్( కం )బహిరంగ వేలం సోమవారం ఉదయం 11 గంటలకు శ్రీ స్వామివారి ఆలయం వద్ద దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఆలయ ధర్మకర్తల మండలి సమక్షంలో ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు నిర్వహణలో పాట నిర్వహించారు.ఈ బహిరంగ వేలంలో వాహన పార్కింగ్ లైసెన్స్ నిమిత్తం కైకలూరు కు చెందిన వేగిరెడ్డి సురేష్ రూ 1,66,000 వేల రూపాయలకు మరియు కొబ్బరి కాయలు సగభాగం ప్రోగు చేసుకునే లైసెన్సు నిమిత్తం గండి కాటంరాజు కైకలూరు వారు రూ 38,000 చెల్లించేలాగా హెచ్చు పాట పాడారని ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ బహిరంగ వేలంలో ఆలయ ధర్మకర్తలు మండల సభ్యులు చెరుకువాడ బలరామరాజు, చిట్టూరి బుజ్జి ,వడుపు రామారావు, చిట్టూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 9న జరగాల్సిన అదాలత్ 16కి మార్పు: న్యాయ సేవాధికారిసంస్థ చైర్ పర్సన్ వెల్లడి

ప్రభాతవార్త-ఏలూరు : మార్చి 9వ తేదీన జరగవలసిన జాతీయ లోక్ అదాలత్ ను మార్చి 16వ తేదీకి మార్పు చేయడం జరిగిందని శాశ్వత న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ ఏ.మేరీ గ్రేస్ కుమారి సోమవారం తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ నుండి అందిన ఉత్తర్వులు ప్రకారం మార్చి 9వ తేదీన జరగవలసిన జాతీయ లోక్ అదాలత్ మార్చి 16వ తేదీకి మార్పు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించి న్యాయవాదులు, కక్షిదారులు తమ కేసులను మార్చి 16వ తేదీన రాజీ చేసుకోవడానికి సంసిద్ధం అవ్వాలని సూచించారు. ప్రతి రోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ సమక్షంలో ప్రీ లోక్ అదాలత్ సిటింగులకు హాజరై తమ కేసులను పరీక్షించుకోవాలని ఆమె కోరారు. అలాగే సోమవారం నిర్వహించిన కుటుంబ వివాద కేసులో భార్యాభర్తల ఇరువురును కలిపి కాపురం చేసుకునే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి, రాజీ చేయడం జరిగిందని కావున ఇటువంటి కుటుంబ వివాదాల్లో భార్యాభర్తల మధ్య భేషజాలు తొలగి సంతోషంగా జీవించే విధంగా రాజీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని కక్షిదారులు వినియోగించుకుని ఆనందమైన జీవితాన్ని కొనసాగించాలని సూచించారు.



# గూడెం సభను విజయవంతం చేయండి

అత్తిలి – ఫిబ్రవరి 26( ప్రభాత వార్త )పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం కేంద్రంగా బుధవారం జరగబోతున్న తెలుగుదేశం జనసేన ఉమ్మడి బహిరంగ సభను విజయవంతం చేయాలని తణుకు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ పిలుపు ఇచ్చారు. నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళుతున్నారని వెల్లడించారు. సకల జనుల చైతన్యం కోసం నిర్వహిస్తున్న రేపటికోసం పాదయాత్ర అత్తిలి మండలంలోని 18 గ్రామాల్లోనూ కొనసాగనున్న పర్యటించినట్లుతెలిపారు. ఇప్పటికే 105 కిలోమీటర్లు పైబడి పాదయాత్ర చేసిన ఆరిమిల్లి రాధాకృష్ణ తాజాగా ఇరగవరం మండలంలోకి ప్రవేశించారు. ఇరగవరం మండలం కె కుముదవల్లి నుంచి రేపటికోసం ఏడో రోజు పాదయాత్ర ప్రారంభించారు. తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కు స్వాగతం పలికారు. పాదయాత్రలో పలు కులసంఘాల సంఘీభావం తెలియచేశారు. గ్రామంలోని వివిధ రోడ్ల మీదుగా పాదయాత్ర ముందుకు సాగింది. అనంతరం ఆరిమిల్లి రాధాకృష్ణ ఖండ్రిక గ్రామంలో ప్రవేశించారు. అక్కడ కొత్తూరు రోడ్డులో డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్నట్లు స్థానికులు తెలియచేశారు. నిలిచిపోయిన డ్రైనేజీ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. పదో వార్డులో రోడ్ ను ఏర్పాటు చేయాలని స్థానికులు ఆయన్ని కోరుకున్నారు. పొలాలకు వెళ్లేందుకు సరైన దారి సౌకర్యం లేకపోవటంతో, చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తోందని రైతులు వాపోయారు. త్వరలో టీడీపీ జనసేన ప్రభుత్వం వస్తుందని సమస్యల్ని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నారాయణపురం, తూర్పు విప్పర్రులో సాగింది. పెద్ద ఎత్తున యువత తెలుగుదేశం పార్టీలో చేరి పాదయాత్ర కు సంఘీభావం ప్రకటించారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలిసికట్టుగా నిర్వహిస్తున్న సభకు తణుకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళుతున్నారని వివరించారు. పాదయాత్ర కాకుల ఇల్లిందలపర్రు చేరుకున్నది. ఆరి మిల్లి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న దోపిడీ విధానాన్ని ఆరిమిల్లి రాధాకృష్ణ ఖండించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ మరిచిపోయిన వైయస్ జగన్ .. కేవలం తాడేపల్లి ప్యాలెస్ కు మాత్రమే పరిమితం అయిపోయారని మండిపడ్డారు. మద్యపాన నిషేధం అమలు చేశాకనే ఎన్నికలకు వచ్చి ఓట్లు అడుగుతానని గతంలో జగన్ చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మాత్రం మద్యాన్ని విరివిగా పారిస్తున్న ఘనత జగన్ కే దక్కుతుందని చెప్పారు. అది కూడా నాణ్యత లేని నాసిరకం మద్యాన్ని బలవంతంగా అమ్మిస్తున్నారని వివరించారు. ఇటువంటి ప్రమాదకరమైన మద్యం తాగటం వల్ల అనేకమంది సమస్యలు పాలవుతున్నారని, 30 40 ఏళ్లకే లివర్ సమస్యలతో లోనై ప్రాణాల మీదకు తెచ్చుకొంటున్నారని రాధాకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం ఆరిమిల్లి రాధాకృష్ణ పాదయాత్ర సూరంపూడి గ్రామాన్ని చేరుకొన్నారు. అక్కడ మహిళలు పెద్ద ఎత్తున నీరాజనాలు పలుకుతూ పాదయాత్ర కు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొమ్మేటి వెంకట సుధాకర్ ,పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ ,తణుకు పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ ,ఇరగవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోవిందరెడ్డి రామకృష్ణ, తణుకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ ,అత్తిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనాల ఆదినారాయణ ,ఇరగవరం మండల జనరల్ సెక్రెటరీ బొంతు శ్రీను, బసవ శంకర్రావు, బసవ నాగేశ్వరరావు, రామలింగేశ్వరరావు ,ఆకేటినర్సింహారావు, గొల్ల గుంట నాగరాజు , జద్దు నరసింహమూర్తి, పాలా మందులు, మట్ట నాగమణి,ఏడిది కృష్ణ, రెడ్డి గణేష్,బొల్లంపల్లి వెంకటేశ్వరరావు,రెడ్డి కృష్ణమోహన్, కరటూరి రామకృష్ణ,పెనుమచ్చ సత్యనారాయణ రాజు , భూపతి వెంకట్ రాజు, బుర్ర పెనుమచ్చ రాఘవ రాజు పాల్గొన్నారు.

# వావిలాల సరళా దేవి కి సర్వీస్ కపుల్స్ అవార్డు



అత్తిలి – ఫిబ్రవరి 26( ప్రభాత వార్త):ఆర్ట్స్ లో భాగంగా కుంగ్ ఫూ విద్యను విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో గత 12 సంవత్సరాలు గా వావిలాల సరళా దేవి నేర్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ 13 వ వార్షికోత్సవం సందర్భంగా వావిలాల వెంకట రమేష్ సరళా దేవి దంపతులు అందిస్తున్న సేవలను గుర్తించి ఇంటర్ నేషనల్ బుద్ధ భౌద్ధ ధర్మ 2024 క్రింద బెస్ట్ సర్వీస్ కపుల్స్ అవార్డు ను అందచేశారు. ఏలూరు లో జరిగిన కార్యక్రమంలో ఐపిఎస్ వి జి అశోక్ కుమార్ ,జాయింట్ కలెక్టర్ బి లావణ్య వేణి పాల్గొన్నారు చిత్తూరు సీనియర్ సివిల్ జడ్జి ఐ కరుణా కుమార్ , విజయవాడ అడిషనల్ జడ్జి ఎన్ చిరంజీవి , మాజీ సి హెచ్ చక్రపాణి ,మాజీ ఎస్ పి డాక్టర్ రాజ శిఖా మణి , వి దామోదర , మద్రాస్ హైకోర్టు జడ్జి తదితరుల చేతుల మీదుగా సరళా దేవి దంపతులు అవార్డును అందుకున్నారు .ఈసందర్భంగా సరళా దేవి మాట్లాడుతూ ఆడపిల్ల లు ఏ ఆపద సమయంలో అయినా ధైర్యం గా ఎదుర్కునే విధంగా రాష్ట్రంలో అనేక స్కూల్లో ఈ విద్య తెలిసిన ఉపాధ్యాయుల చే నేర్పిస్తున్నట్లు తెలిపారు. అవార్డు కు ఎంపిక చేసిన ఫౌండర్ మాస్టర్ డాక్టర్ ఎమ్ ఎన్ రవికుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.

# పేదల మధ్య చిట్టూరి జన్మదిన వేడుకలు



అత్తిలి – ఫిబ్రవరి 26( ప్రభాత వార్త ):కారుమంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తణుకు మాజీ ఏ యమ్ సి చైర్మన్ చిట్టూరి శ్రీ వెంకట సుబ్బారావు జన్మదినం సందర్భంగా డంపింగ్ యార్డ్ లో నివాసిస్తున్న పేదల మధ్య చిట్టూరి వెంకట సుబ్బారావు కుమారులు చిట్టూరి రవీంద్ర చిట్టూరి రుశ్వాంత్ కేక్ కట్ చేసి వారికి కేక్ , స్వీట్స్ అందచేశారు. అనంతరం వారికి భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. తణుకు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ వీరమల్లు ఫణీంద్ర, తణుకు టౌన్ వైఎస్ఆర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చేశెట్టి లలితా శంకర్ (చిన్ని) కారుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కారుమంచి యోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఓట్లు అడిగే సత్తా ఒక్క వైసీపీ పార్టీకే ఉంది: మంత్రి కారుమూరి.



అత్తిలి– ఫిబ్రవరి 26(ప్రభాత వార్త): ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావాలంటే తనను పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాలను గెలిపించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కోరారు. అత్తిలి షాదిఖానా జరిగిన మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు.మంచి వ్యక్తిత్వం ఉన్నవారిని ముఖ్యమంత్రి జగన్ అభ్యర్థులు గా ఎంపిక చేసినందున కార్యకర్తలు ధైర్యం గా ప్రజల దగ్గరకు వెళ్లి ఓట్లు అడగ వచ్చని అన్నారు.సి యమ్ ప్రతి ఒక్కరికీ కాపాడు కుంటారన్నారు. పార్టీ కార్యకర్తలు నిజాయితీ పరులని శ్లాఘించారు. . కుప్పం లో సైతం వైఎస్ఆర్ జెండా ఎగురవేస్తున్నట్లు మంత్రి కారుమూరి అన్నారు. .పార్టీ మానిఫ్యాస్టో విడుదల ఐన వెంటనే ప్రతీ ఒక్కరికీ అందచేయ నున్నట్లు చెప్పారు. యమ్ పి గా ఉమాబాలను గెలిపించాలని అన్నారు. యమ్ పి నిధులు తో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చని అన్నారు. నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ నర్సాపురం పార్లమెంట్ టికెట్ మొదటిసారిగా బిసిలకు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కె దక్కుతుందని అన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు.పార్టీ మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ,అత్తిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుద్ధరాతి భరణిప్రసాద్ , మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులు మక్కా సూర్యానారాయణ , జిల్లా పరిషత్తు కోఆప్షన్ సభ్యులు మహ్మద్ హాభీబుద్దీన్ ,మండల ప్రచార కమిటీ అధ్యక్షులు మద్దాల శ్రీనివాస్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు , బిసి సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు ,సర్పంచ్ గంటా విజేత నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు , పెన్మెత్స రామరాజు , పోలినాటి సూర్యచంద్రరావు , సింగంశెట్టి శ్రీనివాస్ , ధనుమూరి తాతాజీ , రంభ సుజాత , ఆకుల పండుస్వామి , నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అత్తిలి కి చెందిన జనసేన కార్యకర్తలు వైసీపీ పార్టీ లోకి మంత్రి కారుమూరి సమక్షంలో చేరారు. వారికీ మంత్రి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.

# మహిళ గర్భం నుంచి ఐదు కిలోల కణితి తొలగింపు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జీలుగుమిల్లి మ ండలం స్వర్ణవారిగూడెం గ్రామానికి చెందిన స్వప్న (27) అనే మహిళ కడుపు నొప్పితో బాధపడుతుండటంతో వైద్యులను సంప్రదించగా పరీక్షలు చేయగా కణితి ఉందని గుర్తించారు. దీంతో సోమవారం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ బేబి కమలను సంప్రదించగా, సిబ్బంది సహకారంతో స్వప్న గర్భంలోని ఐదు కిలోల కణితిని తొలగించారు.

# జంగారెడ్డిగూడెంలో స్పందన కార్యక్రమం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం ఏవో ఎం.సోమేశ్వరరావు ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం జరిగింది. డివిజన్‌లోని పలు మండలాల నుంచి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. సీనియర్ జర్నలిస్ట్ కేవీ.రమణారావు తన ఇంటి ముందు ఉన్న డ్రెయినేజీ నుంచి మురుగు నీరు తన ఇంటి ఆవరణలోకి వస్తోందని, సక్రమంగా మురుగు నీరు వెళ్ళేలాగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## విశ్వబ్రాహ్మణ కీర్తి విశిష్ట పురస్కారం అందుకున్న తాతాజీ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంకు చెందిన టీడీపీ నాయకుడు చిట్రోజు తాతాజీ విశ్వబ్రాహ్మణ కీర్తి విశిష్ట పురస్కారాన్ని అందుకున్నారు. నవుడూరు జంక్షన్‌లోని పద్దాల వెంకమ్మ దేవాలయ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారం ప్రదానం చేశారు.

# పవన్ అభిమానుల మెగా వైద్య శిబిరం



భీమవరం టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : భీమవరం మండలం నాగేంద్ర పురం గ్రామంలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ సహకారంతో జె. పి ఫౌండేషన్, భీమవరం పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన జడ్ పి టి సి గుండా జయ ప్రకాష్ నాయుడు, డాక్టర్ చుండూరిసాయిబాబు,మల్లీశ్వరి. ముందుగా వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. పశ్చిమ గోదావరి జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన 15మంది ప్రముఖ డాక్టర్లు నాగేంద్ర పురం, చుట్టు పక్కల నుంచి వచ్చిన ప్రజలందరికి వారికున్న సమస్యలని డాక్టర్లు తెలుసుకుని చెకప్, టెస్టులు చేసి ఐదు వందల మందికి పైగా ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. అలాగే కంటి పరీక్షలు చేసి కళ్ళ జోళ్ళుకూడ ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రముఖ డాక్టర్స్ అందరని, గుండా జయ ప్రకాష్ నాయుడు సన్మానించి మెమోంట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో. గుద్దటి త్రిమూర్తులు. నాగిడి శ్యామ్. భీమవరం చిరంజీవి ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు చల్లా రాము. పోకల కిషోర్. గొల్లవాని తిప్ప ఎం పి టి సి తాత పూడి రాంబాబు, జాడ చిన్నా,గంటా ప్రదీప్. గంధం భరత్. సాయి. ప్రసాద్. సిద్దు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ ఓటుహక్కు సద్వినియోగం వల్లే సాధ్యం :కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

భీమవరం ఫిబ్రవరి 26 ప్రశభాతవార్త :ప్రజాస్వామ్యం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ పిలుపునిచ్చారు.. సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరం నందు స్వీప్ నోడల్ అధికారి జి.సి. హెచ్ ప్రభాకరరావు స్వీప్ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



ఓటు హక్కు వినియోగం ద్వారా ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని, దీనికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం అన్నారు. గత ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 82 శాతం ఓటింగ్ నమోదయిందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 95 శాతం పైబడి నమోదుకు అన్ని విధాల ప్రచార కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్స్, దివ్యాంగులు ఓటర్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఓటు అనేది స్వచ్ఛందంగా వేసేదని ఇందుకు ఎవరి సహాయం అవసరం లేదనేది గుర్తించాలన్నారు. ప్రలోభాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తే అది వారి తల్లిదండ్రుల వరకు కచ్చితంగా చేరుతుందన్నారు. ఓటు నమోదుకు ఎంత ప్రాముఖ్యత ఉందో, అలాగే ఓటును వినియోగించుకుని పరిపూర్ణం చేయాలన్నారు. ఓటు హక్కు ద్వారానే సరైన వ్యక్తులను ఎన్నుకోగలమని, అప్పుడే ఆ ప్రాంతాలు గణనీయంగా అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాదుర్, స్వీప్ నోడల్ అధికారి జి.సి. హెచ్ ప్రభాకర్ రావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు




గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 26: రాబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేలా సదుపాయాలు ఏర్పాటు చేయాలని గణపవరం మండలం వ్యవసాయ అధికారి, సెక్టోరియల అధికారి యర్రం శెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్ అన్నారు. సోమవారం గణపవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గ్రామపంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్, చిన రామచంద్రపురం, జగన్నాధపురం, యు పి స్కూల్ నందు గల 8 పోలింగ్ బూతులను సందర్శించి ఎన్నికలు నిర్వహణకు వీలుగా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నిడమర్రు సిఐ, సెక్టోరియల ఆఫీసర్ యం. వి. సుభాష్, గణపవరం ఎస్ ఐ వేముల వెంకేశ్వరారావు,సెక్టోరియల పోలీస్ అధికారి బి. శ్రీనివాస్, గణపవరం గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రేడ్1 దార్ల శివరాం ప్రసాద్, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో పాలకొల్లులో వైకాపా జెండా ఎగరాలి



పోడూరు, ఫిబ్రవరి–26, ప్రభాతవార్త: పోడూరు మండలం పెనుమదం గ్రామం లో సోమవారం మండల వైకాపా కన్వీనర్ పితాని సత్యనారాయణ(చిన్న ) ఆధ్వర్యంలో వైకాపా మండల స్థాయి సమావేశానికి పాలకొల్లు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడాల మాట్లాడుతూ మండలం నాయకులు, కార్యకర్తలు వచ్చే 2024 ఎన్నికలు లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జగనన్న ఎన్నికలకు ముందు ఏదైతే హామీలు ఇచ్చారో పేదలకు పక్కా ఇల్లు, మరియు ఇళ్ల స్థలాలు, అక్కా చెల్లెమ్మలకు జగనన్న ఆసరా, విద్యార్థులకు అమ్మ ఒడి, ప్రతి గ్రామాల్లోనూ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికి చెందుతుందన్నారు. వచ్చే ఎన్నికలలో మరోసారి వైకాపాను గెలిపించుకొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జిల్లా మండలం గ్రామ నాయకులు మహిళా నాయకులు సోషల్ మీడియా కన్వీనర్లు గ్రామ పెద్దలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజాపంథా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



వేలేరుపాడు,ఫిబ్రవరి 26 ప్రభాత వార్త:: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా యూనిటీ మహాసభ మార్చి. 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరుగుతున్న సందర్భంగా జాతీయ మహాసభల విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన ప్రజాపంద జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 100 ద్విచక్ర వాహనాలతో మేడేపల్లి నుంచి కోయిదా వరకు బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వేలేరుపాడు అంబేద్కర్ సెంటర్లో జరిగిన సభలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు,గడ్ల ముత్యాలరావు,చంద్రరావు మాట్లాడుతూ భారతదేశంలో విప్లవోద్యమం ముందుకు పోవడానికి మూడు పార్టీలు ఏకమై విప్లవోద్యాన్ని నిర్మించడానికి పూనుకున్నాయని ఇది సమాజానికి ముఖ్యంగా పేద ప్రజలకు ఎంతో అవసరమని ఇప్పుడున్న పరిస్థితులలో దోపిడీదారులను పెట్టుబడిదారులను కార్పోరేట్ శక్తులను సామ్రాజ్యవాదులను మతోన్మాదులను పాలకవర్గాల్లో పెరుగుతున్న అవినీతిని అరికట్టి సమ సమాజాన్ని స్థాపించి పేదల ప్రజల రాజ్యం తీసుకురావడానికి సిపిఎంఎల్ ప్రజాపందా ద్వారా జరగబోయే జాతీయ మహాసభలకు యువకులు మహిళలు రైతులు కార్మికులు అందరూ పాల్గొని సభలను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో ఎంపిటిసి కరటం రత్తమ్మ సర్పంచ్ సోడె విజయ మేడేపల్లి సర్పంచ్ కతం రాంబాబు పార్టీ మండల నాయకులు మద్దిగట్ల ఆశ లక్ష్మయ్య మడకం నాగేశ్వరావు పార్టీ డివిజన్ నాయకులు కట్టడం వీరాస్వామి కరట ముత్యాలరావు అరుణోదయ నాయకులు ఊకె రవి కారం భాస్కర్ మడకం ప్రకాష్ రవా వెంకటేష్, గడ్డాల రమణ తదితరులు పాల్గొన్నారు

## మార్చి 3న జరిగే పల్స్ పోలియో విజయవంతం చేయాలి



గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 26: మార్చి మూడవ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమం మండలంలో విజయవంతం చేయాలని తహసిల్దార్ వై రాంబాబు అన్నారు. సోమవారం గణపవరం తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి ఎం ఎస్ ప్రభాకరరావు గణపవరం పి హెచ్ సి డాక్టర్ పి సి హెచ్ ఆర్ సంతోష్ నాయుడు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వయసుగల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడానికి గ్రామ సచివాలయ సిబ్బంది అందరూ సహకరించాలని వారు కోరారు. మండలంలో4044 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారని వారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జె విల్సన్ బాబు గణపవరం ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## నాయుడు శీను కుటుంబాన్ని పరామర్శించిన జనసేన ధర్మరాజు.



గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 26: గణపవరం మండలం ఎ గోపవరం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకుడు నాయుడు రామచంద్రరావు కుమారుడు నాయుడు శ్రీనివాసరావు ఇటీవల కాలంలో హార్ట్ఎటాక్ కారణంగా మరణించటం జరిగింది. సోమవారం వారి కుటుంబ సభ్యుల్ని కలిసి పరామర్శించిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు, ఆయనతో పాటు జనసేన నాయకులు తోట శ్రీను, గ్రామ అధ్యక్షులు నాయుడు ప్రభాకర్, గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రంగరాజును కలసిన డిటిడిసి బాబు




పోడూరు, ఫిబ్రవరి–26, ప్రభాతవార్త: మండలంలోని తూర్పు పాలెం కార్యాలయం నందు ఆచంట శాసనసభ సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజును పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన శ్రీ పెనుమత్స వెంకట వెంకట సత్య సూర్యనారాయణ రాజు (డిటిడిసి బాబు) మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు ఆనంద్ ప్రకాష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజును కలిసిన కేశవ స్వామి పాలకవర్గ సభ్యులు



పోడూరు, ఫిబ్రవరి–26, ప్రభాతవార్త: పెనుగొండ మండలం కొటాలపర్రు గ్రామంలో శ్రీ కేశవ స్వామి ఆలయ నూతన పాలకవర్గ సభ్యులు మండలంలోని తూర్పు పాలెం క్యాంప్ కార్యాలయంలో ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాథరాజు మాట్లాడుతూ నూతన ఆలయ కార్యవర్గం ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

## రామేశ్వర స్వామి దేవస్థానం కార్యవర్గం ప్రమాణా స్వీకారం



పోడూరు(ఆచంట ),ఫిబ్రవరి–26, ప్రభాతవార్త: ఆచంట శ్రీ రామేశ్వర స్వామి వారి దేవస్థాన ఆలయ చైర్మన్ గా బి విద్యాసాగర్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాథరాజు మాట్లాడుతూ శ్రీ రామేశ్వర స్వామి వారి ఆలయం జిల్లాలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన దేవాలయమని అన్నారు. ధర్మకర్తల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆలయం వద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, సిబ్బంది, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వీర బ్రహ్మేంద్ర స్వామిఆలయ ప్రతిష్ఠ

## - పూజ కార్యక్రమంలో పాల్గొన్న విప్ గ్రంధి



భీమవరం టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : రాయలంలో మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి నూతన దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 11.39 నిమిషాలకు సంప్రదాయ బద్దంగా వేద మంత్రాలతో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దైవారాధనతోనే మించిన భక్తి మరొకటి లేదని, దేవాలయాలు ధ్వజ స్తంభాలు గ్రామాలు పట్టణాల శాంతిని కోరుకుంటాయని అన్నారు. సంప్రదాయ బద్దంగా ఈ ప్రాంతంలో భక్తజన సందోహం మధ్య మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి నూతన దేవాలయ ప్రతిష్ఠ జరగడం గొప్ప విశేషమని అన్నారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. వందలాది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో తోట బోగయ్య, చినిమిల్లి వెంకట రాయుడు, చినిమిల్లి శ్రీనివాస్, కోళ్ల రామచంద్రరావు, తిరుమాని ఏడుకొండలు, చిప్పాడ ఈశ్వర పాండు రంగ విఠలచార్యులు, శివకాశీ, చిప్పాడ శ్రీనివాస్, కొమ్మూజు శివ శ్రీను, కొమ్మూజు విజేశ్వరరావు, అరిపాక రాంబాబు, పూడి మల్లేశ్వరరావు, విరాట్ విశ్వకర్మ యూత్ సభ్యులు, విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుకు ఆహ్వానం



పెనుమంట్ర, ఫిబ్రవరి–26, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు లోని 28వ తేదీన జరిగే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన శిలా విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజుని ప్రత్యేక ఆహ్వానితులుగా దేవస్థాన కమిటీ సోమవారం ఆహ్వానించింది.

## పేకాట స్థావరం పై పోలీసులు దాడి

వేలేరుపాడు:ప్రభాత వార్త : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలో పేకాట నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో పేకాట స్థావరంపై కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో 27,500/రూపాయలు పోలీసులు స్వాధీనం చేసుకుని ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు.

## ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ




భీమవరం టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ మాట్లాడుతూ మార్చి 18 నుండి మార్చి 30 మధ్య నిర్దేశించిన తేదీలలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 21,341 మంది, గత పరీక్షల్లో తప్పిన వారు 6,085 మంది మొత్తం 27,426 మంది పరీక్షలు హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే ఓపెన్ స్కూల్ ద్వారా నిర్వహించే ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ మార్చి 18 నుండి మార్చి 27 వరకు మధ్యాహ్నం 2.30 గం.ల నుండి సాయంత్రం 5.30 గంటల వరక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్సి 997 మంది, ఇంటర్మీడియట్ 1,890 మంది మొత్తం 2,887 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈనెల 27 నుండి టెట్ పరీక్షలు అనంతరం ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి పరీక్షలు నిర్వహించనున్నందున అన్ని రకాల పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణానికి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షలు సమయానికి అనుగుణంగా ఆయారూట్లలో బస్సులను తిప్పేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్.ఏం ను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులను ముందుగానే పరిశీలించుకుని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్. అప్పారావు, డియస్పి వి.నారాయణస్వామి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాధికారులు ప్రతి శుక్రవారం ప్రజలకు అందుబాటులో ఉండాలి : కలెక్టర్ ఆదేశం
### -అధికారులకు సర్క్యులర్ జారీచేసిన కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలోని ఆయా శాఖలపరంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తమ కార్యాలయాల్లో అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. ఈ మేరకు జిల్లా అధికారులకు సోమవారం సర్క్యులర్ ను జారీచేశారు. సంబంధిత ప్రజల నుంచి స్వీకరించిన వినతులకు పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక రిజిష్టర్ ను నిర్వహించాలన్నారు. సంబంధిత వినతులపై తీసుకున్న చర్యల నివేదికను ప్రతి సోమవారం నిర్వహించే జగనన్న స్పందన కార్యక్రమంలో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏ ఒక్కరూ ఈ విషయంలో ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం లేకుండా సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు.

## బ్యాంకింగ్ సేవలపై అవగాహనకల్పించాలి :జె. సి.రామ్సుందర రెడ్డి




భీమవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో బ్యాంకింగ్ సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి తెలిపారు.ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన మూడు రకాల వాల్ పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరం నందు జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల లబ్ధిని నిరుపేదల బ్యాంకు ఖాతాలో జమ చేయుటలో బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు, చిన్న చిన్న వ్యాపారులకు, రైతులకు రుణాలు ఇచ్చుటలో బ్యాంకు అధికారులు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని జిల్లా జాయింటు కలెక్టరు సూచించారు. అవగాహన కార్యక్రమాలు ఈ నెల 26 వ తేదీ నుండి మార్చి 01 వ తేదీ వరకు వారంరోజులు పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకులలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో 8, 9,10 చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులుకు వ్యాస రచన పోటీలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించి, మొదటి,రెండవ, మూడవ స్థాయి సాధించిన వారికి 4, 3, 2 వేలు చొప్పున మరియు ఇద్దరికి 500 రూపాయలు చొప్పున ప్రోత్యాహక నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కళాశాల్లో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు క్రాస్ వర్డ్ (పదవిన్యాసం) పోటీలు నిర్వహించి వారికి కూడా 4, 3, 2 వేలు చొప్పున, ఇద్దరికీ ప్రోత్సాహక 500 రూపాయలు చొప్పున నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు అందచేయబడునని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్. అప్పారావు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు ఏ. నాగేంద్ర ప్రసాదు, డియస్పి వి.నారాయణస్వామి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు పోలియో చుక్కలు నూరేళ్లు రక్ష :డి ఎం హెచ్ ఓ మహేశ్వరరావు

భీమవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : రెండు పోలియో చుక్కలు నిండు నూరేళ్ల రక్ష అని, పల్స్ పోలియోను అన్ని శాఖల సమన్వయముతో విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. మహేశ్వర రావు అన్నారు. మార్చి నెల 3 వ తేది ఆదివారమున జిల్లాలో జరిగే పల్స్ పోలియో పై ఇతర వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు, పర్యవేక్షకులకు మరియు క్రింది స్థాయి సిబ్బందికి ఇప్పటికే శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినదని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలియో నిర్మూలన సాధ్యమన్నారు. తొలి రోజు పోలియో చుక్కలు పొందని పిల్లల కోసం 4 మరియు 5 వ తేదీలలో సిబ్బంది ఇంటింటికి వెళ్ళి పోలియో చుక్కలు వేయాలన్నారు. తొలిరోజునే నూరు శాతం లక్ష్యం దిశగా సిబ్బంది కృషి చేయాలని చెప్పారు. జిల్లాలో 5 సం' లోపు పిల్లలు 1, 85953 మంది వున్నారని వీరికోసం 1315 పోలియో బూతులను అందులో 45 మొబైలు బూతులు మరియు 34 ట్రాన్సిస్ట్ బూతులను ఏర్పాటు చేశామన్నారు. 5260 మంది వాక్సినేటర్లను సిద్ధంగా ఉంచామన్నారు. జిల్లాలో 181 రూట్లకు గాను ఒక్కొక్క వాహనాన్ని ఏర్పాటుచేశామన్నారు. గత ఏడాది 99.91 శాతం వాక్సినేషన్ ప్రక్రియ పూర్తి చేశామని, ఈ ఏడాది నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని తమ అర్హులైన పిల్లలకు ఉపయోగించుకొని వారి బంగారు ఆరోగ్య జీవితానికి బాట వేయాలని కోరారు.

## తెన్నేటి మాస్టారుకు గురుబ్రహ్మ అవార్డు



పాలకోడేరు– ప్రభాతవార్త : కవి, రచయిత , పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మాస్టారు అక్షర కిరీటి తెన్నేటి మాస్టారు కు గురు బ్రహ్మ అవార్డు లభించింది . హైదరాబాద్ కు చెందిన ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వారి 19 వ వార్షికోత్సవ వేడుకలందు వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన పలువురిని సన్మానించినది. ఈ సందర్భంగా అక్షర కిరీటి తెన్నేటి మాస్టారు తెలుగు భాష కు చేసిన, చేస్తున్న కృషిని గుర్తించి ప్రోత్సాహిస్తూ గురు బ్రహ్మ అవార్డు 2024 ను రిటైర్డ్ హైకోర్టు జడ్జి తెలంగాణ మానవ హక్కుల సంఘం మాజీ ఛైర్మన్ డాక్టర్ జి.చంద్రయ్య సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ లయన్ సూర్యనారాయణ మాస్టారు, దైవజ్ఞ శర్మ, మందాడి కృష్ణారెడ్డి తదితరులు తెన్నేటి మాస్టారు కు ఇచ్చి సన్మానించినారు. ఈ సందర్భంగా తెన్నేటి మాస్టారు మాట్లాడుతూ వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన పలువురిని సన్మానించడం అందులో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారిని గౌరవించడం ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వారి ఉత్తమ సౌజన్యమన్నారు. ఈ స్ఫూర్తితో మరింతగా తెలుగు భాష కు తనవంతు కృషి చేస్తానన్నారు. గురు బ్రహ్మ అవార్డు అందుకున్న తెన్నేటి మాస్టారు ను రుద్రరాజు ఫౌండేషన్ ఛైర్మన్ ఆర్వీయస్ రాజు, మన వంశం ఎడ్మిన్ మణిధర్, శ్రీ శ్రీ కళా వేదిక పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు యండపల్లి పాండురంగ ఆచార్యులు , ఐక్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు యలమర్తి శ్రీనివాసాచార్యులు, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి తులసీ ప్రదీప్, గోదావరి సాహితీ ప్రభ కార్యదర్శి రమా ప్రతిభ, పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ బాబు తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

## ఏలూరులో జరగబోయే బూత్ స్థాయి సమ్మేళనానికి వస్తున్న కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 26.....పాలెం మండలంలో రేపు ఏలూరులో జరగబోయే బూత్ స్థాయి సమ్మేళనం కి వస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి వర్యులు రాజ్నాథ్ సింగ్ వస్తున్నారు ఏలూరు బూత్ స్థాయి సమ్మేళనం కి అందర్నీ ఆహ్వానించడం జరిగినది, ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్, తపన ఫౌండేషన్ ప్రతినిధులు మరీదు గంగ బాబు ,పరస కిషోర్ ,తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఆరేటర్ ఛాంపియన్ ఏ జాహ్నవి!





భీమవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ఎస్ ఆర్ కె ఆర్ టోస్ట్ మాస్టర్స్, లాంగ్వేజ్ లాంగ్వేజ్ నెక్స్ట్ క్లబ్బుల ఆధ్వర్యంలో కళాశాల స్థాయిలో జరిగిన ఎస్ ఆర్ కె ఆర్ ఆరేటర్ ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని ఈసీఈ రెండో సంవత్సరం చదువుతున్న ఏ జహ్నవి సాధించారు. సోమవారం జరిగిన బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మీ మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టు నుండి పలు ధఫ్ఫాలుగా పోటీలు నిర్వహించగా సోమవారం జరిగిన ఫైనల్స్ లో ముగ్గురు విజేతలుగా నిలిచారని ఆమె పేర్కొన్నారు. విజేతలకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చేతుల మీదగా బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి విజేత జాహ్నవికి 5వేల రూపాయల నగదు బహుమతి అందించారు. రెండవ స్థానం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ మూడో సంవత్సరం విద్యార్థి సిహెచ్ శ్రీధర్ శ్యామ్ కు లభించగా ఆయనకు మూడు వేల రూపాయల నగదు బహుమతి అందించారు. మూడవ స్థానం ఐటి థర్డ్ ఇయర్ విద్యార్థి కే హాశ్వంత్ కుమార్ కు లభించింది ఇతనికి 2000 రూపాయలు నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష చదవడం రాయటమే కాకుండా చక్కని ఉచ్చారణలో కూడా మంచి ప్రావీణ్యం సంపాదిస్తే అంతర్జాతీయ స్థాయి అవకాశాలు అందుకోగలరని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ గత ఏడాది జాతీయ స్థాయిలో జరిగిన మాస్టర్ ఆరేటర్ ఛాంపియన్ షిప్ లో విజేతగా తమ కళాశాల విద్యార్థిని ఆముదాలపల్లి జయ శ్రీ విజయం సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించారని, ఆమెను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే సీజన్లో కూడా తమ కళాశాలకు మరింత ఖ్యాతి తీసుకురావాలని విద్యార్థినీ విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మీ మాట్లాడుతూ తమ కళాశాల స్థాయిలో ఎస్ ఆర్ కె ఆర్ ఆరేటర్ ఛాంపియన్షిప్ పోటీలు గత ఆగస్టులో ప్రారంభించినట్లు చెప్పారు, 300 మంది విద్యార్థిని విద్యార్థులు నమోదు కాగా వివిధ దశల్లో పోటీలు నిర్వహించగా ఫైనల్ కు చేరుకున్న 12 మందిలో ఈ ముగ్గురు విజయం సాధించారని తెలిపారు. మొదటి బహుమతి విజేత జాహ్నవి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా తాను ఇంగ్లీష్ ఎలా మాట్లాడాలి అనే అంశంపై యూట్యూబ్ లెసన్స్ నేర్చుకోవడం ఈ విజయం సాధించగలిగాను అని చెప్పారు. ఈ సందర్భంగా ఆమెను ప్రిన్సిపల్ ,డైరెక్టర్, స్టాఫ్, సహచర విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ కె ఆరేటర్ ఛాంపియన్ షిప్ ప్రోగ్రామ్ కన్వీనర్ ఎం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలపై వేగంగా పరిష్కారం చూపాలి :కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ



భీమవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : స్పందన అర్జీలకు వేగంగా స్పందించి చక్కటి పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేటులోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా స్థాయి జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలి స్పందన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తూ ఫిర్యాదు దారులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజల నుండి అందే విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత పరిష్కార విధానంపై ప్రజలు సంతృప్తి చెందని కారణంగా ధరఖాస్తులు రీఓపెన్ అవుతున్నాయన్నారు. స్పందన ధరఖాస్తులు రీ ఓపెన్ కాని రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.ధరఖాస్తులు పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు అర్జీదారులకు నాణ్యతగల పరిష్కార ఎండార్స్ మెంటు అందజేయాలని, అప్పుడే ప్రజలకు మంచి సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ అధికారులకు సూచించారు. ఈ రోజు స్పందన కార్యక్రమంలో 237 అర్జీలు అందాయి, వాటిలో కొన్ని ఇలా ఉన్నాయిలి. పి.సత్యనారాయణ రాజు గణపవరం మండలం అర్ధవరం గ్రామ నివాసి. మాకు పర్మిషన్ పొందిన అక్వా సాగు ఉంది. కుటుంబ సభ్యుల పంపకానికి కోసం ధ్రువపత్రం దరఖాస్తు చేశాను, మండల మత్స్య శాఖ అధికారి కాలయాపన చేస్తున్నారు గాని ధ్రువపత్రం మంజూరు చేయడం లేదు. కుసుమే రాణి ఆచంట మండలం వల్లూరు గ్రామ నివాసి. ప్రభుత్వ సాయంతో ఇంటి నిర్మాణం చేసుకుంటున్నాము. కాస్త బిల్లులు సొమ్ము మంజూరు చేస్తే ఇంటిని త్వరగా కట్టుకోగలమని కోరారు. పాలపర్తి జయరాజు భీమవరం పురపాలక సంఘం పరిధి చినపేట నివాసి. మానసిక వికలాంగుల పెన్షను మంజూరు చేయాలని కోరారు. పంతం ఆంజనేయులు భీమవరం పురపాలక సంఘం పరిధి నివాసి. నా ఇల్లు నా కొడుకు ఆక్రమించుకున్నాడు.తిరిగి ఆ ఇల్లు నాకు ఇప్పించాలని కోరారు. స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి. శివనారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్. అప్పారావు, డియస్పి వి.నారాయణస్వామి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలి
### - బ్రాహ్మణ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ రామ్



భీమవరం టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :ప్రశ్నించే వారి మీద కేసులు పెట్టడం మాట వినకపోతే అరెస్టులు జయించడం అంటే దుర్మార్గ చర్యలు ప్రభుత్వంలో సహజంగా మారాయని ఈ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలని తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చిరామ్ ప్రసాద్ పేర్కొన్నారు. భీమవరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కైంకర్యాలు జరగడం లేదు అన్న ఒక్క మాటకు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు రమణ దీక్షితులపై కక్షగట్టి కేసులు పెట్టి వేధిస్తున్నారని, చివరికి ఆయనే తలగి క్షమాపణ చెప్పే పరిస్థితి రావడం గర్హనీయమని, ఇటువంటి చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో లేని పింక్ డైమండ్ ని సృష్టించి సాక్షాత్తు ముఖ్యమంత్రిని అవమానించేలా మాట్లాడినా కూడా బ్రాహ్మణ ఇచ్చేసి చంద్రబాబునాయుడు వారిపై ఎటువంటి చర్య తీసుకోకుండా విడిచిపెట్టారని, గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసం బ్రాహ్మణులందరూ గ్రహించాలని అర్చకులు పురోహితులు, బ్రాహ్మణులు బ్రాహ్మణ ఉద్యోగులపై జరుగుతున్నటువంటి దాడులను ఖండించి వచ్చే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి తగిలిన బుద్ధి చెప్పి తెలుగుదేశం పార్టీకి అధికారాన్ని అప్పజెప్పడానికి ప్రతి ఒక్కడు సైనికుల్లా కృషి చేయాలని ఆయన కోరారు. గునుపూడి శ్రీవిద్య గణపతి ఆలయంలో విద్యార్థులకు ప్రతిరోజు ట్యుషన్ చెప్పడం ప్రతి శనివారం ఆదివారం సంగీతం భరత నాట్యం నేర్పించే క్లాసులు వారి ఆర్థిక సహాయం ప్రారంభించారు. సమావేశంలో నర్సాపూర్ పార్లమెంట్ కన్వీనర్ చెరుకుపల్లి సంతోష్ కుమార్ భీమవరం, తణుకు నియోజకవర్గం వేలూరు శ్రీధర్ శర్మ, చుండూరి శేషాద్రి, బేతనభట్ల సుబ్బులు, ఉండి సమన్వయకర్త కోళ్లపర్తి హరికృష్ణ, బేతనభట్ల పద్మ, తదితరులు పాల్గొన్నారు

### సంతృప్తికరమైన రీతిలో అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్ వెంకటేష్

## జగనన్నకు చెబుదాం-స్పందనలో 218 అర్జీలు స్వీకరణ



ప్రభాతవార్త-ఏలూరు : జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమంలో అందిన ధరఖాస్తులకు నాణ్యతగా పరిష్కారం చూపించడంతో పాటు సకాలంలో అర్జీలను పరిష్కరించడం ధ్యేయంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డిఆర్ఓ పుష్పమణి, హౌసింగ్ పిడి కె.రవికుమార్, డిఆర్డిఏ పిడి డా. ఆర్.విజయరాజు, సమగ్ర శిక్షా అభియాన్ పివో బి. సోమశేఖర్, ఆర్డివో ఎన్ఎస్ కె.ఖాజావలిలతో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 218 అర్జీలు అందాయన్నారు. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా గడువులోపల పరిష్కరించాలని ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత పరష్కార విధానంపై ప్రజలు సంతృప్తి చెందని కారణంగా ధరఖాస్తులు రీఓపెన్ అవతున్నాయన్నారు. స్పందన ధరఖాస్తులు రీ–ఓపెన్ కాని రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులకు నాణ్యత గల పరిష్కార ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ తెలిపారు. కొయ్యలగూడెం మండలం పొంగులూరుకు నాగేశ్వరరావు తమ భూమిని రీ సర్వే చేయించి హద్దులు కేటాయించాలని అర్జీ అందజేశారు. చింతలపూడి మండలంకు చెందిన వెంకటేశ్వరరావు తమ భూమి ఆన్ లైన్ అవ్వడం లేదని అన్ లైన్లో వచ్చేలాగా చేయుమని కోరుతూ అర్జీ అందజేశారు. భోగాపురంకు చెందిన నవ్య జగనన్న కాలనీలో తమ ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తమ పేరు కనిపించడంలేదని కావున ఆన్ లైన్లో తమ పేరు వచ్చేలాగా చేయాలని అర్జీ అందజేశారు. బుట్టాయిగూడెం మండలం బండార్లగూడెంకు చెందిన రాంబాబు తమ భూమిని గంగరాజు అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించాడని కావున విచారణ, సర్వే చేపట్టి తమ భూమిని తమకు అప్పగించవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ-జనసేన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం – జనసేన పార్టీల విజయం కోసం రెండు పార్టీల నాయకులు, శ్రేణులు కృషి చేయాలని పలువురు టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక ఆలపాటి గంగాభవానీ కళ్యాణ మండపంలో చింతలపూడి నియోజకవర్గం నుంచి టీడీపీ – జనసేన అభ్యర్థిగా ఎంపికైన సొంగా రోషన్‌కుమార్ పరిచయ కార్యక్రమం పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో టీడీపీ పరిశీలకుడు కోళ్ళ నాగేశ్వరరావు, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చింతలపూడి టీడీపీ అభ్యర్థి రోషన్‌కుమార్‌ను, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి గోరుముచ్చు గోపాల్ యాదవ్‌లను అధిక మెజార్టీతో గెలిపించి, చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని కోరారు. చింతలపూడి అభ్యర్థి రోషన్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం తాను జంగారెడ్డిగూడెలో ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు ఉండి ప్రజల సమస్యలను, పార్టీ కార్యక్రమాలు అమలుచేయడానికి అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. ఈ నెల 28న తాడేపల్లిగూడెంలో జరగనున్న చంద్రబాబు, పవన్‌ల బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి 10 వేల మంది హాజరవుతున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు విభేదాలు విస్మరించి పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలన్నారు. సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, టీడీపీ నాయకులు పెనుమర్తి రామ్‌కుమార్, మండవ లక్ష్మణరావు, షేక్ ముస్తఫా, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, పరిమి సత్తిపండు, పాతూరి అంబేద్కర్, తూటికుంట రాము, కరుటూరి రమాదేవి తదితరులు మాట్లాడారు. సభ మధ్యలో కొద్దిసేపు గందరగోళం జరగగా, నాయకులు మండవ లక్ష్మణరావు తదితరులు సర్ది చెప్పి సభను కొనసాగించడానికి కృషి చేశారు. ఏలూరు ఎం.పీ అభ్యర్థి గోపాల్ యాదవ్ ప్రసంగించారు. పలువురు టీడీపీ పార్టీలో సభ్యత్వం స్వీకరించారు.

## జగన్‌మోసపురెడ్డిని ఇంటికి పంపాలి
### - టీడీపీ నాయకులు సొంగా రోషన్‌కుమార్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తనను చింతలపూడి ఎస్సీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు చంద్రబాబు నాయుడకు సొంగా రోషన్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం సాయంత్రం జంగారెడ్డిగూడెం రోషన్‌కుమార్ విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌ను జగన్‌మోసపురెడ్డిగా రోషన్ అభివర్ణించారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలు చేస్తానని హామీనిచ్చి, మద్యాన్ని అధిక ధరలకుఅమ్ముతూ ప్రజల సొమ్మును అపహరిస్తున్నారని ఆరోపించారు. మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్‌ను తరలిస్తున్నారు. కల్తీ మద్యం వలన రాష్ట్రంలో వేలాది మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. జగన్ మోసపురెడ్డిని ఇంటికి పంపించడానికి మనమంతా సిద్ధంగా ఉండాలన్నారు. జంగారెడ్డిగూడెం కల్తీ మద్యంతో మృతి చెందిన కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చేసి చంద్రబాబు ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. విలేఖరుల సమావేశంలో టీడీపీ నాయకులు చెరుకూరి శ్రీధర్, రావూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిరీస్ స్వీప్‌చేసిన టీమిండియా



## 192 పరుగుల టార్గెట్ ఛేదించి 3-1తో ఐదు టెస్టుల సిరీస్

**రాంచి:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా కైవసంచేసుకుంది. నాలుగో టెస్టులో 192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యం ఛేదించింది. విజయానికి మరో 70 పరుగులు అవసరమైన దశలో ఐదు వికెట్లు కోల్పోయిన భారత్‌ను శుభ్‌మన్‌గిల్, ధ్రువ్‌జురెల్‌ను ఆదుకున్నారు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి జట్టుకు విజయం అందించారు. దీనితో ఐదు మ్యాచ్‌లు సిరీస్‌లో భారత్ నాలుగు మ్యాచ్‌లు ముగిసేస రికి 3-1తో ఆధిక్యంలో నిలిచింది. చివరి మ్యాచ్‌లో భారత్ గెలిచినా, ఓడినా, డ్రాచేసుకున్నా సిరీస్ వశమైనట్లే. నాలుగో టెస్టులో బాధ్యతాయుతంగా ఆడిజట్టు విజయంలో కీలకపాత్రపోషించినయ ఉవవ ఆటగాడు వికెట్‌కీపర్‌ధ్రువ్ జురేల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఓవర్‌నైట్ స్కోరు 40 తో నాలుగోరోజు ఆటప్రారంభించిన టీమిండియా ఒకదశలో 84/0తో నిలిచింది. స్వల్ప వ్యవధిలో రోహిత్‌శర్మ 55, యశస్విజైస్వాల్ 37, రజత్‌పటీదార్, రవీంద్రజడేజా నాలుగు, సర్ఫరాజ్‌ఖాన్‌లు పరుగులే లేకుండా ఔట్ కావడంతో 120 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. స్పెషలిస్టు బ్యాటర్లు శుభ్‌మన్‌గిల్; ధ్రువ్ జురెల్‌లు మాత్రమే ఉన్నారు.

దీనితో వీరిద్దరిన ఔట్‌చేసి మ్యాచ్ లాగేయాలని ఇంగ్లండ్ చూసింది. కానీ ఇంగ్లండ్ స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జోడీ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. అబేధ్యమైన ఆరవ వికెట్‌కు 72 పరుగులుజోడించిన ఈ యంగ్ బ్యాటర్లు టీమిండియాకు సిరీస్ విజయాన్ని అందించారు. శుభ్‌మన్‌గిల్ 52, ధ్రువ్‌ఝురెల్ 39పరుగులతోనాటౌట్‌లు గా నిలిచారు. సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టుమార్చి ఏడునుంచి ధర్మశాల వేదికగా జరుగుతుంది. ఇప్పటికే సిరీస్‌లో భారత్ 3-1తో ఆధిక్యంలో ఉంది. దీనితో ఆమ్యాచ్‌ఫలితంతో సంబంధంలేకుండా సిరీస్‌ను టీమిండియా దక్కించుకుంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్‌ఖ్సు 353 ఆలౌట్, భారత్ తొలి ఇన్నింగ్స్ 307 ఆలౌట్, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 145కే ఆలౌట్‌కాగా భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు నష్టానికి 192 పరుగులచేసి టార్గెట్‌ఛేదించి సిరీస్ గెలిచింది.



## ప్రొఫెషనల్ క్రికెట్‌లోకి పాండ్యా రీఎంట్రీ!

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ సందర్భంగా గాయపడిన టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యా నాలుగునెలల విరామం తర్వాత మళ్లీ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్నాడు. ఐపిఎల్ 2024 ఆరంభానికి ముందు ఆతడు ముంబై వేదికగా జరుగుతున్న డివై పాటిల్ టి20 కప్ 2024లో రీఎంట్రీ ఇచ్చాడు. వన్డే వరల్డ్‌కప్‌లో పూణే వేదికగా బంగ్లాతోజరిగిన మ్యాచ్‌లో బౌలింగ్‌చేస్తూ కాలికి గాయమైన హార్ధిక్ కీలక సిరీస్‌లన్నింటికీ దూరం అయ్యాడు. ఎడమ కాలిమడమకు గాయం కావడంతో కొన్నాళ్లు విశ్రాంతి తీసుకున్న పాండ్యా కొద్దిరోజులపాటు బరోడాలోని కిరణ్‌మోరే అకాడమీలో శిక్షణ తీసుకన్నాడు. అక్కడ అన్న కృనాల్ పాండ్య,ఇషాన్ కిషన్‌లతో కలిసిశిక్షణ పొందాడు. బెంగళూరులోని ఎన్సీలో చేరి రిషబ్ పంత్‌తోకలిసి వార్మప్ మ్యాచ్‌లు ఆడాడు. జాతీయ జట్టులోకి రావాలన్నా, ఐపిఎల్‌లు ఆడాలన్నా దేశవాళీలు తప్పనిసరి అని బిసిసిఐ ఆదేశించడంతో పాండ్యా డీవై పాటిల్ టి20 కప్‌లో ఆడుతున్నాడు. ఈటోర్నీలో రిలయన్స్‌వన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్ధిక్ పాండ్యా టీమ్‌లో తిలక్‌వర్మ, నేహాల్ వధేరా, పియూష్ చావ్లా, ఆకాశ్‌మధ్వాల్, విష్ణువినోద్‌లు ఉన్నారు. వీళ్లంతా ఐపిఎల్‌లోముంబయి ఇండియన్స్‌కు ఆడేవారే. తొలిమ్యాచ్‌లో బిపిసిఎల్‌తో తలపడుతోంది.

## ఆంధ్ర క్రికెట్‌కు ఇకపై ఆడేది లేదు
### -హనుమ విహారి



అమరావతి: ఆంధ్రక్రికెట్ జట్టుకు ఇక భవిష్యత్తులో ఆడబోనని క్రికెటర్ హనుమ విహారి స్పష్టంచేసాడు. క్రికెట్‌లో ఏపీ రాజకీయ నాయకుని జోక్యం ఉందని మనస్తాపం వ్యక్తంచేస్తూ ఇన్‌స్టాలో విహారిపోస్టుచేసాడు. ఆత్మాభిమానం దెబ్బతిన్న చోట ఉండలేనని తెలిపాడు. రాజకీయ నేత కుమారడికోసం నన్ను కెప్టెన్సీ నుంచి తప్పించారని, రంజీ మ్యాచ్ సందర్భంగా 17వ ఆటగాడిపై ఆటపరంగా అరిచాను. ఆతడు నాపై రాజకీయ నేత అయిన తన తండ్రికి చెప్పాడు. ఆయన నాపై చర్యలకోసం ఆంధ్రక్రికెట్ అసోసియేషన్‌పై ఒత్తిడిచేసాడు. ఆ ఒత్తిడితోనే నన్ను కెప్టెన్సీ నుంచి తప్పించారు. వ్యక్తిగతంగా తాను ఎవ్వరినీ ఏమీ అనలేదని ఆన్నాడు. రంజీట్రోఫీలో టైటిల్‌కోసం మేం ఎంతోసపోరాడామని, ఆంధ్ర జట్టుతరపున మరో క్వార్టర్స్ ఓడిపోవడం చాలా బాధగా ఉందని, నేను చేసే ఈపోస్టుతో కొన్ని వాస్తవాలు మీకు చెపుతున్నానని హనుమ విహారి అన్నాడు. బెంగాల్‌తో ఆడిన ఫస్ట్‌మ్యాచ్‌కు నేనే కెప్టెన్‌గాఉన్నానని, మ్యాచ్‌సమయంలో తాను 17వ ఆటగాడిపై అరిచానని దానితో కోపంచెందిన ఆతడి తండ్రి ఎసిఎపై ఒత్తిడి తెచ్చాడని, అందువల్లనే ఎలాంటి తప్పులేకపోయినా కెప్టెన్సీ తొలగించారన్నాడు.



## అంచనాలను మించిన యువ ఆటగాళ్లు
### -రోహిత్

**రాంచి:** యువ ఆటగాళ్లతోకూడిన టీమిండియా టెస్టు సిరీస్‌లో అదరగొట్టింది. దూకుడుమీదున్న ఇంగ్లండ్‌ను నేలకు దించి వరుసవిజయాలు సాధించింది. యశస్విజైస్వాల్ సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్ జురేల్ వంటి యంగ్‌ప్లేయర్లు అంచనాలకు మించి రాణించారు. నాలుగో టెస్టు విజయం అనంతరం రోహిత్‌శర్మ జట్టుకూర్పుగురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసాడు. సీనియర్లు తిరిగి వచ్చినా జట్టు కూర్పుపరంగా ఒత్తిడికి లోనుకాబోమని రోహిత్ అన్నాడు. కఠినమైన టెస్టు సిరీస్‌లో మాప్రదర్శనపట్ల సంతృప్తిగా ఉన్నామని మాకుర్రాళ్లు సత్తా చాటారని, ఇంగ్లండ్‌నుంచి ఎదురైన సవాళ్లను తట్టుకుని గెలవడం చాలా సంతోషంగా ఉందని, మేం ఎలా ఆడాలని అనుకున్నామో అలాగే ఆడామని, కొత్తగా జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు అంచనాలకు మించి రాణించారని, కోచ్‌రాహుల్‌ద్రవిడ్ చేసిందొకటే వాళ్లకు స్వేచ్ఛనిచ్చి వాళ్ల ఆట వాళ్లను ఆడనిచ్చాం. వారు ఒత్తిడికి గురికాకుండాచూసుకోవడమే మా బాధ్యత అనుకున్నానని రోహిత్ అన్నాడు. ధ్రువ్ జురేల్ ఈమ్యాచ్‌ను మావైపు తిప్పాడన్నాడు. గిల్ తిరిగి ఫామ్‌లోకి వచ్చాడని యశస్వి అంచనాలకు మించి రాణించాడని రోహిత్ అన్నాడు. యువ ఆటగాళ్లతో టీమిండియా నిండిపోయింది. కోహ్లి సహా ఇతర సీనియర్లు వచ్చినా మాకేం ఇబ్బందిలేదు. జట్టులో మార్పుల గురించి మాపై ఎలాంటి ఒత్తిడి ఉండదు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగానిర్ణయాలు తీసుకుంటామని చివరి మ్యాచ్‌లో కూడా ఇదే ఉత్సాహంతో బరిలోకి దిగుతామని రోహిత్‌అన్నాడు.

## థాంక్యూ రోహిత్ భయ్యా.. రాహుల్‌సర్!
### -ధ్రువ్‌జురేల్ భావోద్వేగం

**రాంచి:** ఇంగ్లండ్‌తోజ రిగిన టెస్టుసిరీస్‌లో రాంచి టెస్టులో ధ్రువ్‌జురేల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనపై నమ్మకం ఉంచినందుకు కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌లకు ధన్యవాదాలు తెలిపాడు. ఇంగ్లండ్‌తోమూడో టెస్టు సందర్భంగా రాజ్‌కోట్ వేదికగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. వికెట్‌కీపర్ బ్యాటర్‌గా తుదిజట్టులో చోటు దక్కించుకున్న యూపీ ఆటగాడు అరంగేట్రంలోనే



పర్వాలేదనిపించాడు. రాజ్‌కోట్‌లో కీపింగ్ నైపుణ్యంతోపాటు బ్యాటింగ్ మెరుపులనూ చూపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులతో మెరిసి రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ అవసరమే లేకుండా సహచరులు జట్టును గెలిపించారు. అర్ధశతకానికి నాలుగుపరుగుల దూరంలోనిలిచిన ధ్రువ్ నాలుగో టెస్టులోమాత్రం అద్భుతప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 90 పరుగులుసాధించాడు. సెంచరీ చేజారినా అంతకంటే గొప్ప ఇన్నింగ్సే ఆడాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్‌గిల్ 52 నాటౌట్‌తోకలిసి జట్టుకు విజయం తెచ్చాడు. 39 పరుగులతో అజేయంగా నిలిచాడు. తద్వారా టీమిండియాను గెలిపించి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ ఆవార్డు అందుకున్నాడు. ఈసందర్భంగా ఎక్స్ వేదికగా ఆనందం పంచుకుంటూ రోహిత్‌భయ్యా, రాహుల్‌సర్ ఈ కుర్రాడిని నమ్మినందుకు మీకు ధననయవాదాలు అంటూ వాళ్లిద్దరినీ ఆత్మీయంగా ఆలింగనంచేసుకున్న ఫోటోలు పంచుకున్నాడు.ధ్రువ్ జురేల్ తండ్రి కార్గిల్‌యుద్ధంలో పాల్గొన్నారు.

## డబ్ల్యుటిసి రికార్డుల్లో మెరుగుపడిన భారత్



**న్యూఢిల్లీ:** నాలుగో టెస్టులో ఇంగ్లండ్‌ను చిత్తుచేసిన భారత్‌ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023'25 సీజన్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్‌ను సమీపించింది. భారత్‌స్థానంలో మార్పులు లేనప్పటికీ విజయాల శాతంలో మాత్రం వృద్ధినమోదయింది. ప్రస్తుతం భారత్‌రెండోస్థానంలో 64.58 శాతంతో కొనసాగుతోంది. ఈ టెస్టుకుముందు టీమిండియా విజయాలశాతం 59.52గా ఉండేది. పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ 75శాతంతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా 55, బంగ్లాదేశ్ 50, పాకిస్థాన్ 36.66శాతంతో తొలి ఐదుస్థానాల్లో నిలిచాయి. భారత్‌చేతిలో సిరీస్‌ను కోల్పోయిన ఇంగ్లండ్‌స్థానం మరింత పతనమైంది. ప్రస్తుతం 19.44శాతంతో ఎనిమిదోస్థానానికి పడిపోయింది. ఇక రాంచీ టెస్టులో భారత్ 200 కంటే తక్కువ స్కోరును ఛేదించి గెలవడం 30వ సారి. మొత్తం 33 మ్యాచ్‌ల్లోమూడింటిని డ్రాచేసుకుంది. ఒక్క మ్యాచ్‌ను కూడా కోల్పోలేదు. పదేళ్లలో స్వదేశం వేదికగా భారత్ 150ప్లస్ టార్గెట్‌ను ఛేదించడం ఇదే తొలిసారి. చివరిసారిగా 2013లో ఢిల్లీలోజరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. భారత్ 0-1తేడాతో వెనకబడి సిరీస్‌ను సొంతంచేసుకోడం ఏడోసారి. ఇందులో ఇంగ్లండ్‌పై మూడు సిరీస్‌లు ఉండటం విశేషం. ఇక భారత్‌లో వరుసగా 17వ ద్వైపాక్షిక సిరీస్‌ను గెలుచుకుంది. బెన్‌స్టోక్స్ బ్రెండన్ మెక్‌కల్లమ్ నేతృత్వంలో తొలిసారి ఇంగ్లండ్ సిరీస్‌ను కోల్పోయింది. వరుసగా మూడు టెస్టుల్లో ఓడిపోవడమూ ఇదే మొదటిసారి. ఈ సిరీస్‌లో ఇప్పటివరకూ అశ్విన్ 17 వికెట్లు తీసాడు. నాలుగోటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లప్రదర్శనచేసాడు. టెస్టుల్లో ఇలా అత్యధికసార్లు చేసిన బౌలర్‌గా అశ్విన్ నిలిచాడు. కుంబ్లేకూడా వికెట్లుతీసినా 132 టెస్టులపట్టాయి. స్వదేశంలో అత్యధిక వికెట్లుతీసిన బౌలర్‌గా అశ్విన్ 354, అనిల్‌కుంబ్లేను 350 వికెట్లపరంగా అధిగమించాడు.

# వాణిజ్యం

## పేటిఎం షేర్ల ర్యాలీ


**ముంబై, ఫిబ్రవరి 26:** బ్యాంకింగ్ రెగ్యులేటరీ ఆర్‌బిఐ ఇటీవల తీసుకున్న కఠిన నిర్ణయాలు పేటిఎం కంపెనీని ఒక్కసారిగా పాతాళానికి పడిపోయేలా చేశాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారులు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. అయితే సోమవారం పేటిఎం షేర్లు తిరిగి పుంజుకున్నాయి. దాదాపు 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకడంతో ఇన్వెస్టర్లలో కొత్త జోష్ నెలకొంది. పేలవ ప్రదర్శన నుంచి పేలుడు పెరుగుదలకు ఒక వార్త కారణంగా తెలుస్తోంది. వాస్తవానికి యుపిఐ చెల్లింపుల కోసం థర్డ్ పార్టీ అప్లికేషన్‌గా వ్యవహరించడానికి అనుమతించమని పేటిఎం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని అభ్యర్థించిన విషయం విదితమే. ఈ విషయంలో పేటిఎం అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని ఎన్‌పిసిఐకి సూచించినట్లు రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. నిబంధనల ప్రకారం పేటిఎం యుపిఐ కోసం థర్డ్ పార్టీ యాప్‌గా పనిచేయవచ్చో లేదో పరిశీలించాలని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. పేటిఎం



పేమెంట్స్ యుపిఐ చెల్లింపుల కోసం పేటిఎం ఎన్‌పిసిఐ నుంచి అనుమతి పొంది నట్లయితే, అది వారికి గొప్ప ఉపశమనాన్నిచ్చే వార్త అవుతుంది. అయితే దీనికోసం వారు కొత్త బ్యాంకును గుర్తించాల్సి ఉంటుంది. పెద్ద మొత్తంలో యుపిఐ చెల్లింపులు నిర్వహించేందు కు వీలుగా ఉన్న 4-5 బ్యాంకుల వివరాలను పేటిఎం ఎన్పీసిఐకిఅందించాలని రిజర్వ్‌బ్యాంకు వెల్లడించింది. ఈ వ్యవహారంలో పేటిఎం ఎన్‌పిసిఐ నిర్ణయం కోసం వేచి ఉంది. ఇది పేటిఎంకు అనుకూలంగా వస్తుందో లేదో చూడాలి. అయితే మొత్తానికి వార్త సానుకూలమైనది కావడంతో సోమవారం షేర్లు 5శాతం లాభంతో రూ.428.10 వద్ద మార్కెట్లో కొనసాగింది.

## చిప్‌తయారీ రంగానికి 21 బిలియన్ డాలర్ల పెట్టుబడులు


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్ సెమీ కండక్టర్ల తయారీకి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన విదేశీ కంపెనీలు ఇపుడిపుడే భారత్‌లో చిప్‌తయారీ కంపెనీల ఏర్పాటుకు సిద్ధం అవుతు న్నాయి. మొత్తంగాచూస్తే 21 బిలియన్ డాలర్ల సెమికండక్టర్ తయారీ యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. వీటి లో ఇజ్రాయిల్‌కు చెందిన టవర్‌సెమికండక్టర్ యూనిట్ తొమ్మిది బిలియన్ డాలర్ల ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తోంది. టాటాగ్రూప్ 8 బిలియన్ చిప్ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ఏర్పాటుచేస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సొంత రాష్ట్రం అయిన గుజరాత్‌లోనే ఈరెండు ప్లాంట్లు వస్తున్నాయి.




దేశీయ సామర్థ్యాలను పెంచుకుంటూ పోతుంటే ఇపుడు అమెరికా, జపాన్, చైనా దేశాలు ఈ సెమికండక్టర్ తయారీ రంగానికి ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నా యి. దీనితో ఇపుడు చిప్‌ల తయారీలో భారత్ గ్లోబల్ ఉత్పత్తిహబ్‌గా మారు తోంది. అంతర్జాతీయ చిప్ తయారీదారులు దేశంలోనికి ఎక్కువ మంది వస్తున్నారు. ఈరంగాన్ని తమ గ్రిప్‌లో ఉంచుకునేందుకుగాను ఎక్కువ పెట్టుబడులు కూడా పెడుతున్నారు. చిప్ తయారీ రంగంలో ప్రభుత్వం ఎక్కువ సబ్సిడీలు రాయితీలు ఇస్తోంది. ఈ రంగంలో వచ్చి పెట్టుబడుల్లో సగం వరకూ ముందు ప్రభుత్వపరంగా భరిస్తుంది. ఇందుకోసం ప్రాథమికంగా పది బిలియన్ డాలర్ల బడ్జెట్‌ను కూడా కేటాయించింది. ప్రపంచంలోనే వర్ధమాన దేశంగా వర్ధిల్లుతూ అభివృద్ధి చెందిన దేశంగా వేగంగా ముందుకు పోతున్న భారత్ ఇపుడు ఈ రంగం పై ఎక్కువ ఫోకస్ పెంచింది. ఇందుకోసం ప్రోత్సాహకాలను కూడా భారీగా ఇస్తోంది. వేదాంత రిసోర్సెస్‌తో విదేశీ కంపెనీలు టైఅప్‌కు వస్తున్నాయి. తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ టెక్నాలజీగ్రూప్ భారత భాగస్వాములను అన్వేషి స్తోంది. చిప్ డిజైన్ టెక్నాలజీలో భారత్‌తో టైఅప్‌తోనే నడుస్తుందని అంచనా. యాపిల్ ఇంక్ కంపెనీ ఐఫోన్‌లలో ఎక్కువ పెట్టుబడులు పెట్టి ఎగుమతులు చేస్తోంది. సెమికండక్టర్ ఫండ్ అమెరికా మెమెరీ మేకర్‌మైనరకాన్ టెక్నాలజీ ఇంక్‌కు 2.75 బిలియన్ డాలర్లతో కూడిన అసెంబ్లీ టెస్టింగ్ కేంద్రం గుజరాత్‌లో ఏర్పాటు చేస్తోంది.

## టాటా గ్రూప్ నుంచి మరో ఐపిఒ!

**ముంబై, ఫిబ్రవరి 26:** టాటాగ్రూప్ మరో ఐపిఒ కి సన్నద్ధమవుతున్నట్లు తెలిసిం ది. విద్యుత్తు వాహన తయారీ కంపెనీ 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రికల్ మొబిలిటీ లిమిటెడ్'ను పబ్లిక్ ఇష్యూకు తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోం ది. దీని ద్వారా 1-2 బిలియన్ డాలర్ల వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకి స్తూ ఒక సంస్థ వెల్లడించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం లేదా 2025-26 తొలినాళ్లలో ఐపిఒ ఉండొచ్చని తెలిసింది. టాటా మోటార్స్‌కు అనుబంధంగా పని చేస్తున్న టిపిఇఎం దేశంలో అతి పెద్ద విద్యుత్తు వాహన తయారీ సంస్థగా కొనసాగుతోంది.నెక్సన్, టియాగో వంటి వాటిల్లో ఈవీ మోడళ్లను విక్రయిస్తోంది. ప్రస్తుతానికి ప్రయాణికుల వాహన విభాగంలో దేశీయంగా ఈ కంపెనీదే 80 శాతం మార్కెట్ వాటా. 2023 జనవరిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ ఈక్విటీ కంపెనీ



టిపిజి నుంచి టిపిఇఎం ఒక బిలియన్ డాలర్ల నిధులను సమీకరించిందఇ. అప్పటికి కంపెనీ విలువ 9.5-10 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. 2026 నాటికి రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలనే లక్ష్యంలో భాగంగా ఈ మొత్తం సమకూర్చుకుంది. 2023-24లో టాటా మోటార్స్ 53వేల విద్యుత్తు కార్లను విక్రయించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో లక్ష వాహనాల వరకు అమ్ముడవుతాయని అంచనా. 2024 జనవరిలో కంపెనీ విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 69శాతం పుంజుకొని 6,979 యూనిట్లకు చేరాయి. వచ్చే 3-4 యేళ్లలో మొత్తం 10 విద్యుత్తు కార్లను తీసుకురావాలని యోచిస్తోంది. టాటా నెక్సాన్. ఎలక్ట్రిక్ కార్ల ధర ఇప్పుడు రూ.14.49 లక్షల నుంచి ప్రారంభమవుతోంది. టియాగో ఎలక్ట్రిక్ వాహనాలు రూ.7.9 లక్షల నుంచి లభిస్తోంది. నెక్సాన్‌పై రూ.1.2 లక్షల వరకు తగ్గగా, టియాగోపై రూ.70వేల వరకు రాయితీ ఇస్తోంది. గత యేడాది టాటా టెక్ ఐపిఒకి వచ్చిన విషయం విదితమే. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ గ్రూప్ నుంచి వచ్చిన పబ్లిక్ ఇష్యూ ఇది. అంతా ఊహించినట్లుగానే దీనికి భారీ స్పందన లభించింది. రూ.3,042 కోట్లు సమీకరించేందుకు వచ్చిన ఈ ఇష్యూలో 4.5 కోట్ల షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా, 69.4 రెట్ల స్పందన లభించింది. ఒక్కో షేరు ఇష్యూ ధరను రూ.500గా నిర్ణయించగా, స్టాక్ ఎక్ఛేంజీల్లో రూ.1,200 దగ్గర లిస్టయింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.